

మీ అభిమాన తార కుమారి సుమలత ఇల్లు ఇదే!





పటిష్ఠమయిన
అందమయిన
కట్టడాలకు వాడేది
ప్రియా సిమెంట్

PRASAD-MAS



సిమెంట్
రంగంలో
రారాజు



ప్రియా సిమెంట్

Priyadarshini Cement Ltd.
Rajbhavan Road, HYDERABAD - 500 482

MAADS/89/TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి · 1914 మద్రాసు | సంచిక 26

17-2-1989

వ్యవస్థాపకులు . దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారు

సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్ (1938 - 1972)

శ్రీ విభవ నామ సం
పుష్య శు ద్వాదశి

శ్రీలంకలో "ప్రజాతాంత్రిక" శక్తుల విజయం!

అక్కడ యింకా అసంతృప్తి నిప్పు చల్లారిపోకపోయి వుండవచ్చును– ఆ ద్వీపాన్ని ఆవరించి వున్న కల్లోల సాగర కెరటాలు పూర్తిగా శాంతించకపోవచ్చును కాని 'శ్రీలంక ప్రజాతాంత్రిక సమాజ్‌వాది జనరాజ్యం' బ్రతికి బట్ట కట్టింది జాత్యాహంకారం పెచ్చరిల్లి, జాతి వైషమ్యం వెర్రితలలు వేసి, పరస్పర హత్యాకాండకి, దేశ వినాశక విధ్వంసకాండకి కత్తులు నూరుతూ బాంబులు విసురుకుంటూ చెలరేగుతున్న రక్తపాతానికి– సామాన్య ప్రజలు– ప్రాణాలకు తెగించి, సాహసించి ఎదురు నిలిచారు ఎన్నికలను బాయ్‌కాట్ చేసి వోటు వేస్తే పొడిచి కాల్చి చంపుతామన్న బెదిరింపులెన్ని వచ్చినా లొంగక– వారు క్యూలలో నిలబడి బ్యాలట్ కాగితాల ద్వారా తమ కొకస్థిరంగా వుండే పరిపాలనా వ్యవస్థ కావాలని నిర్బంధ్వంగా ఎలుగెత్తి చాటారని చెప్పటానికి శ్రీలంకలో యీ వారంలో ముగిసిన పార్లమెంటు ఎన్నికల ఫలితాల ప్రాథమిక విశ్లేషణ ఒక్కటే చాలు! సింహళ తీవ్రవాదులు, తమిళ గెరిల్లాలు విజృంభించిన ఫలితంగా దారుణ మారణ హింసాకాండ చెలరేగుతూ వున్నా– వెయ్యిమంది నిండు ప్రాణాలు యీ ఎన్నికల యజ్ఞంలో "హవిస్సు అయిపోయినా యిరవై ఒక్క గంటల కాలం పాటు కర్ఫ్యూ విధించి వోట్లు లెక్కించవలసి వచ్చినా, కూడా శ్రీలంకలో ఎన్నికలు పూర్తి అయి ఫలితాలు విస్పష్టంగా వెల్లడి కావడం, ఈ లంకను ఆశ్రయించి నివసిస్తున్న కోటి డెబ్భయి అయిదు లక్షల మంది ప్రజానీకానికి యెంతో ఊరట కలిగిస్తుంది! ప్రేమదాసకు పట్టం గట్టిన సింహళీయులు యీ సారి అతని పార్టీ యునైటెడ్ నేషనల్ పార్టీకి వెనుకటి మెజారిటీ యివ్వలేకపోయిన మాట నిజమే కాని – ప్రత్యక్ష ఎన్నికలలో నూట పదిహేను, దామాషా పద్ధతిపై మరో పదిహేను స్థానాలను చూరగొన్న ఆ పార్టీ మొత్తం మీద పోలైన వోట్లలో సగం కన్నా కొంచెం యెక్కువగా వోట్లు "పోలు' చేసుకున్నది! మాజీ ప్రధానమంత్రి, వృద్ధ నాయకురాలు అయిన సిరిమావో బండారు నాయకే రెండు సార్లు యీ ఎన్నికల ప్రచార సందర్భంగా – హత్యా దాడులకి గురి అయినారు అయినా ఆమె పార్టీ పట్టు విడువక పోరాడింది శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ 225 స్థానాలున్న పార్లమెంటులో 67 సీట్లు సంపాదించి, ప్రేమదాస ప్రక్కలో బల్లెంగా నిలచింది ఈ ఎన్నికలలో, తమిళ యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ (తుల్ఫ్) నాలుగు పార్టీల కూటమి కట్టి 'బ్యాలట్, రంగాలలో' పోరుకు దిగినా, పది సీట్లకు మించి గెల్చుకోలేక పోయారు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అమృతలింగం కూడా చాలినన్ని వోట్లు పోలు వేసుకోలేక పోడం గమనించాల్సిన విషయం కాని "ఈలం స్టూడెంట్స్ రెవల్యూషనరీ ఆర్గనైజేషన్ 13 సీట్లు సంపాదించింది దీన్ని బట్టి యువజనోద్యమాలకు గల ప్రజాబలం కూడా అంచనా కట్ట వీలవుతున్నది! ఇదంతా స్థానికంగా అక్కడి పరిశీలకులకు వదిలి పెట్టాల్సిన విశ్లేషణ మనం చూడవలసింది అక్కడ సింహళీయులను, తమిళులకు మధ్యగల 'కత్తుల వంతెన' జాగాలో సుహృద్భావ ప్రత్యామ్నాయ మార్గాలు రూపొందుతున్నాయా? లేదా అన్నదే. మనం ఆలోచించదగ్గ అంశం కూడా అదే!– ఎవరు అవునన్నా కాదన్నా– చేతులు, కాల్చుకుని గచ్చపిక్కలు తీసిన 'పిల్లి పాత్ర భారతదేశం, భారత సైన్యం అక్కడ నిర్వహించాయి' కాని ఇవాళ విజయోత్సాహంలో వున్న 'ప్రేమదాస అన్న మాటలు "యిప్పుడు మనం మన జాతి– 'జాతీయ రాజీ మార్గంలో అడుగు పెట్టాలి పోరు ముగిసింది ప్రగతికి నడుం కట్టండి

శ్రీలంక ప్రజలకు ఎన్నికలయిన వెంటనే ఆంగ్ల బాషలో టెలివిషన్ రేడియోల మీద పై సందేశం యిచ్చిన అధ్యక్షుడు ప్రేమదాస అందరికి థాంక్స్' చెప్పారు మన వూసు మన సైన్యాల వూసు ఆయన ఎత్తకపోయినా ఫర్వాలేదు అక్కడకి మళ్లీ భారత ప్రధాని వెళ్లి ప్రమాదం కొని తెచ్చుకోనక్కర లేని పరిస్థితి– మన సైన్యాలు మరోసారి 'థాంక్‌లెస్ జాబ్ చేయవలసిన అగత్యం రాకుండా వుంటే అదే పదివేలు శ్రీలంక పౌరులకందుకే మన జేజేలు అందాలి!

ముఖ్య సంపాదకుడు: శివలెంక రాధాకృష్ణ | అడ్వయిజరీ సంపాదకుడు: వీరాజీ

ముద్రాపకుడు, ప్రచురణకర్త: శివలెంక నాగేశ్వరరావు

ఆంధ్రపత్రిక ప్రెస్; గాంధినగరం, విజయవాడ 3. ఫోన్‌లు: 75667, 61247, 61248, 75569

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం

తాజాకాలమ్
వీరాజీ

"మన మేం జేస్తే అది ఘనకార్యం" అనుకునే తారకరాముడు- దేశంలో తానే "ఫస్టు" అనిపించుకునే తన "డ్రామా లిస్టు"కు మరో విచిత్రాన్ని జోడించారు!- ఏడాది మలుపున ఎన్నికలొస్తున్నాయి- ఆ వారంలో నే బజట్ సమావేశాలున్నాయి! ఇద్దరల్లుళ్ళున్నారు. యింతవరకు మంత్రి పదవులలో పెదవి విప్పకుండా పడివున్న- రాజకీయానుభవం సంపాదించిన మంత్రివర్గ తమ్ముళ్ళు అంతా కాచుకొని వున్నారు! యింతావున్నా- విశ్వామిత్ర సృష్టిలాంటి దేదో ఒకటి చేసి ప్రపంచాన్ని, ఆశ్చర్యంలో ముంచి వేయాలనుకున్నాడు "ధీమా"రావు అయిన మన ఎన్. టి.



రామారావుగారు. 23 మంది కొత్త మంత్రులలో యిదివరకు మనం విన్న పేర్లు మూడు లేదా నాలుగు - తతిమ్మాదంతా "కొత్త సరుకు". మంచిదే. మాధవరెడ్డి హోం శాఖ చూసినా, అప్పల సూర్యనారాయణ మహిళా సంక్షేమం చూసినా ప్రమాదం ఏమీలేదు- ఒక వేళ ప్రమాదాలు వచ్చినా యిటీవల తాను ఎదుర్కొన్న ప్రమాదాలకన్నా ఏమొస్తాయి? అన్న ధైర్యం"అన్న"కుంది. కాని- పార్టీ పటిష్టత కోసం పదవులు లేకుండా గ్రామాలకు పోయిపని చేయడం, అధికారం రుచి మరిగిన మాజీ మంత్రి సోదర వర్గాలకు యిష్టంగా వుంటుందా?-

"తాళాల గుత్తి"తో పాటు అన్ని రహస్యాలు తన దగ్గరే వుంచుకున్న ఎన్. టి. రామారావు కొత్త మంత్రివర్గంలో యింకా మరో 8 మందికి (పాత మంత్రివర్గం లెక్కన) అవకాశం అట్టే పెట్టుకున్నారు. పార్టీ "లెజిస్లేచర్ పార్టీ"లో గాని, యింటి దగ్గర కాని యేదైనా భూకంపాలు, ఉప్పెనలు వస్తే- వెంటనే కొత్త వాళ్ళని మంత్రివర్గం బొమ్మలకొలువులోకి లాక్కొని- జాగ్రత్తపడగల అవకాశాలు తారకరాముడి దగ్గరే వున్నాయి!

సామాన్య జనానికి సంబంధించినంత వరకు పరిపాలనా యంత్రాంగం సాగిపోతూ వుంటే చాలు- మంత్రులు ఎవరైతేనేం రాజ్యం చేసేది పి. ఏ. లు, గుమాస్తాలు కనుక- "బ్యురాక్రసీ" అన్ని వేళలా జిందాబాద్! ఎటొచ్చీ తెలుగుదేశం పార్టీయే యిప్పుడు "బలవంతుడ నాకేమని" పలు చేష్టలు చేయంగా మేలా? అని ఆలోచించుకోవాలి! కాంగ్రెసుపార్టీ కూడా ఒకప్పుడు ఆసేతు హిమవన్నగ పర్యంతమూ నాకెదురు లేదన్నది. కాని పార్టీలోనే ప్రతి యిద్దరూ "ఫేస్ టు ఫేస్" అయిపోయేసరికి ముక్క చెక్కలై పోయింది. "ఎం. జీ. యార్", "ఎన్. టి. ఆర్. లు"యిటువంటి 'థియరీ'లకి అతీతులనుకొనే వారున్నారు. కాని- అట్టి వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది.

ఎన్. టి. ఆర్. పార్టీ భవిష్యత్‌ను కూడా బాగా దృష్టిలో పెట్టుకోవాలి. "కేడర్" దెబ్బ తినే చర్యలు- ఎన్నికలు యింక పన్నెండు మాసాలే వున్నాయనుకున్న సమయంలో "తెలంగాణా నాది, రాయలసీమ నాది, కోస్తా గీస్తా అన్నీ నావే" అనుకుంటే చాలదు. ఒకవేపు "ఢిల్లీ" గద్దె మీద కన్ను వేస్తూ- మరో వైపు యిలాంటి తమాషా నిర్ణయాలు చేయటం భళారే చిత్రం! పరిపాలనా సౌలభ్యం తెలియని, అనుభవం లేని మంత్రులతో ఆరు కోట్ల మంది తెలుగువారి "పని పడతానూ" అని అంటున్న అన్నశ్రీ ఎన్. టి. ఆర్. సాహసాన్ని మనం ముక్కున వ్రేలేసుకుని మరీ అభినందించాలి. "అసెంబ్లీ"లో రంజైన సన్నివేశాలు, పత్రికలలో వింత వింత వార్తలు- యీపాటికే మీరు చూస్తుంటారు కనుక కొత్త అక్షరాభ్యాసం చేసుకున్న "మంత్రుల"కీ, వారి నాయకుడు "ధీమారావు"గారికి కూడా ఒక్కసారి చప్పట్లు కొట్టి జేజేలు చెప్పేస్తున్నాను!

గార్బచేవ్‌కి తలనొప్పి!


భారతదేశానికి మూడు వైపుల సముద్రాలున్నాయి- మాల్దీవులు, శ్రీలంక తప్ప- సైన్యాల్ని పంపాలన్నా- లేదా వెనక్కు తెచ్చుకోవాలన్నా యీ రెండు "దీవు"లే దిక్కులు. కాని నెత్తిమీద మాత్రం అంతెత్తు హిమాలయ శిఖరాలున్న- చైనా, పాక్, బంగ్లాదేశ్‌లతో వ్యవహారం "కత్తి మీద సాము"- నేపాల్‌తో కూడా సరిగ్గాచేతులు కలపలేని మన భారతదేశం- అంతర్జాతీయ రంగంలో మాత్రం గొప్ప విదేశాంగ "రాజనీతి"కి ప్రఖ్యాతి గాంచింది- రష్యాతో మైత్రి యించుమించు "గ్రూపు" కట్టడం స్థాయిలో వున్నా "తటస్థ విధానం" "అలీన రాజ్యాంగం"లాంటి తమాషా కబుర్లన్నీ మనమే బాగా చెప్పగలం! ఆశియా ఖండంలో మనమే "పెద్దలం" అంటూ నాయకత్వం మన భుజాన వేసుకోలేక పోడానికి కారణం; పైన పొంచి వున్న 'చైనా'- ఒకటి- ఆఫ్ఘన్ సంక్షోభం లాంటివి మరికొన్ని రంగంలోకి దిగితే యిరుక్కుపోక తప్పదు. ఐరోపాలో

ఆశియాలో కూడా కీలకమైన భూభాగాన్ని పరిపాలిస్తున్న రష్యా కూడా మన కొక రకంగా పొరుగు రాజ్యమే! సోవియట్ యూనియన్‌లో యిప్పుడు "పెరిస్త్రోయికా" "గ్లాస్‌నోస్త్"ల ధర్మమా? అని ఏం జరుగుతున్నది తెలుస్తోంది! చైనా "వెదురు తెర" మాత్రం- రాజీవ్‌గాంధీ- బేనజీర్ భుట్టోలు యిద్దరూ అక్కడికి పర్యటనకి వెళ్ళి వచ్చినా యింకా తొలగిపోలేదు! అగ్ర రాజ్యాల "కుమ్ములాట" తగ్గిపోయింది అనుకుంటున్న దశలో యీ నేపథ్యంలో మళ్ళీ మన ఉపఖండానికి పొరుగుదేశం అయిన "ఆఫ్ఘనిస్తాన్‌లో" సోవియట్ యూనియన్ పని "వ్రతం చెడ్డది ఫలం మాత్రందక్కలేదు" అన్నట్లుగా అయింది. ఇంచుమించు ఒక దశాబ్దం పాటు అక్కడి గవర్నమెంట్‌కు కాపలా కాసిన రష్యన్ భల్లూకం అతి సాత్వికంగా తిరుగుముఖం పట్టింది. 15 బుధవారంనాడు, ఆఫ్ఘనీస్తాన్‌లో రష్యన్ దళాల నాయకుడు లెఫ్టినెంట్ జెనరల్ బోరిస్ గ్రోమోవ్ ఆఫ్ఘన్ సరిహద్దులు దాటటంతో చెప్పిన మాటకి కట్టుబడిన యీ సోవియట్ సైన్యాల ఉపసంహరణ పూర్తి అయిపోయింది- కాని ఆఫ్ఘనీస్తాన్‌లో వున్న కమ్యూనిస్టు ప్రభుత్వం కష్టాలు ఏమాత్రం గట్టెక్కకపోగా పాకిస్తాన్ సైన్యాలు సాదా దుస్తులలో జలాలాబాద్‌ను ముట్టడించే ప్రయత్నంలో వున్నాయి! చిన్న గ్రూపులుగా ముఠాలుగా చీలిపోయినా, అంతులేనన్ని ఆయుధాలు దగ్గర వున్న ముజాహిదీన్ గెరిల్లా దళాలు భీకర పోరాటం సాగిస్తూనే వున్నాయి. సాగిస్తాయి కూడా. అక్కడ అందరికి ఆమోదయోగ్యమైన ఒక పరిపాలనా యంత్రాంగాన్ని పెట్టి- తిరిగి దేశాన్ని రక్తపాత మార్గం నుంచి ప్రజాస్వామ్య మార్గానికి తీసుకు రావటానికి అవకాశాలు కనపడటం లేదు అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ కూడా తిరిగి ఆఫ్ఘన్ సంక్షోభాన్ని ఎగదోసే అవకాశాలే కనపడుతున్నాయి! ఇరాన్ పాకిస్తాన్‌ల జోక్యం బలపడుతున్నదే కాని- శ్రీమతి బేనజీర్ భుట్టో మాత్రం ఆఫ్ఘనీస్తాన్‌లో రాజకీయ పరిష్కారం కుదరటానికి తాము సుముఖులమేనంటూ చిలకపలుకులు పలుకుతున్నది.

1979 డిసెంబర్ 27న అమీన్‌ను తిరుగుబాటులో కూలదోసిన బభాక్ కర్మాల్‌కి బాసటగా వచ్చిన సోవియట్ అక్కడే తిష్ట వేసింది. ఐనా పి. డి. పి. ఏ నాయకుడు జెనరల్ నజీబుల్లా దేశాధినేత అయిన దగ్గర నుంచి యివాళ్టిదాకా సుమారు నాలుగున్నర సంవత్సరాలుగా ఒక్క రోజు అతని కంటికి కునుకు లేదు-

ఈ దశలో తన "శరణు"లో వున్న నజీబుల్లా ప్రభుత్వాన్ని ఎట్లా కాపాడాలి అన్నది సోవియట్ యూనియన్ అధ్యక్షుడు గొర్బచేవ్‌కి అదనపు తలనొప్పి.


"సాల్మన్ రుష్డీ" మీద ఇరానీ కత్తి




సాల్మన్ రుష్డీ

సాతానిక్ వెర్సస్" రచయిత సాల్మన్ రుష్డీ– దాని ఫ్రెంచి ఎడిషన్ వస్తుందన్న సంతోషంలో వుండగా, ఇరాన్ మతనియంత "అయతొల్లా ఖొమినీ' అతన్ని వేటాడి సంహరించమని (సున్నీ) ముస్లింలందరికి ఆదేశాలిచ్చాడు' అతన్ని వెతికి హతమార్చడానికి – "యమకింకరుల దళాలు' కూడా బయలుదేరాయంటున్నారు 'సాల్మన్ రుష్డీ' అజ్ఞాత వాసంలోకి వెళ్ళిపోయాడు అతని పుస్తకం మాత్రం 'ఇండియా సహా అనేక దేశాలు నిషేధించినా, మరో మరో ముద్రణలకు వరసగా వెళ్ళింది' – బ్రిటిష్ ఇరాన్‌ల మధ్య సంబంధాలు తెగిపోయాయి 'సాల్మన్ రుష్డీ ని చంపిన వారికి లక్షల డాలర్ బహుమతులు కూడా ప్రకటింపబడ్డాయి' ముస్లిం మత ద్రోహం 'చేస్తున్నదంటున్న యీ పుస్తకాన్ని ఏ దేశంలో ఎవ్వరు అమ్మినా వారిని "శత్రువులు' గా పరిగణించే ఉద్యమం వొకటి ఇరాన్‌లోను పాకిస్తాన్‌లోను తలఎత్తింది భారతదేశం బ్రిటన్‌ల మధ్య ఎగిరే విమానాల్ని పేల్చేస్తామన్న అజ్ఞాత బెదిరింపులూ వస్తున్నాయి– ఇంగ్లాండులో వున్న ముస్లింల సంఖ్య 15 లక్షల దాకావుంటుంది అందులో సున్నీ తీవ్రవాదులంతా అయొతుల్లా ఖోమెనీ మాటంటే చాలు పడి చస్తారు కనుక 'రుష్డీ ని రుష్డీ గ్రంథాన్ని కాపాడటం బ్రిటన్‌కి చాలా ఖర్చు శ్రమతో కూడిన పని ఆ పుస్తకాన్ని వెంటనే "బ్యాన్ చేసినా కూడా భారతదేశానికి పెద్ద తలనొప్పి అయిపోయింది అయితేనేం– యీ గ్రంథాన్ని ప్రచురించిన పెన్‌గ్విన్ సంస్థ 58000 ల బౌండు కాపీలను వరుసగా ఎడిషన్‌లు వేసి అమ్ముకున్నది– యిప్పుడు చౌకధర కాగితం అట్ట ఎడిషన్‌ని లక్షాయిరవై అయిదు వేల కాపీల దాకా ప్రింటు చేస్తున్నది ఈ చీప్ ఎడిషన్ సెప్టెంబర్ నాటికి యింగ్లీష్ దేశాలలో విడుదల చేస్తామంటున్నారు వాళ్ళు' ఆఫ్ఘనీస్తాన్ సంక్షోభంలో ఐక్యరాజ్య సమితి సైన్యం జోక్యం కావాలంటున్నట్లే కొందరు యిప్పుడు– యీ "రుష్డీ" ప్రాణరక్షణ కోసం సమితి పలుకుబడిని ఉపయోగించాలని అప్పీలు చేస్తున్నారు సమితి చార్టర్‌లు కాని మరొక నీతి నియమావళి కాని లేదా 'సుమతీ శతకం' కాని దాన్ని ఖాతరు చేసే వాళ్ళకే గాని

(16-2-'89)



వినూత్న శీర్షిక



భలే కవలలు

మాధురి కోసం మానస తిన్న దెబ్బలు!



కవలల పేర్లు మానస, మాధురి
తండ్రిపేరు టి ప్రభాకరరావు
తల్లిపేరు· టి ప్రభావతి

మానస మాదురి 30 9-80 ఆదోనిలో 14 నిముషాల తేడాతో జన్మించారు మానస పెద్దది (ఫొటోలో కుడి వైపున వున్నది) మాదురి 14 నిముషాల చిన్నది (ఫొటోలో ఎడమ వైపున వున్నది)

పుట్టినప్పుడు సంవత్సరం వరకు చాల జాగ్రత్తగా వుండాలని డాక్టర్లు హెచ్చరించారు నా శ్రీమతి గూడా ఉద్యోగస్తురాలు కావడంతో మా కవలలను 3 సం వరకు రాత్రులు కళ్ళల్లో వత్తులు వేసుకుని చెరొక పాపను భుజం మీద వేసుకుని రాత్రులు మొత్తం యింటి ముందు పహారాహుషార్



అంటూ కాలం గడిపాము

మొదట్లో ఇద్దరికి మందుగాని పాలు గాని తాపించడానికి చాల యిబ్బంది పడేవాళ్ళం మొదట ఎవరికి తాగించాము ఇప్పుడు ఎవరికి త్రాగించాలి అనే సమస్య ఎదురయ్యేది ఇప్పటికి మేము తప్ప మా వీధిలో వాళ్ళు గాని స్కూల్ స్టాఫ్ గాని తోటి విద్యార్థి విద్యార్థినులు గానీ వారిని గుర్తుపట్టలేరు

ఒకసారి మాదురికి (చిన్న పాపకు) కొద్దిగా జ్వరం వచ్చింది. అలాగే స్కూలుకు వెళ్ళింది. స్కూలులో ఏదో అల్లరి చేసినందుకు వాళ్ళ టీచర్ మాధురీ!యిలారా! అని పిల్చిందట. చెల్లెలికి జ్వరంగా వుంది కదా! మరల టీచర్ కొడుతుందేమో అని, మానస వెళ్ళి టీచర్ ముందు చెయ్యి చాపి, ఒక బెత్తం దెబ్బ తిని వచ్చింది. మాధురి అనే అభిప్రాయంతో నే మానసను కొట్టింది!!

ఇలాగే ఒకరిపై ఒకరికి ఎక్కువ అభిమానం. ఒక ర్ని వదలి ఒకరు వుండలేరు. ఒక పాప మా బంధువుల యింటికి వెళ్ళి ఒకరోజు రాకపోతే, మరో పాప వుండలేదు. వెంటనే ఆ పాపను తీసుకుని రండి అని పేచీ పెడుతుంది. అక్కడికి వెళ్ళిన అమ్మాయి కూడా నన్ను మా యింటికి చేర్చండి అంటూ గొడవ



చేస్తుందట కాఫీ త్రాగినా భోజనం చేసినా టిఫిన్ చేసినా కలిసే చేస్తారు కానీ ఒకరికి జ్వరం వస్తే మరొకరికి జ్వరం రావడం అలాంటివి లేవు కాని ఒకరికి ఆరోగ్యం బాగు లేకుంటే మరొకరు చాలా సేవలు చేస్తారు యిద్దరూ 3వ తరగతిలో వున్నారు

—టి. ప్రభాకరరావు

మెల్లకన్ను అదృష్టమా? అంద విహీనమా?

మెల్లకన్ను అంటే

మెల్లకన్ను వున్నవారిని చాలా మందిని మనము అపుడపుడూ చూస్తూవుంటాము.చాలా వరకు ప్రజలు దానిని అంతగా పట్టించుకోరు. కొంత మంది 'మెల్ల' వుంటే అదృష్టమనుకుంటారు. నిజానికి మెల్ల కొంత దురదృష్టము అని చెప్పవచ్చు. కొందరు దీనికి నివారణ లేదు అనుకొంటారు. పుట్టుకతోనే వుంది ఏమీ ఫరవాలేదు అని భావిస్తారు. పెళ్లి విషయాలలో మాత్రము మెల్లకన్ను గురించి ముఖ్యంగా చర్చిస్తారు.

కంటిని దాని చుట్టూ వున్న 6 కండరాలు ఎల్లవేళలా సమతుల్య సహజ స్థితిలో వుంచుతుంటాయి. వీటి యొక్క స్థితిలో ఏ మాత్రము మార్పు వచ్చినా ఆ సమతుల్య స్థితి పోయి కన్ను యొక్క పొజిషన్ మారుతుంది. దీనినే 'మెల్ల' అంటారు. ఈ మెల్ల కన్నులో అనేకరకాలున్నాయి. ఈ మెల్ల రావటానికి అనేక కారణాలు కూడా వున్నాయి. ముఖ్యంగా కంటి చూపులో మార్పు వలన కొంత మందిలోను, కంటి కండరాలకు అనుసంధానంగా వుండి వాటిని పని చేపిస్తున్న నరములలో తేడాల వలన కాని, ఈ నరముల యొక్క జనన కేంద్రాలయిన మెదడులోను, వాటి కణ జాలములోను మెదడులోని పరిస్థితుల ప్రభావము వలన కొన్ని మార్పులు రావచ్చును. అలాగే కొన్ని రకములయిన కంటి గాయాలతోను మెదడు గాయాలతోను, కొన్ని రకములయిన జబ్బులలో కూడా మెల్ల రావచ్చును. మెల్ల కన్ను మగవారిలోను, ఆడవారిలోను రావచ్చును.

కొందరికి వంశ పారం పర్యంగా కూడా మెల్లకన్ను వచ్చే అవకాశమున్నది.

మెల్ల కన్ను ముఖ్యంగా రెండు రకాలుగా వుంటుంది: (1) డైవర్జంట్ స్క్వింట్ (కంటి పాప చెవి వైపుగా తిరిగి వుండటం) (2) కన్వర్ జంట్ స్క్వింగ్ (కంటి పాప ముక్కు వైపుగా తిరిగి వుండటం) ఇంకా అనేక రకాలున్నాయి. పై రెండు రకాలలో ఏ రకమయిన మెల్ల కాని మెల్ల కన్ను ఒకే కంటికి వుండవచ్చును. లేక రెండు కండ్లకు వుండవచ్చును. లేక ఒక కంటిలో ఎక్కువగాను, ఇంకొక కంటిలో తక్కువగాను కూడా వుండవచ్చును. ఇవి పుట్టుకతోనే రావచ్చును, లేక కొన్ని నెలలు, కొన్ని సం.ల తరువాత కూడా రావచ్చును.


మెల్ల కన్ను వున్న ప్రతి వారు తప్పనిసరిగా కంటి పరీక్ష చేపించి అందుకు అనుగుణంగా ట్రీట్ మెంట్ పొందడం మంచిది. ఒకోసారి చాలా తక్కువగా వున్న మెల్ల (ముఖ్యంగా అకామిడేటివ్ టైప్ ఆఫ్ కన్వర్ జంట్ స్క్వింట్) అద్దాలతోనే చాలా వరకు తగ్గిపోవచ్చును. అద్దాలతో తగ్గకుండా మిగిలి వున్న మెల్లను ఆపరేషన్ చేసి చాలా వరకు తగ్గించవచ్చును.

అందం కోసం....

మెల్ల కన్ను ఎక్కువగా వున్నప్పుడు ఆపరేషన్ చేయించుట మంచిది. పుట్టుకతోనే వున్న మెల్లకు తొందరగానే 2 లేక 3 సం.ల వయసు ముందే చేపించుట మంచిది. పశ్చిమ దేశాలలో ఎక్కువ మంది చిన్న వయసులోనే ఆపరేషన్ చేస్తారు. చిన్న వయసులో చేయడం వలన సహజసిద్ధమయిన బైనాక్యులర్ విజన్ ఎక్కువ మందిలో వచ్చేటటువంటి అవకాశాలు ఎక్కువ. చాలా ఎక్కువ వయసు వచ్చే వరకు ఆగవలసిన అవసరం లేదు. అలాగే పెద్దలకు కూడా మెల్ల చిన్నప్పటి నుండి వుంటే, ఎందుకు ఆపరేషన్ అని అనుకోవలసిన అవసరం లేదు. చూపు కోసం కాకపోయినా చూచేందుకు రెండు కండ్లు బాగా అందంగా కనిపించాలంటే ఆపరేషన్ చేయించుకోవచ్చును.

ఒకోసారి ఒక కంటికి మాత్రమే మెల్ల వున్నపుడు దానిని సరి చేయుటకు రెండు కండ్లలోని కండరాలను ఆపరేషన్ చేయవలసి రావచ్చును. అలాగే ఒకోసారి కొన్ని రకముల మెల్లలను సరి చేయుటకు రెండు లేక 3 ఆపరేషన్‌లు కూడా అవసరము కావచ్చును. మెల్ల కన్ను ఒకోసారి రెండు కండ్లలో

మెల్లకన్ను సరిచేసే అన్ని రకాల పద్ధతులు



-డా. బి. సుబ్బారావు
యమ్.డి.(ఆప్థ)



వున్నా కాని అందులో చూపు బాగా వున్న కంటినే ఎప్పుడూ ఎక్కువగా వాడటం వలన ఆ కన్ను మామూలుగా వున్నట్లు అవిపించి రెండవ కంటికి మాత్రమే మెల్ల వున్నట్లు భావన కలుగవచ్చును.

మెల్ల వలన నష్టాలు

మెల్ల కన్ను ఉన్నవారికి చూసేటపుడు ఒకోసారి కొందరిలో రెండుగా కనిపించటము జరుగవచ్చు. చూపు కూడా చాలా మందికి తగ్గిపోయి ఉండవచ్చును. కొంత మందికి చిన్నతనములోనే సరి అయిన ట్రీట్‌మెంట్ పొందకపోతే 'ఆంబ్లియోపియా' అనే 'దృష్టి లోపము' కూడా రావచ్చును. ఈ ఆంబ్లి-యోపియాకు సరి అయిన పరిపూర్ణమయి-న ట్రీట్‌మెంట్ ఇవ్వటం చాలా కష్టము. అందువలననే చిన్న తనములోనే మెల్లకన్ను ఉన్న వారికి చికిత్స చేయుటం చాలా అవ-సరము.

మెల్ల కన్ను ఆపరేషన్ తర్వాత కొంత మిగిలి వున్న మెల్లకు ఒకోసారి అద్దాలతో కాని (రిఫ్రాక్టివ్ పవరుకు) ఎక్సర్‌సైజెస్ వలనగాని తగ్గించవచ్చును. మెల్ల కన్ను శస్త్ర చికిత్సకు ఎక్కువ రోజులు హాస్పిటల్‌లో వుండవలసిన అవసరము లేదు. ఆపరేషన్ అయిన తర్వాత ఒకటి లేక రెండు రోజులలోనే ఇంటికి వెళ్ల వచ్చును. తరువాత దాదాపు రెండు వారాల వరకు కొద్దిగా కంటి ఎర్రదనము ఉండవచ్చును.

మెల్ల కన్ను ఆపరేషన్ తర్వాత కొంత కాలానికి మరలా కొంత మందిలో తక్కువ భాగము తిరిగి రావచ్చును. ముఖ్యంగా పెద్ద వారిలో ఇది ఎక్కువగా సంభవించవచ్చును.

మందులున్నాయా?


మెల్ల కన్ను మామూలుగా కావటానికి మందులు పని చేయవు. కొన్ని రకాల మెల్ల కన్ను వచ్చేందుకు సంబంధించిన కారణాలను తొలగించగలిగితే కొంత మెల్ల కన్ను యొక్క పరిస్థితిలో మార్పు రావచ్చును.

మెల్ల కన్ను ఆపరేషన్ అయిన తరు-వాత పూర్తిగా మెల్ల పోదు. కొంత మందికి కొంత మిగలవచ్చును. అనుకున్నంత ఖచ్చి-తంగా మెల్లను సరిదిద్దలేము. ఎందుకంటే ప్రస్తుతము ఉన్న విజ్ఞాన పరిధిని బట్టి ఒకో కండరానికి ఖచ్చితంగా ఎంత శక్తి ఉన్నదీ తెలియదు. అలాగే కండరాల చుట్టూ ఉన్న-టువంటి కొన్ని పొరల మధ్య ఉండే బంధాన్ని బట్టి ఆపరేషన్ అయిన తరువాత ఒకోసారి కండరాలు మరలా కొంత పూర్వ శక్తిని సంతరించుకోవటము కొంత మందిలోజరు-గవచ్చును. అంతే కాకుండా ఒక్కొక్కరి వ్యక్తిత్వ శరీర ప్రత్యేకతను బట్టి కూడా కొంత మార్పు ఉంటుంది. అందు వలన అనేక కారణాలు కొంత ఫలితాల్లో తేడా ఉండటానికి వీలు కల్పిస్తున్నాయి.

మెల్ల కన్ను ఉన్న వారు ఒకోసారి వారికి ఉన్న రిఫ్రాక్టివ్ పవరుకు అద్దాలకు బదులు కాంటాక్ట్ లెన్స్‌లు వాడవలెను అని అనుకుంటే మెల్ల కన్ను ఆపరేషన్ అయిన తరువాత వాడవచ్చును.

మెల్ల కన్నుకు ఆపరేషన్ కానీ లేక చికిత్స కాని చేయకుండా అలాగే వదిలివేస్తే చూపు చాలా వరకు తగ్గిపోవచ్చును. అంతే కాకుండా కండరాలలో కూడా ఫైబ్రోసి-స్ జరిగే కంటియొక్క కదలికలలో కూడా మార్పు రావచ్చును.

(పాఠకులకు ఏమైనా అనుమానాలు వుంటే చిన్న ప్రశ్నల రూపంలో వ్రాయవచ్చు. దానికి డాక్టర్ సలహాలను వీలు వెంబడి వేయటానికి ప్రయత్నిస్తాము. -సం.) ●



వినిపించని కేక

డాక్టర్ కేతు బుచ్చిరెడ్డి

ఆమె పేరు ఎల్లమ్మ. తల్లితండ్రులు పెట్టిన ఆపేరుతో ఆమెను ఇపుడు ఎవరూ పిలవడం లేదు. కారణం ప్రస్తుత తన శారీరక, ఆర్థిక దుస్థితి.



'ముసల్దానా' అనే పిలుస్తారిప్పుడందరూ ఎవరో ఒకరు. అరా. 'అవ్వా' అని పిలుస్తారప్పుడప్పుడు. 'ఎల్లమ్మ'అని పిల్చినా ఎవర్నోలే అనుకునేంత వరకు వచ్చిందంటే, తనకే ఆశ్చర్యం, నిర్వికారం కలుగుతుంది అట్లాగని, 'అంతో ఇంతో'గా ఉన్న తనగతాల్ని చెప్పి ఇతరులనుండి జాలి పెంచుకోవాలని తనెపుడు అనుకోలేదు, ఇష్టం లేదు కూడా

సన్నగా జీలగ బర్రలా ఉంటుంది ఎల్లమ్మ. తైల సంస్కారం లేని చింపిరి చింపిరిగా తెల్లగా పత్తి బుట్టలాంటి తలతో పీలికలు పీలికలుగా ఉన్న చీర, రవిక మీద జీవితంలో తను తిన్నన్ని ఎదురు దెబ్బల్లా ఉన్న ముడులు, అతుకులు, ఒక కాలికి తోలు, మరో కాలికి రబ్బరు చెప్పులు, శిథిలావస్థలో ఉండి పురి కొసల్తో కాళ్ళకి కట్టినవి, లోతుకు పోయినా చూపు, కళ తగ్గని కళ్ళతో, లొక్కిదవళ్ళతో - ఇదీ ఆమె

ఆకారం శిశిరంలో ఆకులు రాల్చిన చెట్టులా, ఇంట్లో అందరూ ఒత్తి, నొక్కి, చివరికి కొట్టినా రాని పేస్టు అయిపోయిన టూత్ పేస్టు ట్యూబ్‌లా, అరిగిపోయి చాలా మటుకు పుల్లలన్నీ పోయిన పొరకట్టలా, ఉంటుందామె ఇలా ఎవరికి తోచిన విధంగా వాళ్ళు ఆమె ఆకారాన్ని గూర్చి అనుకుంటారు ఆకాలనీ వాసులు

ఆకాలనీ పేరు దామోదర్ కాలనీ. యజమాని పేరుతో ఆకాలనీ పిలువ బడుతోంది. మహాత్ముల,

నాయకుల, దేవుళ్ల పేర్లతో దేశంలో ఎన్నో కాలనీలున్నాయి. తను కష్టపడి ఆర్జించిన డబ్బుతో కట్టించిన ఆ కాలనీకి ఎవరు పేరో పెట్టడం దేనికి?వాళ్ల పేర్లు ప్రజలు ఎట్లాగూ మరచి పోరు. తన కాలనీకి తనపేరే ఎందుకు పెట్టుకో కూడదు?కాలనీలో జనం ఉన్నన్నాళ్ళు తన పేరు గుర్తు పెట్టుకుంటారని యజమానికి ఓ శుభసందర్భాన మెరుపులాంటి ఆలోచన రావడం తన పేరే ఆ కాలనీకి ఖాయం చేయటం జరిగింది. పదునైదు ఇళ్ళు కట్టించి , ఇళ్లకు తన కాలనీ నెంబర్లు ఇచ్చాడు– పోలీసు కానిస్టేబుళ్లకిచ్చినట్టు. పదో నెంబరు ఇంటాయన అనో, మూడో నెంబరు ఇంటాయననో, పదిహేనో నెంబరు ఇంటి పిల్లలనో చెప్తేనే కాలనీ వాళ్లకు అర్థమయ్యేది. అదే వాళ్లకి ఖచ్చితమైన గుర్తింపు కార్డు లాంటిది. ఇళ్లన్నీ ఒకే టైపులో యూనిఫాంగా ఉంటాయి. బాడుగ కూడా అంతే. అన్నీ మధ్యతరగతి వాళ్ల కోసం ఉద్దేశించినవి కాబట్టి క్రింది తరగతి వాళ్ళు కానీ, పై తరగతి వాళ్ళు కానీ ఆ కాలనీలో కాపుర ముండటానికి రారు.

మబ్బు పట్టినా, ముసురు వచ్చినా, సూర్యుడైనా కనిపించకపోవచ్చు. ఆదివారమో, సెలవో అయితే ఉద్యోగి ఆఫీసుకు, పిల్లలు స్కూలుకు వెళ్లక పోవచ్చు. కానీ ఎల్లమ్మ ప్రతిరోజు తప్పని సరిగా ఆ కాలనీకి వస్తుంది–ఒక చేతిలో చీపురు, కట్టిపుల్ల, మరో చేతిలో గోనెసంచి భుజాన వేలాడుతూ. సిమెంటు చెత్త కుండీలో పుల్లతో గెలికి పాత పేపర్లు, ఖాళీ పాల ప్లాస్టిక్ పాకెట్లు, పాత రేకు డబ్బాలు , పారేసిన ప్లాస్టిక్ సామాన్లు ఏరి సంచిలో వేసుకుంటుంది. వాటిని అమ్ముకుంటుంది. కాలనీ లోపల ఇళ్ల చుట్టూ చీపురుతో శుభ్రం చేస్తుంది. మనిషి అసహ్యంగా కనిపిస్తున్నా అయిష్టంగా నైనా కాలనీ వాసులు ఆమెను లోపలికి రానిస్తారు. పనిమనుషులు ఎగరగొట్టినప్పుడు, వీళ్లేనప్పుడు ఇళ్లల్లో కూడా పని చేయించుకుంటారు. చేసిన పనికి ఏమీ అడగదు. చద్దన్నం పెట్టినా సంతోషిస్తుంది. 'ఏమీలేదు ఫో' అన్నా 'సరే' అంటుంది.

పదో నెంబరు ఇంటి పాపారావు, "ముసల్దాన్ని ఇంట్లోకి రానిచ్చి నప్పుడు జాగ్రత్త. ఏమరితే డబ్బు, దస్కమో, వస్తువులో పట్టుకు పోగలు. ఇలాంటోళ్లే నమ్మకం కల్గించి పిల్లల్ని కూడా ఎత్తుకపోయి అమ్ముకోగల్రు", అని ఇంటి వాళ్లను హెచ్చరిస్తుంటాడు. అయినా ఎల్లమ్మ ఆ ఇంటికే మిగతా ఇళ్లకన్నా ఎక్కువగా వస్తుంది, పాపారావు భార్య, కూతుళ్ళు 'అవ్వా'అని ఆప్యాయంగా పలుకరిస్తారని.

హాబీగా హోమియోపతి నేర్చుకుని , తానే అపర హానిమన్ అనుకునే పదిహేనో ఇంటాయన రాఘవయ్య ఎల్లమ్మ ఆకారం, చేస్తున్న పనిని బట్టి 'సల్ఫర్ పేషెంట్' అని నామకరణం చేశాడు.

'నడుస్తున్న దరిద్ర దేవత'గా ఎల్లమ్మను పోల్చి తన ఉపమానానికి తనే పొంగి పోయాడు నాలుగో ఇంట్లోని కవి. "పతితులార, భ్రష్టులార, బాధా సర్పదష్టులార, ఏడవకండేడవకండి" అని పాడుకో వాలని పిస్తుంది ఎల్లమ్మను చూస్తే" అంటాడు నాలుగో ఇంట్లోని కవికుమారుడు.

"అంతా పూర్వజన్మ సుకృతం. ఏదిక్కూ లేకుండా, నా అనే వాళ్ళు లేక ఒక్క ప్రాణం కోసం ఆ బక్క జీవి పాట్లు" వేదాంతం వల్లిస్తాడు. ఎల్లమ్మను చూసి, పన్నెండో ఇంటాయన రామకృష్ణయ్య.

ఒక రోజు ఉదయం చెత్తకుండీని పుల్లతో గెలుకుతున్న ఎల్లమ్మకు సన్నటి వస్తువు మెరుస్తూ కనిపించింది. చేత్తో తీసి, దుమ్ము దులిపి, చీరకొంగుతో తుడిచింది. బంగారురాళ్ల ఉంగరం! సంచి, చీపురు, కట్టెపుల్ల అక్కడే పడేసి , కాలనీలో ఎవరిదో, పొరపాటున పారేసుకున్నారని, ఇల్లిల్లు తిరిగి, అడిగి ఇవ్వటానికి బయల్దేరింది.

"ఏయ్, ముసల్దానా! మాదేలే. ఇలా ఇవ్వు. మా ఆరో దానిది." అని లాక్కునేంత పని చేశాడు, పాపారావు.

ఎల్లమ్మ పాపారావు కళ్లలోకి చూసింది.

"ఏందే! ఎదవ బంగారానికి గతి లేక అబద్ధం చెప్తాననుకున్నావా?" అన్నాడు.

దబాయింపు మాటలు చెవినిపడి , ఇంట్లోని పాపారావు భార్య ఆరుగురు అమ్మాయిలు వచ్చారు.

"ఏంటండీ?" అంది భార్య అనుమానంగా.

"ఏంటి నాన్నా" అన్నారు. ఆరుగురు కూతుళ్ళు, కుతూహలంగా.

"మీరంతా నోళ్ళు మూసుకుని లోపలికి పొండి" కళ్లెర్ర చేసి గదమాయించాడు పాపారావు.

వాళ్ళు లోనికి పోయారు. తలుపు వేశాడు.

"ఇది బంగారందికాదు. ఒట్టి ఇత్తడిది. ఉఁ.... రోజూ చద్దిబువ్వ పెడతాంలే. నాకిచ్చెయ్ ఆఉంగరం. ముసల్దానివి నీకెందుకు? ఎవరన్నా తన్ని తీసుకోగలు.... అయినా నా కూతురుకిస్తే నీ మనవరాలికిచ్చినట్లనుకో", బెదిరింపు, అనునయింపు పాపారావు మాటల్లో.

"బంగారానికి, ఇత్తడికి ఎత్తేసం తెలుసలేయ్యా..... అందర్ని అడుగుతానయ్యా. ఎవుర్దీ కాదంటే నీకే ఇత్తా" ఎల్లమ్మ గొంతు పెకల్చింది. మిగతా ఇళ్ల వైపునడిచింది.

"పది రూపాయలిస్తాను నీకు బహుమానంగా. అది మాదే. ఇచ్చెయ్. మా చిన్న కొడుకుది." అని ఆరో ఇంటాయన భూషణం అంటుండగానే, మెల్లగా పిల్లిలా పాపారావు చేరాడక్కడికి.

"మీదని ఏంటి గుర్తు" , అన్నాడు పాపారావు. తన వస్తువే ఎవరో కొట్టేస్తున్నంత బాధతో.

"మీ ఇద్దరు రండయ్యా. ఎవురిదో ఏమో అందర్ని అడగతాను." అంది ఎల్లమ్మ.

ఇద్దరూ నిరాశ పడ్డారు. అయినా ఆశచావక, ఒక ఆలోచనకు వచ్చారిద్దరూ . ముసల్దానికి ఎలాగైనా టోకరా కొట్టి, ఇద్దరూ పంచుకుందుకు రాజీ పడ్డారు.

చటుక్కున ఐదో ఇంట్లోకి దూరింది ఎల్లమ్మ.

"నాదే ఆ ఉంగరం ఇచ్చెయ్. బిర్రుగా ఉంటే వేసుకోవడం లేదు. నా భార్యకిస్తే ఏ పోపుల డబ్బా లోనో వేసింది. కనిపించడం లేదని నా భార్య మొన్ననే మొత్తుకుంది." నమ్మి చెప్పాడు సుబ్బారావు.

"ఎవురూ కాదంటే అందరూ ఒప్పుకుంటే నీకే ఇత్తాలేయ్యా" అన్నది ఎల్లమ్మ.

'ముసల్ది నమ్మి సొమ్ము ఇవ్వదే' సుబ్బారావు అనుకుంటుండగానే, పాపారావు, భూషణం కలిసారు. ముగ్గురూ ఒకటైనారు. ఆలోచనలు ఒకే దారిలో నడిచాయి.

'పోలీసులకు అప్పచెప్తే, మక్కె విరగ్గొట్టి బొక్కలో తోస్తారు. నేను మంచోణ్ని కాబట్టి ఎవరికీ చెప్పను. ఇలాగియ్యి. ఎక్కువ మాట్లాడితే మా ఇంట్లోనే దొంగిలించావని చెప్తాను " అన్నాడు రెండో ఇంటాయన. బయపెట్టాడు, బ్రతిమలాడాడు.

అందరూ "మా దంటే మాది" అంటున్నారు ఎల్లమ్మకు ఏమీ తోచటంలేదు ఇళ్లల్లోని మరి కొందరు ఒకరొకరే ఎల్లమ్మ చుట్టూ చేరారు

బుల్లి తెరమీదకి షబ్నా యింకరాదా?



అంతర్జాతీయ చలన చిత్రోత్సవ వేదికమీద కెక్కి షఫ్దర్ హష్మిని- 'గవర్నమెంట్ చంపించింది అని పెద్ద సభలో బాంబు పేల్చినట్లు ప్రకటించిన షబ్నా ఆజ్మీ అందర్ని ముఖ్యంగా కేంద్ర సమాచార శాఖమంత్రి భగవత్‌ని చకితుడ్ని చేసింది! సినిమా తెరమీదనే అంతంతమాత్రంగా వున్న ఆమె యిప్పుడింకా టి. .వి. తెరమీద కనపడదేమో– అయితే నేం– షబ్నా పేరు దేశవ్యాప్తంగా మ్రోగిపోయింది– పొలిటిక్స్‌లోకి . రావాలనుకుంటే ఆమెకిదే ఛాన్సు– అపోజిషన్ అయితేనేం పార్లమెంట్ కో, అసెంబ్లీకో మెంబర్ అవ్వొచ్చును కదా!

"అది మాదే నా రెండో కొడుక్కి చేయించింది ఆ మధ్యనే పోతే, పనిమనిషి తీసిందని పోలీసు రిపోర్టు కూడా ఇచ్చాను. 'నానా హింసలుపెట్టినా పనిమనిషి ఒప్పుకోలేదు. కానీ పని మానేసింది ఉంగరం మాత్రం దొరకలేదు ' ఒకటో ఇంటాయన చెప్తుండగానే, "పని మనిషి దొంగదని ఎవరూ పనిలోకి పెట్టుకోలేదు అందుకే రోడ్డుమీద పడింది పాపం, మిగతాది పూర్తి చేశాడు రెండో ఇంటాయన కసిగా

"మాదే అని గుర్తేమిటి?" చాలా గొంతులు కలిశాయి

"మా రెండోవాడి వేలికి తొడిగి చూడండి ఉంగరం అడుగున 'కె బి' అని ఉంటుంది 'కె బాస్కర్' అన్నాడు

"ముసల్దానికేమన్నా ఇవ్వు" రెండో ఇంటాయన అన్నాడు

"ఎందుకూ? మా వస్తువు అదృష్టంకొద్దీ మాకొచ్చింది?"అంటూ తీసుకొని ఇంట్లోకి వెళ్లాడు.

అందరూ మెల్లగా జారుకున్నారు– కొందరు తప్పు చేసిన వాళ్లలా తలలు వంచుకొని, కొందరు చాన్సు పోయిందని మనసులో గింజుకొని.

ఎల్లమ్మ ప్రేక్షకురాలిలా అంతా చూస్తుండిపోయింది. తనకు ఏమీ ఇవ్వనందుకుగానీ, ఒక్కరూ ఒక్క మంచి మాట అననందుకుగానీ ఎల్లమ్మ బాధపడలేదు అసలు మనిషికి వస్తువు చేరినందుకు కొండంత సంతృప్తి పొందింది

మెల్లిగా అడుగులు వేస్తూ, సిమెంటు చెత్తకుండ దగ్గరికి చేరింది కట్టెపుల్ల, చీపురు, గోనెసంచి చేతులతో అందుకొంది

* * * * * * *

ఆ రోజు–

భళ్ళున తెల్లారింది

ఎల్లమ్మ అలవాటుగా, మామూలుగా ఆ కాలనీలోని సిమెంటు చెత్తకుండీ దగ్గరికి చేరింది ఒక చేతిలో కట్టెపుల్ల, చీపురు, మరో చేత్తో, గోనెసంచి భుజంమీద వేలాడుతూ కట్టెపుల్లతో చెత్త కదిలించింది. పుల్లకు బరువుగా తగిలింది చేత్తో తడిమింది మెత్తగా తగిలింది చెత్త తొలగించింది పసిగుడ్డు? పాత్తిళ్ళు పక్కకు తొలగించింది. ఆడబిడ్డ?! బలహీనంగా శ్వాస పీలుస్తూ, చాతీ, కడుపు కదిలిస్తూ ఆశ్చర్యం! ఆందోళన!!

కట్టెపుల్ల, చీపురు, గోనెసంచి అక్కడే పడేసి బిడ్డను అందుకొని, అక్కున చేర్చుకుంది.

"సచ్చిపోయినాదని పారేసినారు, ఏందో?" తనలో నే అనుకుంది.

ఇల్లిల్లు తిరిగి అడిగి అప్పగించటానికి బయల్దేరింది.

ఎల్లమ్మ పదో నెంబరు ఇంటి పాపారావు తలుపు తట్టింది. తలుపు తీసి, ఎల్లమ్మను, చేతిలోని బిడ్డను చూసి అదిరిపడి, వెంటనే తన వెనుకే తలుపుమూసి, "ఏంది ముసల్దానా, పొద్దున్నే శనిలా ఆడబిడ్డనెత్తుకొని వచ్చినావు?" అన్నాడు

"సచ్చిపోయిందనేమో ఎవరోసెత్తకుండీలో ఈ పసగుడ్డును పారేసినారు ఎవురిబిడ్డో కనుక్కొని ఇచ్చేసి పోదామని వచ్చినా" అన్నది మెల్లగా ఎల్లమ్మ

"ఏమో ఎవరికేం తెలుసు? ఇదేమన్నా వస్తువా ఉపయోగపడుతుందని తీసుకొని వాడుకోవటానికి బిడ్డే! ఆడబిడ్డే!! ఇంత వరకు ఒక బిడ్డ పెళ్లి కూడా చేయలేక ఛస్తున్నా కూతుళ్లందరి పెళ్లిళ్లు చేయడానికి ఈ ఒక్క జన్మచాలదు. ఎన్ని జన్మలు కావాలో ఏమో? అయినా ముందు ఇక్కడ్నుండి పోతావా? పోవా? ఫో?" అన్నాడు.

"ఏమండీ?" భార్యకేక

"నాన్నా?" కూతుళ్ల అరుపు.

"పిల్లల్ని పారేసుకోవడానికి మాకేం గతిలేదనుకున్నావా? అంతా ఆడపిల్లలయినంత మాత్రాన అంత చులకనగా కనిపిస్తున్నామా ముసల్దానా నీకు? ఇక్కడ్నుండి పో, ఫో?" అంటూ లోనికి పోయి తలుపు దభాల్న వేసి, కిటికీలు కూడా మూశాడు. "కాలనీలో అందరికీ చూపిస్తుందేమో," అనుకున్నాడు పాపారావు.

నివ్వెరపోయి చూసింది ఎల్లమ్మ. అక్కడ నుండి కదిలింది.

"పాలుగారే పసిగుడ్డు. పారేయడానికి ఆ తండ్రి మనసెట్లా ఒప్పిందో? అది మనసా? కాదు! ఎండిపోయి నెర్రెలు చీలిన అనంతపురం చెరువుకానీ. ఆ తల్లిది గుండెకాయకాదు. గుండ్రాయి? ఎల్లమ్మ నుండి విషయం తెలుసుకొని, తన ఉపమానానికి తనే పొంగిపోయాడు నాలుగో ఇంటి కవి

"రూపాయి విలువ, పాపాయి విలువ పాతాళానికి పడిపోయింద"ని వెనుకటి కొక కవి వాపోయాడు," అందుకున్నాడు నాలుగో ఇంటి కవికుమారుడు.

అందరూ ఒకరొకరుగా ఇళ్ల బయటికి వచ్చారు– అమ్మలక్కలూ, అయ్యలు అన్నలు

"సచ్చిపోయినాదని పారేసినారేమో.పొరపాట్న. ఎవరి బిడ్డో తీసుకోండి అమ్మలూ, అయ్యలూ", అంది ఎల్లమ్మ అందర్నీఉద్దేశించి

"చీ! చీ!!"

"పాడు! పాడు!!"

"అబ్బెబ్బె"

కాలనీలోని ఆడా మగా అందరూ చీదరించుకున్నారు.


"మాది కాదంటే మాదికాదు" అన్నారు.

"నిద్రపోయే వాళ్లను లేపవచ్చు నిద్ర నటించేవాళ్లను లేపటం కష్టమన్నట్లు. పొరపాటున పోగొట్టుకుంటే తిరిగిస్తే తీసుకుంటారు. కావలసి పారేసినప్పుడు తీసుకోవడానికి ఎవరికీ ఇష్టం ఉండదు", జనాంతికంగా అన్నాడు, తొమ్మిదో నెంబరు ఇంటాయన చలపతి

"పదో నెంబరు ఇంటి పాపారావు రాలేదేమిటి?" అనుమానంతో ప్రశ్నించాడు ఎనిమిదో నెంబరు ఇంటాయన శంకర్రావు.

"అందరూ వచ్చినా, పాపారావు కుటుంబం వాళ్ళు బయటికి రాలేదంటే... పాపారావు భార్యకు నొప్పులు వస్తుంటే నిన్న సాయంత్రం రిక్షాలో ఆస్పత్రికి తీసుక పోయాడు ఈ పసిబిడ్డ పాపారావు... అయినా నాకెందుకులే. ఎవరెట్లాపోతే మనకెందుకులే," అంది ఎనిమిదో నెంబరు ఇంటి శంకర్రావు పెళ్లాం నాగమ్మ.

"ఆయన దురదృష్టమేమో ఆరుమంది అంతా



ఆడపిల్లలే పెళ్ళీడు దాటి పోయి ముదురు బెండకాయల్లా ముగ్గురు, నవనవలాడే రాయదుర్గం వంకాయల్లా పెళ్ళి కెదిగి ఇద్దరు. ఆఖరిదేమో మామిడిపిండెలా మూడేళ్ళది కొడుకు కావాల కావాలని పాపారావు ఎలపంతంతో- ఆ ఇల్లాలు పాపం కని కని- అంధరూ ఆడపిల్లల్నే ప్రసవించింది కొడుకు పుడతాడని ఆశించారేమో- ఆడపిల్ల పుట్టేసరికి ఎమోనమ్మా అయినాజెర్సీ ఎనుముల్లా ఎదిగిన ఆడపిల్లలకు పెళ్ళి కాకుండా ఇంట్లో తిరుగుతూ ఉంటే నా కడుపు తరుక్కుపోతుందమ్మా. నీకెట్లా ఉండాదో గానీ వయసు శానా పెద్దది గదా కాలుజారి కడుపువస్తే కన్న వాళ్ళయినా కడుపులో పెట్టుకోలేరుగదా పెళ్ళిళ్ళు చేసి కూతుళ్ళను కాన్పుకు పిల్చుక రావల్సింది పోయి తల్లే కంటూ కూచుంటే- మనవళ్ళను ఎత్తుకోవాల్సిన చేతుల్తో ఇంకా కన్న బిడ్డల్నే ఎత్తుకుంటున్నాడా పాపారావు ఇవన్నీ చూస్తే నాకైతే కంపరంగా ఉంటుంది నేనన్నానని ఎవరికీ చెప్పొద్దు " అంది తొమ్మిదో నెంబరు ఇంటాయన చలపతి భార్య చంచల

"అయినా మొగుడికి బుద్ధి లేకపోతే ఆడదానికి ఆమె కన్నా బుద్ధి ఉండద్దా? అపరేషను చేయించుకోవచ్చుగదా" వంత పాడింది ఒకటో ఇంటామె

"మొగుడికి భయపడి సస్తుంది ఆ మొగుడేమో కొడుకు పుట్టే వరకు కను కను అంటూ ఉంటే సస్తుందా," తాళం వేసింది చంచల

"పాపారావు పాపారావు వస్తున్నాడు," మాటల్తో, సైగల్తో భార్యను హెచ్చరించాడు తొమ్మిదో ఇంటి చలపతి

"నిన్న సాయంత్రం నిండు చూలాలిని నా భార్యను ఆస్పత్రికి తీసుకు పోయాను కడుపులోనే బిడ్డ చచ్చిపోయి పుట్టింది వట్టి చేతుల్తో ఇద్దరం ఇంటికి తిరిగొచ్చినాము కడుపు తరుక్కు పోతోంది అయినా పండంటి బిడ్డ ఇంతకన్నా బలంగా కానీ మగబిడ్డ ప్రాప్తం లేనప్పుడు ఏ బిడ్డ అయితేనేం తలదించుకొని దిగులుగా చెప్తున్న పాపారావు మాటలు విన్నవాళ్ళకు కొంత ఆశ్చర్యం, గిల్టీగా ఫీలయ్యారు

భుజంతట్టి "దిగులు పెట్టుకోకు పాపారావు అంతా దైవ ఘటన మన చేతుల్లో ఏముంది చెప్పు " చలపతి సానుభూతి మాటలు చెప్పాడు అందుకోసమే వచ్చానన్నట్లు అక్కడ నుండి వెంటనే ఇంటికి కదిలాడు పాపారావు

"ఎవరి పాపమో! ఏమి శాపమో!! నాలుగో ఇంటి కవి తన సంతాపాన్ని రైమిక్‌లో ప్రకటించాడు.

"అయితే పాపారావు, ఆరుగురు కూతుళ్ళు ఆరిపోనికుంపట్లలా నట్టింట్లో తిరుగుతుంటే ఆయనకి పాపం నిప్పుల మీద నడిచినట్లే ఉంటుంది నిప్పుతొక్కిన కోతిలా ఎపుడూ చిందులేస్తూ ఉంటాడందుకనేనేమో ఆఫీసులో లంచాలకు కక్కుర్తిపడుతుంటాడని అందరూ అంటారు అన్నీ ఆడ ముండలే అని కంటూ పోతే పాపారావు ముందు ముండమోస్తాడు' సానుభూతిని, సలహాను కలిపి ప్రకటించాడు నాలుగో ఇంటి కవి కుమారుడు

ఎల్లమ్మ కాసేపు ఏమీ తోచక బిడ్డతో అలాగే నిలుచుండి పోయింది

బిడ్డ సన్నగా, కీచుగా ఏడుస్తోంది

"ఎవరికి పుట్టిన బిడ్డరా వెక్కి వెక్కి ఏడుస్తోంది తల్లి తండ్రి తెలియని బిడ్డ అడ్రసు లేని కార్డు!" నాలుగో ఇంటి కవి కుమారుడికి వద్దన్నా కవితలు గుర్తొస్తున్నాయ్ ఆవేశంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నాడు

అందరూ- ఒక్కొక్కరే మెల్లగా ఇళ్ళల్లోకి జారుకున్నారు ఉంగరం దొరికిన రోజున అందరూ 'మాదంటే మాది' అని ముందుకు వచ్చారు ఆ విషయం గుర్తుకు వచ్చి ఎల్లమ్మ మనసులోనే మెల్లగా నవ్వుకొంది వెంటనే కన్నవాళ్ళుకాని, కాచుకుంటామన్నవాళ్ళు కానీ ఒక్కరైనా ముందుకు రానందుకు బాధపడింది

ఆలోచించి, అనుమానించి, మళ్ళీ పాపారావు ఇంటికి వెళ్ళి తలుపు తట్టింది పాపారావు తలుపు తీసి, వెంటనే తన వెనకాలే తలుపువేసి, ఇంట్లో వాళ్ళను కళ్ళతోనే నోళ్ళు మూసి, తడబడుతూ, "ఏం? మళ్ళీ ఎందుకొచ్చావు?" అన్నాడు.

తలెత్తి పాపారావు కళ్ళలోకి చూసింది ఎల్లమ్మ, పాపారావు తలదించుకునే "ఎక్కడన్నా అనాధ శరణాలయంలో ఇవ్వు బిడ్డని. మాటి మాటికి ఇక్కడికెందుకొస్తావు? వెళ్ళిపోతావా? మెడపట్టి గెంటమన్నావా?" కర్కశంగా అన్నాడు.

"ఎందుకులే నాయనా, పోతాను," అంది ఎల్లమ్మ అడుగులు ముందుకు వేస్తూ

ఆ ఇంట్లో ఆ పసిగుడ్డును కన్న తల్లి వచ్చి కడుపు కాలిపోతోంది. పేగులు కదలి కదలిపోతున్నాయ్. కేక వేసి పడిపోయింది.

ఆ మంటలు కనిపించలేదు ఆ కేక వినిపించలేదు

బద్దలవడానికి సిద్ధమైన అగ్ని పర్వతంలా ఉన్నాడు పాపారావు. బద్దలై ఉబికి వచ్చిన లావాలా కనుగోళాల నుండి నీరు కారి, పెదవులు తాకి నోటిలోకి జారింది ఉప్పగా, వేడిగా గొంతు దిగింది కన్నీరు కడుపులో దాచుకున్నాడు పాపారావు

ఎల్లమ్మ చేతిలో బిడ్డతో అడుగులో అడుగువేస్తూ సిమెంటు చెత్తకుండీని చేరుకుంది కట్టెపుల్లు, చీపురు, ఖాళీ గోనెసంచిలో వేసి, ఎడమ చేత్తో పట్టుకొని భుజం మీద వేసుకొంది. కుడిచేత్తో బిడ్డను పట్టుకొని భుజంమీద వేసుకొంది. బిడ్డ సన్నగా ఏడ్వడం మొదలు పెట్టింది. కళ్ళు మూస్తూ తెరుస్తోంది. మూడానిమిష్టన్నా క్షణ క్షణం వాడు ప్రపంచమే కనిపిస్తుందని మళ్ళీ మళ్ళీ కళ్ళు తెరిచి మూసుకుంటుందేమో!

ఎల్లమ్మ కాళ్ళు కదిలాయి. టీ బంకు వైపు సాగాయి, పాపకు పాలుకొనితాపాలని.

అప్పుడే పుట్టిన మగబిడ్డ ఎర్రటి రక్తాన్ని చిమ్ముతూ మారుపుతల్లి ఒడిలోంచి దిగి ఊర్లోకి అడుగుపెట్టాడు. ఊరు ఆహ్వానించింది.

అతడే ఉదయించిన సూర్యుడు.



మళ్ళీ జీనత్ "గ్యాంగ్"

సంసారంలో పడిపోయి- బిడ్డ తల్లి అయిన తరువాత యింకా ఏం 'సెక్సు బాంబ్' అంటూ జీనత్ అమన్‌ని కొట్టిపారేసే వారుండొచ్చును గాని జీనత్‌కి మాత్రం యింకా తన అంగ సౌష్టవం మీద పరిపూర్ణ విశ్వాసం వుంది. అందుకనే 'గ్యాంగ్' సినిమాలో పాత్ర సంపాదించుకుంది అయితే యీ గ్యాంగ్ 'తీస్తున్నది యెవరో కాదు తన భర్త మజీహర్‌ఖానే. టి. వి తెరమీద బాగా పాప్యులర్ అయిన మజీహర్‌ఖాన్ వెండి తెరమీద భార్య ద్వారా తిరిగి కాస్త స్టార్ వాల్యూ సంపాదించుకుందామని అనుకుంటున్నాడు ఈ సినిమాలో జాకీష్రాఫ్ కూడా వున్నాడు "జీనీ భేబీ' అంటూ యివాళ బేబీ తల్లి అయిన జీనత్‌ని అనరుకాని - డింపుల్ కపాడియా కన్నుతీసి పోయానా? అంటున్నది జీనత్‌అమన్

ప్రశ్నావళి

-కె.రామలక్ష్మి

జి. ఆర్. పి. రాయగడ

★ మనిషి స్వార్థం ఎప్పుడు పోతుంది?

● పోదు పోతే-మనిషే కాదు.

★ కోర్టులో నిజం చెప్తే న్యాయం జరగడం లేదు అని అంటున్నారు.

● సాక్ష్యాధారపు విచారణ కద మనది అందుకే ఉరి తీసేటప్పుడు కూడ "నీకు న్యాయం చెప్పిన న్యాయమూర్తిని తిట్టుకోకు. నీపై సాక్ష్యం చెప్పిన వారిని-తిట్టుకో'మంటారు.

ఎస్. ఏ. హైదరాబాద్

★ వారపత్రికలలో విజ్ఞానయుతమైన రచనలతో పాటు కొన్ని అసభ్యమైనవి, కామాన్ని రెచ్చగొట్టే రచనలు- ప్రచురిస్తున్నారు ఈ పత్రికలని కొనకూడదనిపిస్తుంది ..

● పోటీపడి రాస్తూంటే మీరిలా అంటే ఎలా?' రచనల విలువ యీనాడు అవి చాటి చెప్పే మాయ ప్రపంచపు బూటకపు నాగరికత గురించి ఇవేమైనా మన సమాజానికి, జీవితానికి సంబంధించినవి కావే! అవే వేలాది పాఠకులు కోరుకుంటున్నారని 'రాయిస్తు'న్న 'వేయిస్తున్న' ఉత్తరాలు చాటుతున్నాయి. ఈ దేశంలో మానిందే మందు' అంచేత అనవసరంగా గాభరాపడి పోకండి-

ఆర్. కాశీబుగ్గ

★ రూప్‌కన్వర్ మరణించిన ప్రదేశంలో మరేం జరగకుండా బందోబస్తు పెట్టారట నిజమేనా?

● బందోబస్తులు మూర్ఖ ప్రజలకీ, స్వార్థపరులైన రాజకీయవేత్తల ఎత్తులకీ అడ్డా ఏమిటి?!

★ భర్త పోతే తనకు తానుగా చనిపోవాలని అనుకున్న భార్యకు అడ్డు తగలకూడదంటూ తన 70వ జన్మదినం జరుపుకుంటున్న సందర్భంలో ఓ రాజమాతగారు ఉవాచించారు- చదవలేదా? జనాభా సమస్య తగ్గాలంటే ఆడదే ముందుకి రావాలంటాను కాదంటారా?

● కాదని ఎలా అంటాను- వాస్తవానికి జరుగుతున్నది అదే అయితే! పిల్లల్ని కనకుండా వుండాలన్నా కనాలన్నా స్త్రీలే కద ముందుకొచ్చి బాధపడేది అయినా కూడా- గర్భస్రావం చట్టసమ్మతం చేయడానికీ అది చేయించుకోవాలంటే హక్కు యిచ్చేదీ- 'పురుషుడుగా వుండాలనుకోడం మగవాడి అహానికి ఈగోకి అత్యాసకి పరాకాష్ట!

★ సమస్యలు వున్నంత మాత్రాన సమ్మెలు చెయాలా?

● కొన్ని సమస్యలు రోడ్డున పడితేగాని పరిష్కారానికి రాని పరిస్థితి వుంటుంది

★ వరకట్న అగ్ని ప్రమాదాలు?

● మన ఆటవిక నాగరికతకు- చిహ్నాలు

★ వరకట్న కేసులు అధికం కావటానికి కారణం ఎవరు? ప్రజల అమాయకత్వమా?

● కాదు- అత్యాశ

బి. వి. ఆర్. కాకినాడ

★ అక్కచెల్లెళ్ల ఆత్మహత్యలకు (పాట్నా) కారణం వరకట్న సమస్య. దీని నివారణకు యువతకు మీరిచ్చే సలహా ఏమిటి?

● పెళ్లే ధ్యేయంగా ఆడపిల్లలని పెంచడం మానాలి. చదివి, తమ కాళ్లపై తాము నిలబడే ప్రయత్నాలు ఆడపిల్లలు చేయాలి తల్లితండ్రుల మూర్ఖపు పట్టుదలలకి తల ఒగ్గడం మానాలి పెళ్లి కాకపోవడం, చేసుకోక పోవడం- ఓ తప్పు అని భావించడం మానాలి. పెళ్లికీ డబ్బుకీ ముడి పెట్టే సంబంధాలని ఖచ్చితంగా పొమ్మనాలి ముఖ్యంగా ఆడపిల్లలకి ధైర్యం రావాలి.

పి. ఆర్. గుంటూరు

★ మనిషికి నిజమైన తృప్తి ఎప్పుడు వస్తుంది?

● రాదు.

టి. జె. ఆర్. విజయవాడ

★ ఈ కులాల కీచులాట ఎంతవరకు వుంటుంది?

● ఎక్కడా కులం అడగకుండా వుండేటంత వరకు అలా ప్రభుత్వం, రాజకీయవేత్తలు అడగకుండా మనలేరు- ఓట్లు కులంలోనే వుంటాయి వీరికి అంచేత కొన్ని తరాలు- అటువంటి కులరహిత సమాజాన్ని చూడలేకపోవచ్చు

వి. ఎన్. ఆర్. కాకినాడ

★ మీ నూతన సంవత్సర నిర్ణయాలు ఏమిటి?

● నా అవస్థలన్నీ నా నూతన సంవత్సర నిర్ణయాలంత కాలం వుండాలని!!

ఎ. ఆర్. పి. బరంపురం

★ కాలంతో మనం నడుస్తున్నాం అలా కాక, కాలం మనతో నడిస్తే?

● మనిష్టం వచ్చిన చోట- ఆగిపోతుంది!

★ అటు ప్రేమించిన వ్యక్తి యిటు అయినవాళ్ళు దూరం అయితే ఆ వ్యక్తి దారి ఏమిటి?

● రెంటికీ చెడ్డవాడికి- దారే ముంటుంది- కొత్తదారి వెతుక్కోవాలి

★ నేటి యీ సమాజంలో స్త్రీకి ఉన్నతస్థానం యివ్వడంలేదు?

● నిజమే ఏం చేస్తాం!!

ఎల్. ఎస్. భువనేశ్వర్

★ మనిషి ఎక్కదలుచుకున్న రైలు ఎప్పుడూ ఒక జీవితకాలం లేటా?

● కాదు ఒకొక్కప్పుడు ముందెళ్లి పోవచ్చు!!

యు. ఆర్. అరగొండ

★ మగవాడు ఎన్ని తప్పులు చేసినా సమాజం ఏమీ చేయదు అదే ఆడది ఒక తప్పు చేసినా ఎలుగెత్తి చాటుతుంది ఎందుకు?

● లోకువ! మగవాడిలాగానే ఆడదీ పట్టించుకోవడం మానేస్తే యీ సమాజమే- ముక్కిన పేన్లు లాగా పడి వుంటుంది!

●

మూస ఉత్తరాలకి 'ఉద్వాసన'

★ ముఖచిత్రం బాగుంది. సీరియల్ కథలు అమోఘం అంటూ రాసే 'మూస' ఉత్తరాలు సంపాదకుడు, ప్రూఫ్ రీడరు మీరూ మాత్రం చదివే ఉత్తరాలకి ఉద్వాసన చెప్పండి!-

అందరూ చదువుకొనే మీ భావం మీ భాష మీ ఉద్దేశం పంచుకొనే "లేఖ"లు పంపండి!

- ఒక చిన్న బహుమతి గెలవండి!

★ పద్ధ ఉత్తరాల్లో ఒక దానికి

నాలుగు మాసాలపాటు వారపత్రిక బహుమతిగా అందుతుంది. అంటే రు. 60. లు అన్న మాట! త్వరపడండి! -సం.

ఆటలాడుకునే సమయం రమ్మని పిలుస్తూంటే,
కాని బెణుకు నొప్పి కదలనీయకుండా వుంటే...



జండు బామ్
జలుబు, తలనొప్పి, బాధల్ని క్షణంలో పోగొట్టేది.

చదువుకోవడం అయ్యాక, ఆడుకోవాలని ఉబలాట పడతారు పిల్లలు. కాని బెణుకు నొప్పి కదలనీయకుండా వుంటే ఎంత ఇబ్బంది! అందుకే జండు బామ్.


బెణికితే మాత్రమే కాదు, తలనొప్పి, జలుబు - రొంప, నడుం నొప్పి, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, వీటన్నిటి నుంచి ఉపశమనాన్నిస్తుంది. ఇటువంటి ఇంకే ఇతర బామ్ కన్నా కూడా ఎంతో ఎక్కువ ప్రభావం గలది.

రంగు లేనిది కావడం వల్ల మరకలు పడతాయేమోననే భయం లేదు. జిడ్డు లేనిది కావడం వల్ల, మీరు ఇంట్లోనైనా, బయటనైనా మాలిష్ చేసుకోవచ్చు. పైగా ఇది సువాసన గలది కూడా.

జండు బామ్‌ని తక్కువ మోతాదులో వాడితే చాలు. అందుచేత ఇది పొదుపైనది. కోమలమైన చర్మాన్ని కూడా లాలిస్తుంది. అందుకే తల్లులంతా తమ కుటుంబం కోసం జండు బామ్ కావాలంటారు.

కొనేటప్పుడు, సీసామీద ఎర్ర సీల్‌ని చూసి మరీ కొనండి.

5, 10, 30, గ్రాములలో దొరుకుతోంది.



జండు బామ్ నొప్పి హరించే బామ్

ULKA-Z-3-88 TEL



సీరియల్

సూపర్ గర్ల్స్

వింజమూరి విజయ శాంభవి

(గత సంచిక తరువాయి)

ఆ రెడ్ సూట్‌కేస్‌తో ఆ పిల్ల పల్లెటూరు ఎందుకు బయలుదేరినట్టు? విజయవాడకి వెళ్ళాల్సింది ఈ మారుమూల పల్లెటూరికి ఎందుకు ప్రయాణం కట్టినట్టు?" అసలు ఈ పిల్ల తన కళ్ళల్లో కారం కొట్టిన పిల్ల ఒక్కరేనా?" తీవ్రంగా ఆలోచిస్తున్నాడు సంజయ్!

సోఫియా మొహం గుర్తు వచ్చి భయం వేసింది అతనికి రేపు సాయంత్రం లోపల ఆ సూట్‌కేస్‌ని పట్టుకెళ్ళి సోఫియాకి అప్పగించకపోతే రాక్షసి అయిపోతుంది

గూండా పరమ రాక్షసుడూ అయిన సంజయ్. సోఫియా కళ్ళెర్రజేస్తే వణికి పోతాడు హైకమాండ్ దగ్గర ఆమెకి ఉన్న పలుకుబడి ఎంత గొప్పదో అతనికి తెలుసు తమని శిక్షించే పవర్స్ సైతం ఆమెకి ఉన్నాయి

మామూలు శిక్షలకు అతను భయపడేవాడు కాదు కానీ, సోఫియా శాడిస్టు. ఎప్పుడు ఎలాంటి అవకాశం దొరుకుతుందా ఎదుటి మనిషిని హింసించి ఆనందం అనుభవిద్దామా అని ఎదురు చూస్తూ వుంటుంది

ఆ అవకాశం లభించిందో. ఆమెలోని రాక్షసత్వానికి అవధులు వుండవు ఇంతవరకూ అలాంటి స్థితి తనకి సంప్రాప్తించలేదు. సోఫియాకి ఆ అవకాశం ఇవ్వకుండా చాలా నేర్పుగా తనకి అప్పగించబడిన కార్యాల్ని చిటికెలో నెరవేరుస్తూ వస్తున్నాడు తను

గత ఏడాది.. ఓ మినిస్టర్ గారి అమ్మాయిని కిడ్నాప్ చేసుకు వచ్చే ప్రయత్నంలో విఫలుడైపోయిన అలీమ్‌ని సోఫియా ఎంతో క్రూరంగా హింసించిన దృశ్యం కళ్ళ ముందు కదులాడింది సంజయ్‌కి

చేతిలో హంటర్ పట్టుకుని బాదుతూ... అతని కళ్ళల్లో కారప్పొడి కూరి... సెక్స్ బుక్‌ని అతని చేత చదివించి పైశాచికానందం అనుభవించింది సోఫియా! అతడి దుస్తుల్లోకి తొండల్ని... ఎలుకల్ని వదిలి అతను భయంకరమైన బాధతో విల విల్లాడుతూంటే ఎర్రని నిప్పుల్లో కాల్చిన కమ్మీతో అతడ్ని కసిగా హింసిస్తూ అతడి చేత డ్రింక్ సర్వ్ చేయించుకుని తాగుతూ రాక్షసానందాన్ని అనుభవించింది! అంతే కాదు... ఆ భయంకర దృశ్యాన్ని వీడియో క్యాసెట్లు రూపంలో భద్రపరిచింది! అప్పుడప్పుడూ ఆ దృశ్యాల్ని సినిమాగా చూసుకుని ఆనందించటం కోసంగా!

తన కళ్ళ ముందు జరిగిన ఈ సంఘటన గుర్తు రావటంతో సంజయ్ ఒళ్ళు జలదరించింది! భ్రష్ట పిశాచి లాంటి సోఫియా అలాంటి అవకాశం వస్తే వదులుకుంటుందా? వదులుకోదు! "రాణి"ని సైతం వదిలి పెట్టేది కాదు సోఫియా! బిగ్ బాస్‌ల నుండి కఠినమైన హెచ్చరికలు అందటం వలన రాణిని అంతగా హింసించలేదు ఆమె!

సంజయ్ మొహం క్రూరంగా అయింది!. ఆ డెవిల్ని! తమని ఇన్ని తిప్పలు పెడుతున్న దాన్ని నలిపి నాశనం చెయ్యాలి! అప్పటికి కాని తన కసి తీరదు!

అతని జీపు హైదరాబాదు నుండి ఇరవై కిలో మీటర్ల దూరం ప్రయాణించగానే దూరంగా కనిపించింది మల్లెలూరు వైపు సాగిపోతున్న బస్! దాన్ని చూడగానే సంజయ్ కళ్ళు నల్ల త్రాచులా మెరిసాయి!

రెండు నిముషాల్లో ఆ బస్‌ని ఓవర్‌టేక్ చేసి . నిలేసి ఆ రాక్షసిని బయటికి లాగాలి! రివాల్వర్‌లు చూపించి డ్రైవర్‌ని ప్రయాణీకుల్ని బెదిరించి దాన్ని బస్సులో నుండి ఈడ్చుకొచ్చి జీపులో వేసుకుని తిరుగు ముఖం పట్టాలి! కసిగా అనుకున్నాడతను!

సంజయ్ పాదం యాక్సిలేటర్‌ని కసిగా బలంగా నొక్కి పెట్టింది! మరు నిముషంలో జీపు బస్‌ని అందుకుంటుంది! ఇదే సమయంలో బస్‌లో వెనక సీట్లో కూర్చున్న కార్తి వెనక వస్తున్న జీపుని చూసింది మరు క్షణం అమె గుండె ఝల్లుమంది! కొంపదీసి ఆ జీప్ రాణి శత్రువులది కాదు గదా?

ఈ ఆలోచన రావటంతో అమె అర చేతులకి చెమటలు పట్టేశాయి! హఠాత్తుగా వేగం పుంజుకుని పెనుభూతంలా దూసుకు రాసాగింది ఆ జీపు ముందుకి! అర్థమైపోయింది కార్తికి! సందేహం లేదు.. ఆ జీప్ వాళ్ళదే!

ఓ గాడ్.. ఇప్పుడేం చెయ్యాలి తను? కార్తి ఒళ్ళంతా చెమట్లు ప్రారంభమయ్యాయి! అర నిముషం చాలు తను చేతికి చిక్కిపోవడానికి!

కార్తి గట్టిగా కళ్ళు మూసుకుంది!

కానీ... అంతలోనే "టప్" మన్న చప్పుడు పెద్దగా వినిపించింది! ఉలిక్కిపడి కళ్ళు విప్పి 'చూసింది కార్తి! బస్సుకి పాతిక గజాల దూరంలోకి వచ్చేసిన ఆ జీపు... అదృశ్య పిశాచ హస్తం ఏదో పట్టి కుదిపినట్టే ఒక్కసారిగా ముందుకీ వెనక్కీ వూగి కాస్త ప్రక్కకి ఒరిగి నిలబడిపోయింది!

ఆశ్చర్యంగా చూసింది కార్తి! జరిగిందేమిటో అర్థం కాగానే తన అదృష్టాన్ని తనే అభినందించుకుందామె! డాన్స్ చెయ్యాలన్నంత ఆనందం కలిగింది కార్తికి!

ఆ జీపు టైర్ బరస్ట్ అయిపోయింది! ఇప్పట్లో వాళ్ళు తనని కలుసుకోలేరు! ఈ లోపల తను వినాయకాన్ని కలుసుకుని సూట్‌కేస్ పట్టుకొచ్చెయ్యగలగాలి! భయం తొలగిపోగా హుషారుగా అనుకుంది కార్తి

"డామిట్.." అంటూ డోర్‌ని ఈడ్చి పెట్టి తన్ని క్రిందికి దిగాడు సంజయ్!

ఎంత లేదన్నా మళ్ళీ తాము బయలుదేరడానికి మరో పదిహేను నిముషాలు పడుతుంది! ఈ లోపల ఆ డెవిల్ తమకి స్లిప్ ఇవ్వదు గదా?

నిస్సహాయతతో కూడిన కోపంతో పళ్ళు పట పటా కొరికాడు సంజయ్!

* * * * * * *

ఆ ఇంటిని మొత్తం గాలించి పెదవి విరుస్తూ బయటికి వచ్చారు లోపలికి వెళ్ళిన ఆ ఇద్దరూ!

"ఏం కనబడలేదా?" ఆతృతగా అడిగాడు బయట

జరిగిన కథ – 6:రాణికి సహాయం చేయాలని కంకణం కట్టుకున్న కార్తిని సోఫియా ముఠా వెంబడిస్తుంటుంది. రమేష్ యింట్లో మరిచిపోయిన సూట్‌కేస్‌ను వంటవాడు వినాయకం తీసుకొని పరారీ అవుతాడు. కార్తి పోలీస్ స్టేషన్లో సూట్‌కేస్ అప్పగిస్తానని చెప్పి బయల్దేరుతుంది. కార్తిని కిడ్నాప్ చేసే పనిని రెడ్ సూట్‌వాలాకు అప్పగిస్తాడు సంగమేశ్వరరావు. దొరికిన అడ్రసు తీసుకొని వినాయకం వుండే వూరికి పయనమవుతుంది కార్తి.

వున్న వాడు!

"ప్చ్! నువ్వు చూసింది ఈ ఇంట్లో పిల్లనేనా" అంటూ లోపల్నుండి తెచ్చిన కార్డు ఫోటో చూపించాడు ఆ ఇద్దర్లో ఒకడు!

ఆ ఫోటోని చూడగానే అప్రయత్నంగా వాచిపోయిన తన ముక్కూ మూతీ తడుముకున్నాడు వాడు!

"ఖచ్చితంగా ఈ పిల్లే! ఆ కళ్ళు చూడు చుర కత్తుల్లా ఎలా మెరుస్తున్నాయో! ఇది పిల్ల కాదు పిడుగు" అన్నాడు వాడు కసిగా కార్డు ఫోటో వైపు చూస్తూ!

"సూట్‌కేస్‌తో తను ఇంటికే తిరిగి వచ్చి వుంటుందంటావా?"

"ఏమో! ఆ విషయం అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలను?" అన్నాడు వాడు!

"ఈ పిల్లే రాత్రి సంజయ్ బృందాన్ని మూడు చెఱువుల నీళ్ళు తాగించిన పిల్ల అయి వుంటుంది! నో డౌట్..." అంటూనే ఒకడు ఆ ఇంట్లో నుండే ఎక్కడికో ఫోన్ చేసి ఓ నిముషం మాట్లాడి



హడావిడిగా బయటికి వస్తూ....

"ఒరేయ్ మన అనుమానం నిజం! సంజయ్‌గాడు ఇద్దరు అనుచరులతో మల్లెలూరు బయలుదేరాడుట పది నిముషాల క్రితం! అంతకు ముందు ఈ పిల్ల మల్లెలూరు బస్ ఎక్కిందిట! బస్ స్టాప్‌లో! అక్కడ వుండే సుందూ దాదా ఇన్ఫర్‌మేషన్ ఇచ్చాడు! సందేహం లేదు! ఆ పిల్ల దగ్గరున్న సూట్‌కేసే మనకి కావలసినది..." ఖంగారుగా చెప్పాడు!

ఈ మాట వినగానే మిగతా ఇద్దరూ ఒక్కసారిగా అడిగారు "ఏం చేద్దాం ఇప్పుడు మనం?"

"వెంటనే మల్లెలూరు వెళదామా?"

"అవసరం లేదు" మొదటి వాడు అన్నాడు!

"అంత దూరం వెళ్ళనక్కరలేదు! సంజయ్‌గాడి బారి నుండి ఆ పిల్ల తప్పించుకోలేదు! ఆ సూట్‌కేసని వాడు చిక్కించుకోక మానడు! మనం చెయ్యవలసిందల్లా మార్గ మధ్యంలో పొంచి వుండి... సడెన్‌గా ఎటాక్ చేసి సంజయ్ బృందాన్ని చావగొట్టి చెవులు మూయించి... ఆ సూట్‌కేస్‌ని చేజిక్కించుకోవడమే! కమాన్.... లెటజ్ గో..." అంటూ బయలుదేరాడు!

యధా ప్రకారం ఆ ఇంటి తలుపులకి తాళాలు బిగించి బయలుదేరారు ముగ్గురూ!

వారిలో ఒకడన్నాడు కసిగా... "రాత్రి మనవాళ్ళిద్దర్నీ జీపుతో గుద్దేసి యాక్సిడెంట్‌గా నమ్మించేసిన సంజయ్‌గాడ్ని అంత తేలిగ్గా వదలకూడదు! మర్డర్ చేసి పారేద్దాం..."



'కార్తి' సాహసం

మీరు కూడా యువతిగా వున్నప్పుడు - లేదా యిప్పుడు యువతిగా వుండి ఏదైనా సాహసం చేశారా? అది ఫలించిందా? అటువంటిదివుంటే మీ ప్యాస్‌పోర్టు సైజు ఫొటోతో 15, 20 లైన్లలో రాసి పంపండి! –ప్రచురణ యోగ్యమైతే వేస్తాం. –సంపాదకుడు

"ష్యూర్! అవకాశం రావాల్సేగానీ అంత కంటేనా? పైగా జకబ్‌గాడు కూడా లేడుట వాడు ఇక్కడే ఆగిపొయ్యాడట! సంజయ్‌గాడ్ని హత్య చేసి పారేస్తే మనకి సగం పీడ పోతుంది .." కసిగా అన్నాడు మొదటి వాడు!

మూడో వాడు మాట్లాడలేదు! వాడి కళ్ళ ముందు సూట్‌కేస్‌తో తన మొహాన్ని చితక బాదిన కార్తి మొహమే కదులాడుతోంది!

* * *

ఆ వూళ్ళో అడుగు పెట్టగానే వినాయకం ఇంటి అడ్రసు తెలిసిపోయింది కార్తికి! ఆమె ఆ ఇంటి దగ్గరికి చేరుకుంది. చక చక నడుస్తూ! మళ్ళెలూరు మరీ పల్లెటూరు కావటంతో దారంట వెళ్ళే జనం ఆమె వైపు వింతగా ఆగి మరి చూస్తున్నారు! కార్తి అదేం పట్టించుకోలేదు! ఆ ఇంటి దగ్గరికి చేరుకున్న కార్తి హఠాత్తుగా ఆగిపోయింది! ఆ ఇంటికి తాళం పెట్టబడి వుంది! ఒక్కసారిగా నీరసం ఆవహించింది కార్తికి!

వినాయకం ఈ వూరు రాలేదా? తన ఈ ప్రయాణం శ్రమా వ్యర్థమేనా?

నిరుత్సాహంగా అయిపోయిన కార్తి అక్కడ దూరంగా ఆడుకుంటున్న పిల్లలు దగ్గరికి వెళ్ళి అడిగింది

ఈ ఇల్లుగలాయన ఎక్కడ?"

ఏమో తెలీదు" ఓ పన్నెండేళ్ళ కుర్రాడు ముందుకొచ్చి చెప్పాడు!

సూపర్ గర్ల్

వూళ్ళో వున్నాడా?"

ఏమో తెలీదు!"

ఈ రోజు ఇక్కడ కనిపించలేదా?"

ఏమో తెలీదు!"

పోనీ వూళ్ళో వున్నాడా?"

ఏమో తెలీదు!

కార్తికి ఒళ్ళు మండింది అంతలోనే ఏదో అనుమానం వచ్చింది చప్పున ఆమెకి. "ఈ కుర్రాడు కావాలని ఇలా సమాధానం చెప్పటం లేదు గదా?"

ఈ అనుమానం రావడంతో హేండ్ బాగ్‌లో నుండి ఓ అయిదు రూపాయల నోటు తీసి చేతిలో పట్టుకుని ఆ కుర్రాడికి కనబడేలా పట్టుకుని అడిగింది

"ఇప్పుడు చెప్పు వినాయకం ఎక్కడ?"

ఈ సారి కుర్రాడి కళ్ళు చురుగ్గా ఆశగా అయ్యాయి "ఏమో తెలీదు " అంటూ ఒక్క ఉదుటన ఆమె చేతిలోని ఆ అయిదు రూపాయల నోటు లాక్కుని వేగంగా పారిపొయ్యాడు అక్కడ నుండి

ఒక్కసారి గల్లంతుగా అరుస్తూ చప్పట్లు కొట్టసాగారు మిగతా పిల్లలంతా

హారి పిడుగా తెల్లబోయింది కార్తి

తరువాత వేగంగా ఆలోచించసాగిందామె వెంటనే ఓ నిర్ణయానికి వచ్చింది.

వినాయకం వూళ్ళోకి వచ్చి వున్నాడని రమేష్ హత్యని చూసిన తాలూకు షాక్ నుండి ఇంకా తేరుకోని ఆతను భయపడిపోయి వూళ్ళోనే ఎక్కడో దాక్కుని వున్నాడని అర్థం చేసుకుందామె ఒక నిర్ణయానికి వచ్చిన కార్తి దూరంగా ఆడుకుంటున్న పిల్లల వైపు చూసింది

ఆమె విషయం మర్చిపోయినట్టు పట్టించుకోకుండా మళ్ళీ తమ ఆటల్లో లీనమయిపోయి వున్నారు కానీ, ఆ ఇంటికి పాతిక గజాల దూరంలో వున్న ఓ వేపచెట్టు చాటున నిలబడి అయిదు రూపాయల నోటుని చూసుకుంటూ మురిసిపోతున్న 'పిడుగు' తననే గమనిస్తున్నాడన్న విషయం కార్తికి తెలీదు

మెల్లగా వినాయకం ఇంటి వైపు నడిచిందామె మట్టి గోడలతో పూరి కప్పుతో ఉన్న చిన్న ఇల్లు అది పాత కాలం నాటి తాటికాయంత తాళం కప్ప వ్రేలాడుతోంది తలుపుకి అటూ ఇటూ చూస లావుపాటి పలుకు రాయి ఒక దాన్ని అందుకుని బలంగా రెండు దెబ్బలు వేసింది ఆ తాళం కప్ప మీద పూడి క్రింద పడింది అది మెల్లగా గడియ తీసి లోపలికి జొరబడింది కార్తి

ఈ దృశ్యాన్ని వేప చెట్టు చాటు నుండి గుడ్లగూబ లాంటి కళ్ళతో గమనిస్తున్న పిడుగు ఒక్క ఉదుటన దౌడు తీశాడు ఎక్కడికో.

వినాయకం ఇంట్లో అడుగు పెట్టిన కార్తి తలుపు మూసి గడియ పెట్టుకుంది తరువాత తన హేండ్ బేగ్‌లో నుండి పెన్ తీసింది దాని వెనక భాగంలో అమర్చబడి వుంది వెరీ పవర్ ఫుల్ మినీ టార్చి లైట్ అది ఆమెకి జపాన్ నుండి అంకుల్ చైతన్య తెప్పించి ఇచ్చారు దాని వెలుగులో ఆమె ఆ ఇంటిని గాలించసాగింది

ఆమె పెద్దగా శ్రమ పడనక్కరలేకపోయింది ఆ ఇంట్లో ఓ మూల మూలిగెత్తున దుమ్ము పేరుకుపోయిన ఓ బల్ల మీద వున్న పాత ట్రంకు పెట్టె మీద కనిపించింది ఎర్రగా నిగనిగలాడుతున్న ఆ సూట్‌కేస్ దాన్ని చూడగానే కార్తి కళ్ళు నక్షత్రాల్లా మెరిసాయి గబగబ వెళ్ళి దాన్ని అందుకుందామె

ఆమెకి అర్థమైంది వినాయకం ఆ కంగారులో తన సూట్‌కేస్ మారిన విషయం కూడా గ్రహించనే లేదన్న మాట? ఎప్పటి లాగే లాక్ చెయ్యబడి నీట్‌గా వుంది సూట్‌కేస్

ఉత్సాహంగా వినాయకం తాలూకూ పాత సూట్‌కేస్‌ని బల్ల మీద వుంచి వెనుతిరగబోయింది కార్తి

సరిగ్గా అదే సమయంలో బయట ఏదో వెహికల్ వచ్చి ఆగిన చప్పుడైంది ఉల్కి పడి ఆగిపోయింది కార్తి

గుడ్ గాడ్! వచ్చేశారు ఆ రాక్షసులు? ఇంత ఫాస్ట్‌గా ఎలా రాగలిగారు? ఎలా ఇప్పుడు వాళ్ళ బారి నుండి తప్పించుకోవటం?

బొమ్మలా నిలబడి పోయింది కార్తి ఆమె నుదుటి మీద చిరు చెమటలు అలుముకోసాగాయి అదే సమయంలో బైట, ఆడుతున్న పిల్లల్ని పిలిచి అడుగుతున్నాడు సంజయ్.

ఇటు వైపు గాని... వచ్చిన పరికిణీ నల్లటి ఓణీ



దీపికకి బుల్లితెరయేనా గతి?

దేశంలోని టి వి ప్రేక్షకుల హృదయాలలో సీతగా చెరగని ముద్ర వేసుకుంటున్న దీపిక కొన్ని చలన చిత్రాలలో నటిస్తోంది కాని అవి యింతవరకు వెలుగు చూడలేదు అందులో ఒక చిత్రాన్ని మన్‌మోహన్‌దేశాయ్ నిర్మిస్తున్నారట టి వి సీరియల్స్‌లో నటించే అనేక మంది తారల మాదిరిగానే దీపిక ప్రతిభ టి వి కే పరిమితమా అన్న అనుమానాలు చాలామందికి వస్తున్నాయి. అరుణ్‌గోవిల్, దీపికలు నటించిన ఒక శృంగార రసభరిత చిత్రం కూడా వుంది

ధరించిన ఓ అమ్మాయి వచ్చిందా? అని

ఓ కోరస్‌గా పలికాయి కొన్ని జతల కంఠాలు చురుగ్గా కదిలాడు సంజయ్ ఆ సమాధానం వినగానే

ఎక్కడది? ఆతృతగా అడిగాడు

ఓ ఐదేళ్ళ కుర్రాడు ఇచ్చాడు సమాధానం

అక్కాయ్ ఆ ఇంట్లోకి వెళ్ళి తలుపేసుకుందిగా?

అర్థమైపోయింది సంజయ్‌కి వినాయకం ఇంట్లో లేడు చూడగానే తెలిసిపోయిందతనికి ఆ ఇంటి తలుపు లోపల గడియ పెట్టబడిందని వికృతంగా నవ్వాడు సంజయ్

ఆ ఇల్లు ఎవరిదో కార్తి అక్కడికి ఎందుకు వచ్చిందో సూట్‌కేస్‌ని తనతో ఇక్కడికి ఎందుకు తెచ్చిందో ఇవన్నీ ఆలోచించలేదతను పిల్ల నగుప్పిట్లోకి రాబోతోందని అర్థమైపోయింది అతనికి అసలు బీపు భైరు బరస్ట్ అయిపోగానే కార్తి తనకి స్లిప్ ఇచ్చి తప్పించుకు పోతుందనీ భావించాడతను అదృష్టవశాత్తూ ఆ వైపు ఖాళీగా వెళుతున్న ఓ టాక్సీని మాట్లాడుకుని జీపు దగ్గర ఒకడ్ని వుంచి ఇంకో అనుచరుడ్ని తీసుకుని టాక్సీలో మల్లిలూరు చేరుకున్నాడతను తన అదృష్టాన్ని తనే అభినందించుకుంటూ తాపీగా అడుగు లేస్తూ ఆ ఇంటి పంచలోకి చేరుకున్నాడతను తన మనిషితో

జేబులో నుండి సిగరెట్ తీసి తాపీగా వెలిగించుకున్నాడతను బయటి బూట్ల చప్పుడ్ని బట్టి శత్రువులు దగ్గరికి వచ్చేశారని అర్థం చేసుకుంది కార్తి అదే సమయంలో బయట నుండి చిన్నగా అతిచిన్నగా తలుపు తట్టిన చప్పుడైంది ఆ వెంటనే తాపీగా వినిపించిందో కంఠం

బేబీ తలుపు తియ్యి డియర్ అంటూ—

ఉలిక్కి పడింది కార్తి ఆ కంఠంలోని క్రూరత్వాన్ని పసిగట్టేసింది ఆమె

"డోన్ట్ వర్రీ డియర్! మరేం ఖంగారు లేదు నిన్నేం చెయ్యను చాలా తెలివిగలదానివీ ధైర్యం గలదానివీ గదా నువ్వు? నిన్నేం చెయ్యనంటే చెయ్యనమ్మా.. సో, ఒక్కసారి రేప్ మాత్రం చేస్తాను సరదాగా! అంతే! ఏమంటావు?"

ఆ మాట వినగానే జలదరించింది కార్తి శరీరం. మరుక్షణం

ఈడ్చి పెట్టి కాలితో తన్నాడా తలుపుని సంజయ్.

"యూ డెవిల్... తియ్యి తలుపుని. ఎక్కడికి పోతావే నా చేతిలో నుండి తప్పించుకుని....." కసిగా అరిచాడు.

అదిరిపోతున్న గుండెల్ని అదుపులోకి తెచ్చుకుంది కార్తి. అణగారిపోతున్న ధైర్యాన్ని రెట్టింపు చేసుకుంది. వణుకుతున్న శరీరాన్ని తన కంట్రోల్లోకి తెచ్చుకుంటూ చురుగ్గా కదిలి టార్చి వెలుగులో చుట్టూ కలయజూసింది. ఓ మూల కనిపించింది ఆమెకి ఎంతో ఉపయోగపడేది.....

ఆమె చప్పున అటు వైపు నడవబోయింది. అదే సమయంలో భళ్ళున తెరుచుకుంది ఆ ఇంటి తలుపు.

వికృతంగా నవ్వుతూ అడుగుపెట్టాడు సంజయ్ లోపలికి . "ఎక్కడికి పోతావే బుల్ బుల్ " అంటూ

* * * *

తన చాప్టర్ క్లోజ్ అయిందనే భావించాడు చైతన్య కొద్ది క్షణాల్లో ఆ వ్యక్తుల చేతుల్లోని గ్రనేడ్స్ బంతుల్లా ఎగురుకుంటూ వచ్చి తననీ తన ఇంటినీ నేలమట్టం చేసేది ఖాయం అనే నిర్ణయానికి వచ్చిన చైతన్య .

తమ చేతుల్లోని గ్రనేడ్స్‌ని విసరడానికి సిద్ధం అయి రెండు చేతులూ ఎత్తి కసిగా చూస్తున్న రాక్షసుల్లాంటి ఆ ఇద్దరూ ఆగంతకులూ....

వ్యూహం వని సంఘటన జరిగిపోయింది వింతగా ఎక్కడి నుండి దూసుకొచ్చిందో నల్లగా మృత్యువులా భయంకరంగా వున్న అల్సేషియన్ డాగ్ ఒకటి ఆ ఇద్దరు ఆగంతకుల మీదకి వచ్చి పడింది రావటం రావటం ఒకడి పిక్కని కరచి పట్టుకుంది కెవ్వు. మంటూ చేతిని దించేశాడు వాడు

జల్లున పొంగి, వాడి పిక్కలో నుండి రక్తం. అనుకోని ఈ హఠాత్సంఘటనకి బిత్తరపొయ్యాడు రెండోవాడు. ఆ ఇద్దరూ తెప్పరిల్లేలోగా.... ఈ సారి ఎగిరి రెండో వాడి తొడని నోట కరచుకుంది అది. వాడి తొడలోకి దిగిపొయ్యాయి రాక్షసిలాంటి దాని కోరలు. భయంకరంగా అరిచాడు వాడు. ఈ సారి ఎగిరి ఒకడి జబ్బలోకి మరొకడి పొట్టలోకి దించిందా శునకరాజం తన కోరల్ని. వచ్చిన పనిని మర్చిపొయ్యారు వారు. వారి చేతుల్లోని గ్రనేడ్స్ క్రిందకి జారి పొయ్యాయి. బాధతో విలవిల్లాడి పోతూ గంతులెయ్యసాగారు.

లోపల్నుండి ఈ దృశ్యాన్ని చూస్తున్న చైతన్య ఆశ్చర్యంతో ప్రూన్పడ పోయాడు. మరుక్షణం అతడిలో చలనం వచ్చింది. అనుకోకుండా అంది వచ్చిన సదవకాశాన్ని వదులుకునే మూర్ఖుడు కాడతను. రివ్వున దూసుకొచ్చాడతను బయటికి. రావడంతోనే రివాల్వర్ బట్‌తో ఫెడ ఫెడ మంటూ మార్చి మార్చి కొట్టేశాడు ఆ ఇద్దరి తలల మీద. మరింత ఉత్సాహంతో అతనికి మరింతగా సహకరించిందా అల్సేషియన్ డాగ్.

చైతన్యని గమనించి అతనికి ఎదురు తిరిగే అవకాశం సైతం లేకుండానే నేలకి జారి పోయారు ఆ ఇద్దరు ఆగంతకులు. ఒకరి తరువాత ఒకర్నిగా జరున ఈడ్చుకు వచ్చి లోపల వడేశాడు చైతన్య. నిశ్శబ్దంగా జరిగిపోయిన ఈ సంఘటనని గుర్తించిన వారు గానీ. చూసిన వారు గాని లేరు..... ఒకే ఒక్క వ్యక్తి తప్ప.

వారి చేతిలో నుండి జారిపోయిన గ్రనేడ్స్ జాగ్రత్త చేశాడు చైతన్య. ఆ తరువాత ఆ ఇద్దరి శరీరం మీది దుస్తుల్ని విడదియ్యసాగాడు. కిచెన్‌లో నుండి ఎందుకో బయటికి వచ్చిన నాయర్ ఈ దృశ్యాన్ని చూసి తెల్లబోయి అలా నిలబడి పొయ్యాడు.

కానీ. నాయర్ చాలా తెలివైన వాడు. అతను చైతన్య వ్యక్తిగత విషయాల్లో ఎప్పుడూ తల దూర్చడు. యజమాని పట్ల గొప్ప గౌరవం, భక్తి విశ్వాసాలూ వున్నాయి అతనికి. ఈ దృశ్యాన్ని చూసి ఏమీ ఎరగనట్టే కామ్‌గా కిచెన్‌లోకి వెళ్ళిపొయ్యాడు.

చైతన్య ఆ ఆగంతకుల శరీరం మీది అండర్ వేర్స్

క్రీడారంగం క్విజ్-(5)

(1) భారతీయ టెస్ట్ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు ఎవరిది? ఎంత?

(2) వన్ డే క్రికెట్ హ్యాట్రిక్ లభించిన వారెవరు?

(3) అర్జున్ అవార్డు ఎప్పుడు ప్రారంభించారు?

(4) మొట్ట మొదటి "యూరోపియన్ ఫుట్ బాలర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు ఎవరికి లభించింది?

(5) జి. ఆర్. విశ్వనాథ్, దీపక్ శోధన్, అజారుద్దీన్. ఈ ముగ్గురు భారతీయ టెస్ట్ క్రికెటర్లకి గల పోలిక (కామన్) ఏమిటి?

(6) టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న ఫీల్డర్ ఎవరు? (వికెట్ కీపర్ కాకుండా)

(7) ఆస్ట్రేలియా తరఫున వన్ డే క్రికెట్ ఆడుతున్న కవలలు ఎవరు?

(8) ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ స్త్రీల, పురుషుల సింగిల్స్ విభాగంలో గెలిచిన అతి పిన్న వయస్కులెవరు?

(9) వన్‌డే క్రికెట్‌లో 'హాండిల్డ్ ది బాల్' అవుటయిన భారతీయ క్రికెటర్ ఎవరు?

(10) వన్‌డే క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన భారతీయ బ్యాట్స్‌మన్ ఎవరు?

(జవాబులు ఈ సంచికలో నే....) —జై

మనం పాడితే ఎంత మంది వింటారు?

వినడమే కాదు, డబ్బులు చెల్లించి ఎంత మంది వింటారు? అలా అతి ఎక్కువ మంది డబ్బులు చెల్లించి వినే వాళ్ళను ఆకర్షించిన గాయకుడు ఫ్రాంక్ సినాత్రా. బ్రెజిల్‌లోని రియోది జెనీరోలో మరకనా స్టేడియంలో 1980 జనవరి 26 న ఆయన పాడుతుంటే 1,75,000 మంది టిక్కెట్లు కొనుక్కుని మరీ విన్నారు. అప్పటికి సినాత్రా వయసు 65 సంవత్సరాలు! టెక్సాస్‌లోని హూస్టన్‌లో 1986 ఏప్రిల్ 5న జీన్ మైకేల్ జార్ పాడుతుంటే 13 లక్షల మంది విన్నారు కాని ఆ కార్యక్రమం ఉచిత కార్యక్రమమేనట!

తప్ప మొత్తం దుస్తులు విడదీశాడు ఫ్రిజ్‌లో నుండి చల్లని నీళ్ళు తెచ్చి ఆ ఇద్దరి మొహాల మీద చిలకరించాడు మెల్లగా కదిలారు ఆ ఇద్దరూ

హఠాత్తుగా గుర్తు వచ్చింది చైతన్యకి ఇంతకీ ఆ ఆల్సేషియన్ డాగ్ ఎక్కడిది? ఎవరిది అది? అదృష్ట దేవతలా తనని ఆదుకున్న ఆ కుక్క ఎక్కడ?

చప్పున లేచి బయటికి వచ్చాడతను. అతనికి ఆ కుక్క ఎక్కడా కనబడలేదు ఆశ్చర్యపొయ్యాడు చైతన్య అదే సమయంలో ఎక్కడి నుండో గిరికీలు తిరుగుతూ వచ్చిపడింది అతని పాదాల ముందు ఓ బాల్ పాయింట్ పెన్. చటుక్కున తల తిప్పి చుట్టూ చూశాడతను ఆ చుట్టుప్రక్కల అతని కెవరూ కనిపించలేదు ఒంగి ఆ పెన్‌ని అందుకున్నాడతను దాని కాప్ దగ్గర దూర్చి వుంది మడత పెట్టబడిన ఓ చీటీ చిన్నది విప్పి చూశాడతను

కంగ్రాట్స్ మిస్టర్ చైతన్యా ప్రాణాపాయంలో నుండి బయట పడ్డారు కుక్కని గురించి ఆలోచించడం మాని లోపలికి వెళ్ళి ఆ దుర్మార్గుల్ని గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించండి విష్ యూ ఆల్ ది బెస్ట్

చదివి ఆశ్చర్యపొయ్యాడతను అతనికి అర్థమైంది ఎవరో ఉద్దేశ్యపూర్వకంగా కుక్కని పంపి తనని ఆపదలో నుండి రక్షించారు ఎవరు?

హఠాత్తుగా గుర్తు వచ్చిందతనికి రెండు నిముషాల క్రితం ముంచుకు రాబోతున్న ప్రమాదాన్ని గురించి తనని హెచ్చరించిన స్త్రీ కంఠాన్ని గురించి ఎవరామె? ఇప్పుడు తనని ఆదుకున్నది సైతం ఆమేనా? ఎవరామె?

తనని ఆదుకున్న ఆ వ్యక్తి స్త్రీ అన్న ఆలోచన రావటంతో కుతూహలంగా అనిపించింది చైతన్యకి అంతలోనే లోపలున్న శత్రువుల విషయం గుర్తుకు తెచ్చుకుని లోపలికి నడిచాడతను. అతని ఇంటికి ఎదుటి వరుసలో ఎడమ వైపున వున్న మేడ మీది గదిలోని కిటికీలో నుండి

అతని మొహంలో మారే భావాల్ని గ్రహిస్తున్న ఆమె నవ్వుకుంటూ మెప్పుదలగా తన ప్రక్క నున్న ఆల్సేషియన్ డాగ్ వీపు తడిమింది ఆప్యాయంగా

ఆ ఇద్దరు వ్యక్తులు తెలివిలోకి రావడం గుర్తించి. వారి ప్రక్కగా స్టూల్ లాక్కుని కూర్చున్నాడు చైతన్య

"హల్లో ఫ్రెండ్స్.. హౌ ఆర్ యూ?" పలకరించాడతను వార్ని తాపీగా వారి మొహాలు తమ పరిస్థితిని గుర్తించి పాలిపొయ్యాయి తెల్లగా! భయంతో!

ఏంటి మన అడ్రస్?"

పలకలేదు ఆ ఇద్దరూ చూపుల్ని తిప్పుకుని ఎటో చూడసాగారు

'నోరు విప్పకపోతే, కేరాఫ్ యమపురి అయిపోగలదు బీ కేర్‌ఫుల్ " కఠినంగా అన్నాడు చైతన్య

అప్పటికీ పలకలేదు ఆ ఇద్దరూ హఠాత్తుగా ఎడమ చేతిని మడచి మోచేత్తో ఒకడి నోటి మీద పొడిచాడు చైతన్య

కెవ్వుమన్నాడు వాడు అదే వూపుతో రెండోవాడి పొట్టలో పొడిచాడు వికృతంగా అరిచాడు వాడు

"కమాన్ ఫ్రెండ్స్ . చెప్పండి నోరు విప్పకపోతే లాభం లేదు" హెచ్చరించాడు అతను

అప్పటికీ నోరు విప్పలేదు వాళ్ళు అప్పుడు ప్రారంభమయింది వారికి భయంకరమైన టార్చర్ ఐదు నిముషాల తరువాత నోరు విప్పారు ఆ ఇద్దరూ

చైతన్య పెదవులు బిగించి ముందుకి వంగాడు! వినసాగాడు!

(ఇంకా ఉంది)

ఇం "వేమన" పద్యాలు — సుఖమైన ఆలోచన

సతుల గోరనేల సుతుల బడయనేల
వెతలు పడుట యెల్ల వెర్రితనము
నేలనున్న రాయి నెత్తికెత్తినయట్లు
విశ్వదాభిరామ వినురవేమ





పెద్ద కథ

పార్వతీ కళ్యాణం

చిత్రపు హనుమంతరావ్

(గత సంచిక తరువాయి)

మేనమామ కూతురికి సంబంధం కుదర్చడానికి మీనాక్షి చేస్తున్న హడావుడి శ్రీపతిగారు గమనిస్తూనే ఉన్నారు. రామచంద్రమూర్తి పార్వతి పెళ్ళి చెయ్యకుండా సుధకి పెళ్ళి చెయ్యడమే నచ్చలేదు. రామచంద్రమూర్తి మీద ఆయనకు కోపం రాను రాను ఎక్కువైంది. నోరు మూసుకుని ఎంతసేపని ఉండగలరు?

"రావుడూ పిల్ల పెళ్ళి చేస్తున్నావు సంతోషమే.... ఇంట్లో ముప్పయ్యేళ్ళొస్తున్న చెల్లెలు పెళ్ళికుందన్న విషయం గుర్తుందా? పందొమ్మిదేళ్ళ కూతురి పెళ్ళికి తొందరొచ్చిందా? చెల్లెలుకి పెళ్ళి చెయ్యాలన్న జ్ఞానం లేకపోయిందా?"

రామచంద్రమూర్తి తల దించుకున్నాడు. భర్తకి వకాల్తా పుచ్చుకుంటూ మీనాక్షి అంది:

మావయ్యగారూ... పార్వతి పెళ్ళి విషయంలో మా ప్రయత్నలోపం లేదు. సంబంధాలు చూస్తూనే ఉన్నాం... ఏదీ కుదరడం లేదు... దానికింకా కల్యాణ ఘడియ రాలేదు. ఎన్ని సంబంధాలు చూసినా ఏం లాభం..."

శ్రీపతి గారి కోపం తారస్థాయికి చేరింది.

"అవును తల్లీ.... మీరు పార్వతి పెళ్ళి కోసం తెగ ఆదుర్దాపడి పోతున్నారు... సంబంధాలు తెగ చూస్తున్నారు. అయినా కుదరడం లేదు. అయినా నాకు తెలీక అడుగుతాను... పార్వతికి ఏం తక్కువ? చదువు సంధ్యలా? గుణగణాలా? రూపు రేఖలా... పైగా బ్యాంకిలో ఉద్యోగం చేస్తోంది.. దాని పెళ్ళి పదేళ్ళ క్రితమే జరగాల్సింది... పదేళ్ళుగా ఏ సంబంధమూ కుదర లేదంటావు.... మీ మావయ్య కూతురి పెళ్ళి కోసం నువ్వు పడుతున్న తాపత్రయం చూస్తూనే ఉన్నాను. ఆడబడుచుకి పెళ్ళి కావడం నీ కిష్టం లేదు... దానికి పెళ్ళయిపోతే నీకు ఇంటి చాకిరీ చేసే మనిషుండదు... దాని సంపాదనా మీకు దక్కదు... పదేళ్ళుగా దానికి మీరు చూసిన సంబంధాలెన్ని? అది మీ దగ్గరున్నంత కాలమూ దానికి కల్యాణ ఘడియ రాదు... మీనాక్షీ నువ్వు తెలివైన దానివే... నన్ను బుకాయిద్దామని చూడకు...."

మీనాక్షి విసవిసా నడుస్తూ వెళ్ళి పోయింది. శ్రీపతిగారు తిరిగి అన్నారు...

రావుడూ... మీ అమ్మ నిన్ను చూసుకుని మురిసిపోయేదిరా... నువ్వేదో వంశాన్ని ఉద్ధరిస్తావనుకుంది. పార్వతికి మంచి సంబంధం చూసి పెళ్ళి చేస్తావనుకుంది. నువ్వు ప్రయోజకుడివే... కాదనను... ఓ కొడుకుని "మెడిసిన్", ఓ కొడుకుని "ఇంజనీరింగ్" చదివిస్తున్నావు... కూతురికి ఓ "ఇంజనీరు"ని తెస్తున్నావు.... ఇల్లు కట్టు కున్నావు... ఇదంతా నీ ప్రయోజకత్వమే నంటావా? పొలం అమ్మి ఇల్లు కట్టేవు... పదేళ్ళుగా పార్వతి సంపాదించి నీ చేతుల్లో పోస్తోంది... వదినకి ఎంతో చెప్పాను పొలం అమ్మద్దని... వింటేగాదు. "నా కొడుకు రాముడంది... పార్వతి బాధ్యత వాడే తీసుకుంటాడు" అంది. పొలం అమ్మగా వచ్చిన డబ్బుతో ఇల్లు కట్టేవు... ఇంటి మీద అద్దె కూడా వస్తోంది. పార్వతికి పెళ్ళికాకపోతే మీకే లాభం. మీ పంచన పడివుంటుంది. జీతం నీ చేతుల్లో పోస్తుంది. పోనీ వదినిచ్చిన నగలేనా దానికుంచేవా? అదీ మీ ఆవిడకే సింగారించేవా?"

రామచంద్రమూర్తి మాట్లాడలేదు.

'నగలు కూడా దానికి లేకుండా చేశావురా? దాని సంపాదన అనుభవిస్తున్నారు. పొలంలో వాటా ఇవ్వవలసి వస్తుందని మీ అమ్మ వుండగానే దాన్ని అమ్మించేశావు. దాని సంపాదనలో నాలుగోవంతు దాచినా దాని పెళ్ళి ఘనంగా జరిగేది కదరా ! నీ దృష్టిలో అది కేవలం డబ్బులిచ్చే చెట్టు, పని మనిషి. దానికి మనసుండదు, కోరికలుండవు. దానికి పెళ్ళీ పెటాకులూ అవసరం లేదు. మనిషికింత స్వార్థం పనికిరాదురా. మీ అమ్మా నాన్న ఏ లోకంలో వున్నారో కాని నువ్వింత ప్రయోజకుడివైనందుకు మురిసిపోతార్రా. ఆడపిల్ల డబ్బు తినటం, ఉసురు పోసుకోడం మంచిది కాదు.నువ్వు పెళ్ళాం చేతిలో కీలుబొమ్మవి. నీ యింట్లో వున్నంత కాలమూ పార్వతికి పెళ్ళి కాదు. నాకు అన్నయ్య కూతురొకటీ ... నా కూతురొకటీ కాదు. అదీ నా కూతురే అనుకుంటాను నువ్వు చూస్తుండు దానికి మంచి సంబంధం చూసి నేనేపెళ్ళి చేస్తాను.

రామచంద్రమూర్తి వంచిన తల ఎత్తలేదు.

పక్క గదిలో మేనమామతో కబుర్లాడుతున్న మీనాక్షి చెవిన ఆయన మాటలు పడకపోలేదు.

వింటున్నావా మావయ్యా . ఆ ముసలాయన మీఅబ్బాయి మీద ఎలా ఎగిరెగిరి పడుతున్నారో పొలం అమ్మేమంటే ఎందుకు అమ్మేం? అద్దె ఇళ్ళల్లో బాధలు పడిపడి సొంత యిల్లు కట్టుకుందామనేగా? ఇల్లు మా ఒక్కరికోసమే కట్టామా? అందరూ ఉండటానికే కద? పార్వతీ వుంటోంది కద? దానికో గది ప్రత్యేకంగా ఇచ్చేము కద . పెద్దాడికి మెడిసిన్‌లోనూ, చిన్నాడికి ఇంజినీరింగ్‌లోనూ సీట్లు వచ్చాయి. వాళ్ళు పెద్ద చదువులు చదువుతున్నారని ఆయనకెంత అసూయో చూడు. సుధకి ఇంజనీరు భర్త వస్తున్నాడంటే అది దాని అదృష్టం. అది చక్కనిది, ఆఖరికి దానికి మంచి సంబంధం కుదిరిందని కూడా ఏడుపే"

సుందరం గారు మేనకోడల్ని సముదాయిస్తూ అన్నారు.

"ఆ ముసలాయన తీరుతెన్నులు చూస్తూనే వున్నానే మీనా. కొంతమంది అంతే. ఎవరేనా పచ్చగా వుంటే చూడలేరు. అలాంటి వాళ్ళ మాటలు పట్టించుకోకూడదు. పెళ్ళి దగ్గర పడింది. అనవసరంగా మనసు పాడుచేసుకోకు. నువ్వసలే అర్భకురాలివి"

మీనాక్షికి పినమామగారి మాటలవల్ల అత్తగారి రవ్వల దుద్దులు, చంద్రహారాలూ, కాసుల పేరూ మళ్ళీ గుర్తుకొచ్చాయి. అసలు కూతురి పెళ్ళి కుదిరినప్పటినుండీ బ్యాంకి 'లాకరు'లోంచి అవి తెమ్మని భర్తని పోరుతూనే వుంది. రామచంద్రమూర్తి "ఇదిగో అదిగో" అంటూ వాయిదాలు వేస్తూ వచ్చాడు. మీనాక్షికి తన నగలకంటే వాటిమీద మోజెక్కువ. అవి హస్తగతం చేసుకోవాలన్న కోరిక బలంగా వుంది. రేపొద్దున్న పెళ్ళిలో అవికూడా అలంకరించుకొని తిరిగితే మరింత ఘనంగా ఉంటుంది. తగిన సమయం చూసి రామచంద్రమూర్తితో అంది.

'మన వియ్యాల వారు బాగా ఉన్నవాళ్ళు వియ్యపురాలి వంటినిండా నగలేనట. ఈ నగలతో ఆవిడ ముందు తీసికట్టుగా కనిపిస్తాను...'

'లాకరు'లోంచి ఆ నగలు పట్రండి

రామచంద్రమూర్తి అమాయకంగా అన్నాడు

'ఏ నగలు మీనా?'

'లాకరులో నగల సంగతి మర్చిపోయారా ఏమిటి?'

'నీ నగలన్నీ ఇంట్లోనే వున్నాయిగదా'

'ఖర్మ... మీరుత్త మతిమరుపు మనిషి. బ్యాంకిలో వున్న నగలండీ. నా నగల విషయం కాదు బ్యాంకులో నగలు పెట్టిన విషయమే మర్చిపోయారా ఏమిటి? కనీసం ఆ 'లాకరు' అద్దేనా కడుతున్నారా? వాళ్ళు వేలంపాట వేసేశారా ఏమిటి?'

'అసలు నగలు వుంటే కద. వాళ్ళు వేలంపాట వేయటానికి... బ్యాంకిలో ఏ నగలూ లేవు...'

మీనాక్షి నిర్ఘాంతపోయింది.

'అత్తయ్యగారి దుద్దులు, చంద్రహారాలు, కాసులపేరూ, ఏమైనట్లు?'

'ఏ నగలూ లేవు'

అయ్యో అయ్యో ఆ నగలూ అమ్మేశారా'

రవ్వలదుద్దులే యాభైవేలకి తక్కువుండవు కాసుల పేరు నల్లభై కాసులు, చంద్రహారాలు ముప్ఫయ్యి కాసులు. '

'ఓ వాటి సంగతా నువ్వు అడుగుతున్నది అవి ఎప్పుడో 'కృష్ణార్పణం' అయిపోయాయి అయినా అవి పార్వతి నగలు కద వాటి విషయం పార్వతే ఎప్పుడూ అడగలేదు వాటి విషయం నీకెందుకు? కత్తికి లేని దురద పెండలానికెందుకు?'

మీనాక్షి చాలాసేపు బుడిబుడి దీర్ఘాలు తీస్తూనే వుంది

* * *

మరునాడే పెళ్ళి మగపెళ్ళి వారు తరలివచ్చేరు 'కమ్యూనిటీ' హాల్లో మేడమీద గదులు వాళ్ళకి విడిది కింద ఇచ్చేరు కింద గదుల్లో ఆడ పెళ్ళివారు సర్దుకున్నారు ఇల్లు కూడా దగ్గరే కావడంతో కొంత మంది అక్కడ సర్దుకున్నారు 'కమ్యూనిటీ' హాలు పెళ్ళి జనంతో కళకళ్ళాడింది పార్వతి చురుగ్గా ఇంటికీ కమ్యూనిటీ హాలుకీ తిరుగుతోంది. మగపెళ్ళివారి అవసరాలు కనుక్కుంటోంది వాళ్ళు అడిగినవాటికి సౌమ్యంగా సమాధానాలు చెబుతోంది ముఖంలో చిరునవ్వు మాయటంలేదు రామచంద్రమూర్తి పరంజ్యోతి గారికి చెల్లెల్ని పరిచయం చేశాడు అంతవరకూ మూర్తికి ఓ చెల్లెలుందనే ఆయనకు తెలీదు

పరంజ్యోతి గారు పార్వతి కదలికల్ని గమనిస్తూనే ఉన్నారు సన్నగా, పొడుగ్గా, నాజూగ్గా, జాజి మొగ్గలా ఉంది బంగారు నగలేమీ వంటిమీద లేవు చేతికొక వాచి మాత్రం ఉంది కట్టుకున్నది కూడా సాదా పోలిస్టరు చీరే అయితేనేం లక్ష్మీదేవిలా కళకళ్ళాడుతోంది ముఖంలో చిరునవ్వు. విశాలమైన కళ్ళల్లో కాంతి తగ్గటం లేదు ఆమె మాటల్లో మంచీ మర్యాదా ఎవ్వరినైనా ముగ్ధుల్ని చేస్తాయి పార్వతికింకా పెళ్ళి కాలేదని తెల్సింది బ్యాంకిలో ఉద్యోగం చేస్తోందని తెలిసింది పార్వతికింకా పెళ్ళెందుకు కాలేదు? ఆ పిల్లకి పెళ్ళిపట్ల విముఖత వుందా?కాకపోతే అన్నా వదినల అశ్రద్ధ కారణమా? చెల్లెలు పెళ్ళికుండగా పంధొమ్మిదేళ్ల కూతురికి పెళ్ళి చేస్తున్న మూర్తి ఎలాంటి వాడు?స్వార్థపరుడా?ఆడపిల్లకి ఎన్ని వున్నా తల్లి తండ్రుల లోటు తీర్చేది కాదు తోడబుట్టిన వాళ్ళు కూడాపెళ్ళి విషయం పట్టించుకోరు!

రామచంద్రమూర్తి ప్రతీదానికీ చెల్లెల్ని సంప్రదిస్తున్నాడు పెళ్ళి వారిలో కొందరికి "పార్వతిగారు' మరి కొందరికి "పార్వతి". మగపెళ్ళి వారికి ఏవిధమైన అసంతృప్తి లేకుండా పెళ్ళి జరిగింది సుధ పరంజ్యోతిగారి కోడలై పోయింది- సురేంద్ర భార్య అయింది మగ పెళ్ళి వారితో సుధా వెళ్ళిపోయింది. ఆ తర్వాత శ్రీపతిగారూ, భార్యా వెళ్ళిపోయేరు సుందరం గారి కుటుంబం మాత్రం మరో నాలుగు రోజులుండి మరీ వెళ్ళేరు.

రామచంద్రమూర్తి ఇల్లు చిన్నబోయింది సుధ హడావుడి పిల్ల ఆ పిల్ల లేని లోటు చెప్ప వచ్చినట్లు కన్పిస్తోంది పార్వతీ, రామచంద్రమూర్తిల సెలవు అయిపోయింది. వాళ్ళిద్దరూ ఆఫీసుల్లో చేరేరు

సుధ పెళ్ళి తర్వాత సుగుణమ్మా మీనాక్షిల మధ్య అంతగా మాటలు లేవు. నీళ్ళు పట్టుకునే టప్పుడు మాత్రం వాళ్ల మధ్య ఒకటో 'రెండో మాటలు దొర్లుతాయి

* * * * * * * *

సుధనీ, సురేంద్రనీ తన ఇంట్లోనే వుండమని రాజశేఖరం ఎంతగానో చెప్పేడు అయినా వాళ్ళు ఇష్టపడ లేదు. వెంగళరావు నగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకున్నారు పార్వతి పని చేసే బ్యాంకి సంజీవరెడ్డినగర్‌లో వుంది. పార్వతి బ్యాంకూ సుధ ఇల్లూ దగ్గర కావడంతో పార్వతీ సుధా ఇంచు మించు రోజూ కల్సుకునే వారు. మధ్యాహ్నం సుధ బ్యాంకికి వచ్చేది తను రాకపోతే పార్వతి వాళ్ళింటికి వెళ్ళేది సుధకి మేనత్త దగ్గరున్న చనువు తల్లి దగ్గర లేదు తల్లి మీద ఉన్నది భయం మేనత్తంటే 'అభిమానం పార్వతికి సుధంటే ఎప్పుడూ ముద్దే సుధని కన్నది మీనాక్షే అయినా పెంచింది పార్వతే తనకేం కావాల్సినా సుధ మేనత్తనే అడుగుతుంది ఉద్యోగంలో చేరేక సుధ కోరింది పార్వతి ఎప్పుడూ కాదన లేదు

ఆ రోజు మధ్యాహ్నం సుధ రాలేదు బ్యాంకిలో పని ఒత్తిడి వల్ల పార్వతికి వీలుపడ లేదు ఆ సాయంత్రం పార్వతి సుధ ఇంటికి వెళ్ళింది ఆమె వెళ్ళిన కొద్ది సేపటికి సురేంద్ర వచ్చేడు కాఫీ ఫలహారాలయ్యేక లోకాభిరామాయణంలో పడ్డారు ఇల్లు చేరేసరికి రాత్రి ఎనిమిదైంది పార్వతి భయపడుతూనే ఇంట్లోకి అడుగు పెట్టింది మీనాక్షి కళ్ళెర్రజేసి చూసింది

"మహారాణీ వారి తిప్పట్లయ్యేయా?"

రామచంద్రమూర్తి నిస్సహాయంగా చెల్లెలి వైపు చూసేడు

"రోజూ మధ్యాహ్నం పూట సుధ బ్యాంకికి వస్తుంది. అది రాకపోతే నేనే వాళ్ళింటికి వెడతాను ' ఇవాళ అది రాలేదు నాకూ వెళ్లడానికి వీలుపడ లేదు అంచేత దాన్ని చూద్దామని వాళ్ళింటికి వెళ్ళేను "



'నేను చెప్పేను కద మీనా అది సుధ ఇంటికి వెళ్ళుంటుందని '

'మీరూరుకోండి అని అతడ్ని ఓ కసురు కసిరి పార్వతితో అంది

ఆ మాట ముందే చెప్పచ్చుకదే పార్వతీ పెళ్ళికాని ఆడపిల్ల టైముకి ఇల్లు చేరకపోతే ఎంత ఆదుర్దాగా వుంటుందో నీకు తెలీదు రెండు గంటల్నుండీ నా బుర్ర పని చెయ్యడం లేదు అది సరే సుధ ఎలా వుంది? అప్పుడే దాన్ని చూసి వారం దాటింది

'సుధకేం వదినా సురేంద్ర ఎంతో మంచివాడు వాళ్ళిద్దరూ హాయిగా ఉన్నారు '

మీనాక్షికి ఎంతో సంతోషమైంది పార్వతి తిరిగి అంది

అసలు వెంటనే వచ్చేద్దా మనుకున్నాను వాళ్ళిద్దరూ రానిచ్చేరు కాదు నీ అల్లుడికి రవ్వ దోశెలు ఇష్టమట ఎలా చెయ్యాలని అడిగింది చెప్పేను అదే చేసింది ఎంత బాగా చేసిందను కున్నావు సురేంద్ర దాన్ని ఎంత మెచ్చుకున్నా డనుకున్నావు మన పిల్లని మనం పొగుడుకో కూడదు కాని సుధ ఎంత పనిమంతురాలై పోయిందను కున్నావు ఇల్లెంత చక్కగా పెట్టుకుందను కున్నావు

మీనాక్షికి పార్వతి మీద కోపం పోయింది

'మంచి పని చేసేవు పార్వతీ నాకా ఇల్లు వదలడానికి కుదరదు నీ ఆఫీసుకి దానిల్లు దగ్గరే కాబట్టి చూసి వస్తూండు ' అయితే దాని ఇంటికి వెళ్ళేటట్లయితే ముందు చెప్పు నీ గురించి నాకే బెంగా ఉండదు

వదినా వంటెంత వరకూ వచ్చింది

నువ్వు రాలేదని బెంగతో కూర్చుండి పోయేను ఇంక వంటెక్కడ చేస్తాను? అసలు కాఫీ కూడా తాగ బుద్ధి కాలేదు

"నేను చేస్తానులే వదినా " అంటూ పార్వతి వంట గదిలోకి వెళ్ళింది

ఆ తర్వాత పార్వతి సుధ ఇంటికి వెళ్ళేటట్లయితే వదినగార్కి ముందుగానే చెప్పేది. పార్వతి రాత్రి పదింటికి ఇల్లు చేరినా మీనాక్షి ఏమి అనేది కాదు' కూతురి గురించి అడిగేది

నాలుగైదు నెలలు గడచి పోయేయి ఓ ఆదివారం సురేంద్రా సుధా రామచంద్రమూర్తి ఇంటికి వచ్చేరు సుధ తండ్రితో అంది

"ఆయన ఆఫీసుకి ఓ ఇరవై రోజులు సెలవు పెట్టేరు నాన్నా మైసూరూ, వూటీ అదీ చూడ్డానికి వెడుతున్నాం '

రామచంద్రమూర్తి, మీనాక్షి ఎంతగానో సంతోషించేరు

నాలుగు ఊళ్ళూ పిల్లా పీచూ బయల్దేరక ముందే చూడాలే సుధా ఆ తర్వాత చూద్దామన్నా వీలుపడదు నేనూ మీ నాన్నా చూడగలిగేమా? ' అంది మీనాక్షి

ఎప్పుడమ్మా మీ ప్రయాణం?" అన్నాడు రామచంద్రమూర్తి

రేపు రాత్రే నాన్నా

నువ్వు వూళ్ళో లేకపోతే నా కసలు తోచదే సుధా ' అంది పార్వతి

ఒక్క ఇరవైరోజులే కద అత్తా అంది సుధ'

సాయంత్రం అయిదున్నరకల్లా ఇల్లు చేరుకుంటోంది పార్వతి వదిననీ, అన్ననీ ఏ సినిమాకేనా వెళ్ళమంటుంది మీనాక్షి మూర్తి రెండు సినిమాలు చూసేరు

నాలుగైదు రోజులు గడచి పోయేయి

సాయంత్రం ఏడు గంటలు దాటినా పార్వతి ఇల్లు చేరలేదు మీనాక్షికి సహనం అసలే తక్కువ రుస రుస లాడింది మరి కాసేపటికి మూర్తి ఇల్లు చేరుకున్నాడు కస్సు బుస్సు లాడుతున్న భార్యని చూసి ఏదో జరిగిందను కున్నాడు

మహారాణీ వారు ఇంకా ఇల్లు చేరలేదు ఎక్కడ తిరుగుతోందో?

'ఏ స్నేహితురాలింటికేనా వెళ్ళిందేమో?'

స్నేహితు రాలింటికే వెడుతోందో మరెక్కడికి వెడుతోందో.... ఈ మధ్య దానికి తెప్పటిక్కువైంది....

"ఆదుర్దా పడ్డ మెందుకు మీనా.... ఏ సినిమాకైనా వెళ్ళిందేమో, అదే వస్తుంది .."

రామచంద్రమూర్తి పైకి అలా అన్నాడే కాని లోపల్లోపల ఆదుర్దా ఆదుర్దాగానే వుంది చెల్లెలికి చెప్పుకోదగ్గ స్నేహం ఎవరితోనూ లేదు సుధ ఇంటికి వెళ్ళిందనుకోడానికి అది వూళ్ళో లేదు మరెందుకు రాలేదు? రోజు రోజుకీ జంట నగరాల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువై పోతున్నాయి ఆడ పిల్లలకి భద్రత లేకుండా పోతోంది దానికి ఏ 'యాక్సిడెంటూ' జరగ లేదు కదా? ఏ ఆపదా వాటిల్ల లేదు కదా? క్షణ క్షణానికీ ఆదుర్దా ఎక్కువవు తోంది చీమ చిటుక్కుమంటే చాలు చెల్లెలు వచ్చిందేమోనని గేటు వైపు చూస్తున్నాడు

ఈ మధ్య తరచుగా ఆలశ్యంగానే వస్తోంది సుధ ఇంటికి వెళ్ళేనంటే నిజమే ననుకునేదాన్ని వెర్రి మొద్దుని అదసలు సుధ ఇంటికే వెడుతోందో మరెక్కడికైనా వెడుతోందో నన్న ఆలోచనే వచ్చింది కాదు

'పార్వతి సుధ ఇంటికి తప్ప మరెక్కడికీ వెళ్ళదు దాని కెవరూ స్నేహితురాళ్ళు లేరు బ్యాంకిలో మరో అమ్మాయి లక్ష్మి మాత్రమే వుంది ఆ పిల్లతో అంతగా చెప్పుకోదగ్గ స్నేహం లేదు రోజూ పేపర్లో చూస్తూనే వున్నాం ఆడ పిల్లల్ని ఎత్తుకు పోతున్నారని పార్వతికి ఏ ఆపదా వాటిల్ల లేదు కదా?

ఆడపిల్లల్ని ఎత్తుకు పోతున్నారు మీ కళ్ళకి మీ చెల్లెలు పిల్లలా కన్పిస్తోందేమో. దానికి ముప్పయ్యేళ్ళొస్తున్నాయి నా అనుమానం దానికి మగ స్నేహితు లున్నారని వాళ్ళతో షికార్లు కొడుతోందని '

నా చెల్లెలు అలాంటిది కాదు దించిన తల ఎత్తదు ఆఫీసులో కూడా పని వుంటేనే కాని మగవాళ్ళతో మాట్లాడదు .

"యదార్థం నిష్ఠూరంగానే ఉంటుంది మీ కళ్ళకి అది అలాగే కన్పిస్తుంది అతి వినయం ధూర్త లక్షణం.. అలాంటి వాళ్ళని నమ్మమని లేదు... వాళ్ళు గ్రంథాలు నడపగల సమర్థులు.... ఎక్కడో పడుకుని పొద్దున్న వస్తుంది. అనవసరంగా మీ రెందుకు నిద్ర పాగొట్టుకోడం.... అదక్కడ ఏ సుఖాలు అనుభవిస్తోందో?...."

రామచంద్రమూర్తి సమాధానం చెప్పలేదు. ఏహ్యతతో భార్యని చూసేడు ఆ రాత్రంతా రామచంద్రమూర్తికి నిద్ర లేదు.

తెల్లవారింది. పార్వతి ఇల్లు చేరలేదు. మీనాక్షి సుగుణమ్మతో అంది:

"పార్వతి ఎం చేసిందో చూసేరా వదినగారూ?"

"ఏం చేసిందమ్మా?"

"రాత్రి ఇంటికి రాలేదు ."

"బస్సులు దొరికుండవు.... ఏ స్నేహితురా లింట్లోనో పడుకుని ఉంటుంది దానికింత ఆదుర్దా ఎందుకమ్మా?"

స్నేహితురాలింట్లోనే అంటారా వదినగారూ. స్నేహితుడింటో కాదంటారా?"

ఉరి పోసుకున్న అప్పచెల్లెళ్ళు చెప్పిన కథ



"ప్రియమైన తోటి పౌరులారా.

మేము ఎందుకు ఆత్మహత్యకు పాల్ప డ్డామో మీకు తెలుసుకోవాలని లేదా? తెలుసుకోవాలని లేకపోతే కనీసం ఊహించలేరా? మాకు చట్టాన్ని కాపాడే తండ్రి, రాక్షసి లాంటి తల్లి వున్నారు. వీరిద్దరూ ఒక కుమార్తెకు పెళ్ళి చేసి చేతులు దులుపుకొని కూర్చున్నారు.

ఈ వివాహంతో తమ బాధ్యతలన్నీ తీరిపోయినట్లు వారు ఊపిరి పీల్చుకున్నారు. మేము విసిగిపోయాం. మా పట్ల నిర్వర్తించవలసిన బాధ్యత ఏదీ లేనట్లు వారు అభిప్రాయపడ్డారు. మమ్మల్ని పట్టించుకోలేదు సరికదా మా కోసం వీసమెత్తు బంగారం కూడా వాళ్ళు కొనలేదు. రోజువారీ ఖర్చులకు సంపాదిస్తే చాలు సరిపోతుందనుకునే వాళ్ళు తిట్టటమే కాకుండా మీరు చస్తే బావుండు అని తరచుగా వాళ్ళు శాపనార్థాలు పెడుతుండే వారు మేము చాలా సార్లు ఆత్మహత్య చేసుకుందా మని ప్రయత్నించాం కాని మాకు ధైర్యం చాల్లేదు అనేక సార్లు దేవుడిని ప్రార్థించిన అనంతరం ఈ లేఖ వ్రాస్తున్నాను నా ఆత్మశాంతి కోసం మీరు తప్పనిసరిగా ప్రార్థించాలి

ఇట్లు,

(అందరి చేత అసహ్యించుకోబడిన)

ఈ లేఖ వ్రాసింది ఎవరో కాదు అందరు యువతుల్లాగే తానూ చదువుకొని విద్యావంతు రాలిని కావాలని, పెండ్లి చేసుకొని ఊహాలోకాల్లో విహరించాలని కలలు గని తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైతన ముగ్గురు తోబుట్టువులతో సహా ఉరి పోసుకొని ఆత్మహత్య చేసుకొన్న 21 సంవత్సరాల వయసులో వున్న ఒక కేరళ యువతి ఆమె పేరు సుమతి'

ఈ అక్కాచెల్లెళ్ళ విషాద గాథ వెనుక ఎంత దారుణమైన వ్యధ దాగి వుందో?!

ఉత్తర కేరళలోని పాల్ఘాట్ జిల్లాలో చిన్నగ్రామం నేతరకోడె అందరిచేతా మంచివాడనిపించుకున్న కానిస్టేబుల్ రామన్, కూలి పని చేసుకొనే భార్య తంగమని– 5 గురు కుమార్తెలు, కొడుకుతో ఆ గ్రామంలోని ఒక పూరిగుడిసెలో కాపురముంటున్నారు

ఐదేళ్ళ క్రితమే పెద్ద కుమార్తె భాగ్యవతి (27)కి నిరుద్యోగి అయిన రామకృష్ణన్ అనే వ్యక్తితో – 11 సవర్ల బంగారం, 4 వేల నగదు యిచ్చి– వివాహం చేశారు అతను తన భార్య నగలన్నిటిని అమ్మి వేసి కిరాణా దుకాణాన్ని ప్రారంభించాడు ఆ దుకాణం నష్టాలతో నడుస్తుండటంతో ముగ్గురు బిడ్డల తల్లి అయిన భాగ్యవతిని, తండ్రి దగర్నుంచి డబ్బులు తీసుకు రమ్మని హింసించే వాడు ఈ సందర్భంగా వారు తరచు తండ్రి యింట్లో ఘర్షణ పడుతుండేవారట కూడా

ఇదంతా చూస్తున్న మిగిలిన తోబుట్టువులు – శాంత (24), సుమతి, కనకం (19), శశికళ (17)లకు రేపు పెళ్ళయిం తర్వాత తమ గతి కూడా యింతే కదా అనే భావన ఏర్పడిపోయింది. పెండ్లి వారి కోర్కెలు పెద్దలు తీర్చలేకపోయిన కారణంగానే రెండో అమ్మాయి శాంత పెండ్లి ఆగిపోయింది.

మగాడై పుట్టడంతో తనకు యిటువంటి అనుభవం ఎదురు కాదని తమ్ముడు మణికాంతన్ (12) తో వాళ్ళు అనేవారట. అనేకసార్లు వారు ఆత్మహత్య చేసుకొనేందుకు ప్లాన్ వేశారని, తమతో పాటు ఆత్మహత్య చేసుకోమని అడిగారని అతను చెప్తున్నాడు.

తగిన కట్నం యిచ్చుకోలేక అవివాహితులుగా మిగిలిపోయి, అందరి చేత వ్రేలెత్తి చూపించుకొనేటువంటి దుస్థితి నుంచి విముక్తి పొందాలంటే ఆత్మహత్య కంటే వేరే మార్గం లేదనిపించింది కాబోలు ఒకానొక రోజున యింట్లో ఎవ్వరూ లేని సమయం చూసుకొని నలుగురు అక్కచెల్లెళ్ళు యింటి కప్పుకు ఉరిపోసుకొని అనంత వాయువుల్లో కలిసిపోయారు

ఆత్మహత్య చెసుకొనే ముందు సుమతిపై లేఖ వ్రాస్తూ, తమ కోసం విచారించ వద్దని, బాగా చదువుకొని గొప్పవాడు కావాలని తమ్ముడిని కోరిందట

తప్పించుకొనేందుకు కూడా వీలులేని విషమ పరిస్థితుల్లో చిక్కుకున్న ఒక యువతి నిరాశ, దిగజారిపోయిన సమాజ విలువలను ఆ లేఖ ప్రతి బింబిస్తోంది అనటానికి సందేహం అవసరమా"

–తిలక్

సుగుణమ్మ మీనాక్షిని ఏవగింపుతో చూసి లోపలికి వెళ్ళిపోయింది రామచంద్రమూర్తి పేపరంతా తిరగేసేడు ఎక్కడా రోడ్డుప్రమాదాలూ, ఆత్మహత్యలూ లేవు పరిచయస్తుల ఇళ్ళకి వెళ్ళేడు పార్వతి ఆచూకీ తెలిసిందికాదు బ్యాంకికి వెళ్ళేడు పదిహేనురోజులు సెలవు పెట్టిందని తెలిసింది

వెంకటలక్ష్మి అంది

"నిన్న పొద్దునే సెలవుపెట్టింది అంత హఠాత్తుగా ఎందుకు పెట్టిందో అర్థంకాలేదు మనిషి మామూలుగాలేదు తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు వుంది హఠాత్తుగా సెలవు శాంక్షన్' చెయ్యడానికి మేనేజరు ఒప్పుకోలేదు ఎన్నడూలేనిది పార్వతి ఎంతో కోపం తెచ్చుకుంది 'పదేళ్ళుగా నేను తీసుకున్న సెలవు నెల కూడా లేదు ఇప్పుడు అత్యవసరమై సెలవు పెట్టేను మీరు కాదన్నా ఆగేదిలేదు హెడ్డాఫీసుకి తెలియపర్చి వెళ్ళిపోతాను నా జీవిత సమస్య పరిష్కరించుకోవాల్సివుంది' అంది తనతో మాట్లాడ్డానికే భయం వేసింది' 'సెలవులో వూరెడతావా? ఈ వూళ్ళోనే వుంటావా?' అంటే 'వెడతాను' అంది ఏ వూరో చెప్పలేదు

రామచంద్రమూర్తి ఆశ్చర్యపోయేడు అర్థాంతరంగా సెలవుపెట్టాల్సిన అవసరమేమొచ్చింది? ఏ వూరు వెళ్ళింది? ఎందుకు వెళ్ళింది? కట్టుబట్టలతో ఎందుకు వెళ్ళాల్సొచ్చింది? భార్య అన్నట్లు ఎవరితోనైనా వెళ్ళిందా? ఎవడైనా మాయచేసి తీసుకపోయేడా? ఏ ఆపదలోనైనా చిక్కుకుందా? రామచంద్రమూర్తికి సమాధానాలు దొరికేయికాదు

భర్తని చూస్తూనే మీనాక్షి అంది

దాని ఆచూకీ ఏమైనా తెలిసిందా?

పదిహేనురోజులు సెలవుపెట్టిందట వెంకటలక్ష్మితో వూరు వెడతానని చెప్పిందట

నేను చెప్పలేదా? అది ఎవడితోనో లేచిపోయివుంటుందని నా చెల్లెలు అలాంటిది కాదు అంటూ చిలకపలుకులు పల్కించేరు

9

పాఠకులకో సవాల్!

టిట్ ఫర్ టాట్

-పతికన్నా పరపతి బెటర్. ఏమంటారు?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్టు వచ్చినట్టుండరాదు... కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం. సంచిక విడుదలైన వారంలో గా పంపాలి. మర్చిపోకండి. –సం.

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేకపోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహం పడక మళ్లీ ప్రయత్నించండి!

"మూడు ముళ్లు, నాలుగక్షింతలూ... ఇంతేగా పెళ్ళంటే?"

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"అప్పుడే ఏమైంది... ముందుంది ముసుళ్ళ పండగ...!!"

–వి. ఎం. రవిచంద్రారెడ్డి (ప్రొద్దుటూరు)

★ రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"నీకేం బాబూ! నీవు మగపిల్లాడికి తండ్రివి... అలాగే అంటావు. ఒక్క ఆడపిల్ల పెళ్ళి చేసేటప్పటికి నా తల ప్రాణం తోకకొచ్చింది"

–గుమ్మళ్ళ విఠల్ (మచిలీపట్నం)

మరికొన్ని వాగ్బాణాలు

"మునిగి పోయేన్ని అప్పులు... నలిగి పోయేంత చాకిరీ... కూడా!"

–కె. ఎన్నార్‌నమ్మి (పెనుగొండ)

"కాకపోతే అయిదు సవర్ల బంగారమూ, అరవైవేల క్యాషూ... అంతే!

–కె. సుబ్బలక్ష్మి (కందుకూరు)

"ఏడడుగులు, ఎనిమిది చోట్ల అప్పుల సంగతో ?!"

–ఎ. వి. ఆర్. ప్రసాద్ (నెల్లూరు)

లక్కీ పేర్లు

పి. శ్రీదేవి (కడప), ఎస్ శ్రీనివాసరావు (ద్రాక్షారామం), ఎస్ వి మహేష్‌బాబు (ప్రొద్దుటూరు), ఆర్. వీరరాఘవులు (సూళ్ళూరుపేట), సి. వి. నరసింహదాసు (విజయనగరం), కె. వి. మధుసూదనరావు (కాకినాడ), పి వి. సుబ్బారావు (పాలకొల్లు), కె. రవికుమార్ (తెనాలి), ఎం. డి. ఖాసిం (చినఓగిరాల), కె వి సుబ్బారావు (బెర్హంపూర్), పి. నాగమణి (విశాఖపట్టణం)

పార్వతీ కళ్యాణం

పోలీసురిపోర్టు యివ్వండి ఎక్కడవున్నా తీసుకొచ్చి పడేస్తారు. కాళ్ళు విరగ్గొట్టి స్టోర్రూములో పడేస్తేసరి ఓ మూల పడివుంటుంది దానికీమధ్య వళ్ళు బలిసిపోయింది ఆఫీసునుండి తిన్నంగా ఇంటికి రావడంలేదు ఎవడితో షికార్లుకొట్టివస్తోందో 'సుధ ఇంటికి వెళ్ళేను వదినా' అంటే నిజమే ననుకున్నాను ఈ భాగోతం చాలాకాలంగానే జరుగుతోంది ఇప్పుడు బరితెగించి ఏకంగా లేచిపోయింది చీ చీ ఇలాంటి వెధవపనులు ఇంటావంటా వున్నాయా? పరువూ, ప్రతిష్ఠా మంటగలిపేసింది. ఇంతకాలమూ పరువుగా బ్రతికేం. ఇప్పుడు ఇది చేసినపనికి తలెత్తుకోలేం "

"మీనా సెలవుపెట్టిందని తెలిసింది ఊరు వెళ్ళిందని తెలిసింది అర్థాంతంగా కట్టుబట్టలతో ఎందుకు వెళ్ళింది? ఎవరితోనూ తనంతట తాను వెళ్ళివుండదు ఎవడైనా మాయచేసి తీసుకువెళ్ళాడేమో?"

అవును పాపం మీ చెల్లెలు పసిపాప ఎవడో చాక్లేట్లిస్తానని మాయచేసి తీసుకుపోయివుంటాడు కాకపోతే పుణ్యక్షేత్రాలు చూడ్డానికి ఏ భారతదేశ 'యాత్రా స్పెషల్'లో ఎక్కివుంటుంది! ఇంత జరిగినా దాన్ని వెనకేసుకురావడానికి సిగ్గులేదా? చింతచచ్చినా పులుపు చావదు మరి "

రామచంద్రమూర్తి నాలుగు మెతుకులు కొరికి ఆఫీసుకి ఆదరాబాదరాగా వెళ్ళిపోయేడు


మీనాక్షి సుగుణమ్మతో అంది.

వదినగారూ.. .. పార్వతి ఆఫీసుకి సెలవుపెట్టిందట! ఊరు వెడుతున్నానని చెప్పిందట! ఎవడితోనో లేచిపోయిందేమో?"

'సుగుణమ్మకి నమ్మశక్యం కాలేదు పార్వతి ఒక్కనాటికీ అలా చెయ్యదు

'నేను నమ్మనమ్మా మీనా! పార్వతి అలాచేసే పిల్లకాదు ఓ పెళ్ళికాని పిల్లమీద అలాంటి అభాండాలు వెయ్యడం చాలా తప్పు. ఎవడితోనో లేచిపోయిందని నీ కెలా తెలుసు? నువ్వు చూసేవా? పోనీ నువ్వన్నట్టు పార్వతి అలా చేసినా తప్పుపట్టను. నువ్వెప్పుడైనా పార్వతిని ప్రేమతో చూసేవా? పంథొమ్మిదేళ్ళ సుధకి పెళ్ళిచేసేవు పదేళ్ళు పెద్దదైన పార్వతి పెళ్ళిగురించి నువ్వెప్పుడైనా ఆలోచించేవా? పార్వతి మాత్రం ఆడపిల్లకాదా? పెళ్ళిచేసుకోవాలని దానికిమాత్రం వుండదా? దానికి మాత్రం సంసారం ఏర్పడాలని వుండదా? మీరు దానికి పెళ్ళిచెయ్యరు జీవితాంతమూ మీకు వూడిగం చెయ్యాల్సిందేకద? తప్పులెన్నేముందు మన తప్పుల్ని తెలుసుకోవడం మంచిది' మీనాక్షి మాట్లాడకుండా ఇంట్లోకి వెళ్ళిపోయింది

(ఇంకావుంది)



ప్రియునితో అంది రాధ.

"రవి నాహృదయాన్ని నీకర్పించాను'

'మరి శరీరాన్ని, ?" కోపంగా అడిగాడు రవి

* * *

'నాన్నా ఈరోజు మా స్కూలు పోటీలలో నాకు రెండు బహుమతులు వచ్చాయి"

"దేనికోయ్ !"

'ఒకటి జ్ఞాపకశక్తికి రెండోదేమో అది అది అదేదో గుర్తుకు రావడం లేదు !"

* * *



అప్పారావు 'మన గుర్నాధంగాడి ముఖం ఎప్పుడూ అలా మాడిపోయినట్లుంటుందేమిటీ' అని అడిగాడు సుబ్బారావుని

సుబ్బారావు 'అతను ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌లో పనిచేస్తాడులే !

– కె వి మధుసూధనరావు

* * *

రాణి · "ఇలా మనం ఎంతవరకూ ప్రేమించుకుందాం రాజా ?"

రాజు 'నాకు మా అత్తయ్య కూతురితో పెళ్లయ్యేవరకు !"

– కె. నటరాజ్

* * *

మీరెందుకు పెళ్లి చేసుకోవాలనుకుంటున్నారు? అంటూ సినీ నటి పద్మను ప్రశ్నించాడు విలేఖరి

పిల్లలిద్దరూ పెద్దవాళ్లవుతున్నారు డాడీ ఏడి? అని అడిగితే నేనేం చెప్పాలి " అంటూ నాలిక్కరుచుకుంది సినీనటి పద్మ

– సిహెచ్ సత్యనారాయణ

"మీరు తీస్తున్న 'అమ్మాయి లేచిపోయింది' చిత్రం ఎంతవరకు వచ్చింది?" అడిగాడు విలేఖరి నిర్మాతని

'ఏం చెప్పను చిత్రం షూటింగ్ తీస్తుండగానే హీరో హీరోయిన్లు మా కన్నుగప్పి లేచిపోయారెటో !" అన్నాడు దిగులుగా ఆ నిర్మాత.

–ఎల్. పి. చంద్ర




* * *

ఆ సుందరంగాడు ఎప్పుడూ అలా నోరు తెరుచుకొని పడుకుంటాడెందుకు?"

వాడికి మహాబద్ధకంతే ఆవులించాక మళ్లీ నోరు ముయ్యకుండానే పడుకుంటాడు"


* * *



టి వి ఎత్తుకెళ్లినవాడివి మళ్లీ ఆదే షాపులో దొంగతనానికి రావడానికి కారణం?' అడిగాడు లాయర్

క్రితంసారి వచ్చినప్పుడు యాంటినా" మర్చిపోయానండి వినయంగా జవాబిచ్చాడు దొంగ

– పొలాన రమేష్‌బాబు



భార్యతో విసుగ్గా అన్నాడు భర్త

"నిన్ను పెళ్లి చేసుకోడానికి ఎంతోమంది వచ్చారని అస్తమానం చెబుతావ్‌గా వారిలో ఏ చవటనో చూసి పెళ్లి చేసుకోలేకపోయావా? నన్ను ఎందుకు చేసుకున్నావ్?'

'నేను చేసింది అదేకదా!"

* * *



టీచర్ అడిగాడు పిల్లలను

పరీక్షలు దగ్గరకు వస్తున్నాయిగా మీకు తెలియనివి ఏవైనా వుంటే అడగండి'

శెలవులు ఎప్పటినుండి సార్ !

– కె వి మదుసూదనరావు

* * *

'మీరు సినీ నటి కాకుండావుంటే ఏమయ్యుండేవారు?" విలేఖరడిగాడు

'వ్యభిచారిణి అయ్యుండేదాన్ని' అని నాలిక్కరుచుకుందా కొత్త నటి

* * *

నువ్వు లెక్కలు ఎప్పుడూ తప్పు చేస్తావెందుకు?" మాస్టారడిగారు

"ఇంట్లో సామానులు తెచ్చేప్పుడు తప్పుడు లెక్కలు చెప్పడం అలవాటు కదా సార్ !" అంటూ నసిగాడు రాజు

– కె. నటరాజ్

సీరియల్

మైథిలి

కుందుర్తి ఇందిరా దేవి



(గత సంచిక తరువాయి)

"అమ్మగారు పూలండీ

పుస్తకం చదువుకుంటున్న మైథిలి అలాగే బైటికి వచ్చింది గుమ్మంలో పధ్నాలుగు, పదిహేను సంవత్సరాల అబ్బాయి నిలబడి ఉన్నాడు చేతికి తగిలించుకున్న వెదురు బుట్టలో కనకాంబరాలు, కాగడా మల్లెలు, మరువం కలిపి కట్టిన పూలదండలున్నాయి

మేం ఎలవటేడు బాబూ అంది

ఆ ఎల్లాటు నవ్వుతూ ఆ అయ్యగారెవరో కిళ్ళీ షాపు దగ్గర ఉన్నారమ్మా డబ్బులు కూడా యిచ్చి ఈ యిల్లు చూపించారు ఇందమ్మా పూలు ఈ చిటీ కూడా యిమ్మన్నారమ్మా' అంటూ యిచ్చాడు

మైథిలిలో స్పందన కలిగింది పూలు తీసుకుని జడలో పెట్టుకుంటూ చిటీ ఏదీ అంది

ఆ ఎల్లాడిచ్చిన చీటీ తీసింది

వివరాలు అడక్కు సినిమాకు వెళ్ళాలని ఉంది ఇష్టం లేకపోతే మీ యింటి దగ్గరున్న గుడికిరా యింటికి వస్తే లోపలికి రానివ్వరని ఈ మార్గం ఎన్నుకున్నాను– మోహన్

మైథిలి పెదవి కొరుక్కుంటూ నిలబడింది

ఏమిటె మధూ విమల వచ్చింది

మైథిలి మెట్లమీద కూర్చుని అమ్మా కాస్త పెన్ను తెచ్చిపెట్టు అంది

విమల పెన్ను తెచ్చిస్తూ ఏమిటి' రాయబోరాలా" అంది

ఒకరకంగా నవల ఒత్తి పెట్టుకుని ఆచీటీ వెనకె నేను మీకు ఎప్పుడో చెప్పాను నేను మీతో రాకూడదని నిర్ణయించుకున్న చోట్లు ఆ రెండే – మైథిలి అని వ్రాసింది

ఇది ఆ అయ్యగారికివ్వు' అని వాడిని పంపేసింది

నువ్వెప్పుడు మామూలు మనిషివి కాదే మధూ పరిస్థితులకి ఎదురీదయినా నిలబడాల్సిన సమయం నీ ప్రవర్తన అతన్ని మరింత దూరం చేసుకునేలా ఉందే తప్ప అతన్ని మార్చేలా లేదు

విమల మందలిస్తున్నట్టుగా అంది

"ఇది ఆషాఢ మాసం ఆఖరి రోజు కదమ్మా" మైథిలి బోరంగా అంది

ఆషాఢ మాసం ఎప్పుడు అయిపోతుందా, ఎప్పుడు భర్త దగ్గరికి పరిగెత్తుదామా అని ఆరాటపడే ఆడపిల్లల్ని చూసింది ఆవిడింత వరకూ భర్త పేరెత్తితేనే ప్రాణం మీదికి వచ్చినట్టు చూసే అమ్మాయిని చూడ్డం మాత్రం యిదే ప్రథమం

విమల అనునయిస్తున్నట్టుగా అంది

మధూ' పూర్తిగా నేరం అతనిమీద వెయ్యకు

ఏం చేసినా ప్రయోజనం ఏముందమ్మా

మైథిలి లేచి దొడ్లోకి వెళ్ళిపోయింది

విమల కూతుర్ని వెన్నంటింది కూతురు చికాగ్గా ఉన్నప్పుడు ఎక్కడుంటుందో ఆవిడకు తెలుసు

ఆవిడ అంచనా కరక్టే తులసి కోట నానుకుని కూర్చుంది ఎండ తగ్గిపోయిన సాయంత్రం చల్లగా ఉంది చల్లగా వీచే గాలికి చెవుల వెనక వెంట్రుకలు కదులుతున్నాయి చెట్ల మీద పిట్టల కలకలం వినిపిస్తోంది

మైథిలి చూపులు శారదాంబగారి దొడ్లో ఉన్న అరటి చెట్టు మీద ఉన్నాయి

అరటిగెల భారానికి కొద్దిగా వరిగిన చెట్టును చూస్తూ అప్రయత్నంగా పొట్టను తడుముకుంది

విమల గమనించిందిలా ఉంది కూతురి దగ్గర కూర్చుంది తీరిగ్గా ఇనుము బాగా కాలినప్పుడే సమ్మెట వెయ్యాలి

పళ్ళ బారానికి వంగి పోయే చెట్టు పరోపకారం కోసమే కానీ ప్రతిఫలం ఆశించికాదు "

మైథిలి తల్లినే తదేకంగా చూస్తోంది

నీ భర్తలో చెడ్డగుణాలున్నాయి కాదనను నువ్వు సర్దుకోవాలని కూడా ప్రయత్నించావు ఒప్పుకుంటాను కానీ ఇంతలో ఏ చిన్న బాధ కలిగినా అతనికి దూరంగా పారిపోతున్నావు అసహ్యం పెంచుకుని ఏనాటికీ ఏదీ సాధించలేవు ఏదైనా ప్రేమతోనే సాధించాలి

తన బలహీనతేమిటో తెలుసుమైథిలికి

నువ్వు చిన్న పిల్లవు మధూ ఆవేశమే తప్ప ఆలోచించలేని వయసు

మైథిలి జాలిగా చూసింది విమల కూతురి చేతిగాజులు సవరిస్తూ ఆలోచించుకోమ్మా ఆలోచించే వారికి ఈ ప్రపంచం ఆనందమయంగా కనిపిస్తుంది" అంది

అయితే నేను ఆలోచించట్లేదా' కించిత్ కోపంగా అంది

అదిగో ఆ రోషమే వద్దన్నాను విమల నవ్వింది 'కోపం మదపు టేనుగు లాంటిదయితే సౌమ్యం అంకుశంలాగా ఉపయోగించుకోవాలి

ఎంత మంచి తల్లి' కూతురిలో లోపాలు ఎత్తిచూపి సరిదిద్దడానికి ప్రయత్నించే వివేకవంతురాలైన తల్లి ఉండటం ఎంత అదృష్టం

ఎసరు తెర్లివుంటుంది నే వెడతున్నా" విమల వెళ్ళిపోతూ అంది క్రొత్త మోజయినా తీరలేదు భార్యనే బంధానికి విలువయిస్తున్నాడు అందుకే నీకోసం వచ్చాడు అటువంటప్పుడే నువ్వే ప్రయత్నాలు చేసినా ఫలించేది

మైథిలి ఆలోచనలో పడిపోయింది

★ ★ ★ ★ ★

మంచి నిద్రలో ఉంది మైథిలి తల్లి కుదుపుతున్నా పోమ్మా అని కళ్ళయినా విప్పలేదు

"మైథిలీ" చెవిలో గుసగుసగా వినిపిస్తోంది

మైథిలి పక్కకు తిరిగి తమ్ముడి మీద చెయ్యి వేసి 'ఏమిట్రా వెధవా నీగోల అంది

రెండు నిముషాల తర్వాత హఠాత్తుగా మెలకువ వచ్చేసింది తనని చుట్టేస్తున్న చేతులు

మొదట అర్థం కాలేదు అర్థం అయ్యేసరికి మోహన్ చేతుల్లో బంది అయింది ఆమె చెయ్యి అతని భుజాన్ని గట్టిగా పట్టుకుని ఉంది

పల్చని వెలుతురులో పచ్చగా కనబడుతున్న అతని ముఖం చికిలించిన కళ్ళు, నవ్వుతున్న పెదవులు

మైథిలి ఉలిక్కిపడి లేవబోయింది మోహన్ భార్యని వదల్లేదు

మైగాడ్ అమ్మ

తిరిగి చూసిన మైథిలికి తల్లి మంచం కనబడలేదు ప్రక్కన పడుకున్న మురళి లేచి ఎప్పుడు వెళ్ళిపోయాడో

మైథిలి ముఖం ఎర్రబడింది

ఆషాఢ మాసం 'గొణిగింది

పన్నెండయింతర్వాతే గుమ్మం తొక్కాను పదినిముషాల క్రితమే ఆషాఢ మాసం గుడ్‌బై చెప్పి వెళ్ళిపోయింది'

మైథిలికేం అనాలో తోచలేదు

జరిగిన కథ – 3:కన్నకూతురు మున్నీ మాటలతో తల్లడిల్లిన మైథిలి కళ్ళ ముందు గతం కదలాడుతుంది. తన కాబోయే భర్త మోహన్ బంధువులమ్మాయితో సన్నిహితంగా వుండటం ఆమె సహించలేకపోతుంది. శారదాంబ కొడుకు రజనీకాంత్ మైథిలి వివాహం అయిందని తెలిసి అవాక్కవుతాడు పుట్టిన రోజు పండుగ నాడు త్రాగి వచ్చిన మోహన్ మైథిలిని బలవంతంగా అనుభవిస్తాడు. ఆషాఢ మాసం వంకతో పుట్టింటికి వెళుతుంది మైథిలి.

పెళ్ళయి ఇంతకాలమైనా నీ అంతట నువ్వు నా మీద చెయ్యి వెయ్యటం ఇదే మొదటిసారి. అఫ్‌కోర్స్ నిద్రలోనే అనుకో. అయినా చాలా సంతోషంగా ఉంది....."

సాయంత్రం తల్లి చేసిన బ్రెయిన్ వాష్ పని చేస్తోంది.

కిటికీలోంచి జారి పడుతున్న వెన్నెల ఆమె గుండ్రటి ముఖం మీద పడుతోంది.

ముగ్ధంగా ఉన్న ముఖంలో నల్లటి కాటుక కళ్ళు, ఎర్రటి పెదవుల మీది స్వచ్ఛమైన చిరునవ్వు, అన్నిటికన్నా ఆకర్షణీయంగా ఉన్న అమాయకత్వం.... అతను అచేతనుడయ్యాడు.

తనక్కి పరిచయమయ్యే ఏ స్త్రీలోనూ ఇంతటి అమాయకత్వం, స్వచ్ఛతా కనిపించలేదు.

ఆక్షణం అతనికి ఆ అమ్మాయిని జీవితాంతం అలాగే చూస్తూండి పోవాలనిపించింది.

అయితే ఆ ఆలోచన క్షణికమే....!

మొట్ట మొదటి సారిగా మనస్ఫూర్తిగా నవ్వుతూ తనగుండెల్లో తలదాచుకుంటున్న భార్యని అతను ఆశ్చర్యంగా చూశాడు.

పవిత్రమైన మనసు. పవిత్రమైన ఆలోచనలు ఉండటం ఆమె తప్పుకాదు. కానీ.....

ఎంతమందికి తెలుసు పవిత్రతలో ఉండే గొప్పదనం!

ఎంతమందికి తెలుసు అందులో ఉండే మాధుర్యం!

మర్నాడు మోహన్ భార్యని తీసుకుని వెడతానని మఠం వేసుకుని కూర్చున్నాడు.

"శ్రావణమాసం బాబూ. నోములవీ ఉన్నాయి" అని విమల నచ్చచెప్పింది.

"ఆషాఢం అని నెల అట్టేపెట్టుకున్నారు. ఇప్పుడు మళ్ళీ శ్రావణం అంటున్నారు. ఆ తర్వాత భాద్రపదం. ఇక అక్కడి నుండి పురుళ్ళు, పుణ్యాలు. లాభం లేదు" అన్నాడు.

"తప్పదు కదా. అయినా యింత అర్థాంతరంగా పంపాలంటే ఎలా".

"సరే అయితే. రేపు మా అమ్మ వస్తుంది. పంపించండి" అన్నాడు.

"ఎలా! కనీసం మొదటి వారం అయినా నోచుకోకుండా...."

చివరికి ఎలాగైతేనేం ఒక ఒప్పందం కుదిరింది. మొదటి వారం నోము నోచుకుని తిరిగి అత్త వారింటికి వచ్చెయ్యాలి. తర్వాత ప్రతి మంగళవారం నోము నోచుకోడానికి వచ్చేట్టు అంగీకరించాడు.


మోహన్ వెళ్ళిపోయాక "అల్లుడు ఘటికుడేనే మధూ" అంది విమల.

మొదటి మంగళవారం నోము పట్టింది మైథిలి. ఆరోజు అత్తగారు వచ్చింది. భోజనం చేసి సాయంత్రం వెళ్ళిపోయింది.

రాత్రి వచ్చిన మోహన్ భార్యని ఆనందంగా చూశాడు

తలంటుకుని వదులుగా వేసిన జడ, తలనిండా సన్నజాజులు క్రొత్తగాజులు, కొత్త చీరలో అద్భుతంగా మెరిసి పోతోంది మైథిలి.

మోహన్ గర్వ పడ్డాడు. భార్య చేతికి కట్టిన తోరాన్ని సవరిస్తూ "ఈ కష్టమంతా పడేది మొగుడి



కోసమా లేక మీ అలంకరణ కోసమా అన్నాడు

'రెండూ అంటున్న మైథిలి ఆగిపోయింది

అతని చెంప దిగువున వున్న ఎర్రరంగు చూస్తూ ఏమిటది అంది

మోహన్ గతుక్కుమన్నట్టు చూశాడు 'నీ కుంకుమనుకుంటా

"అలా తడిగా ఉండదే అనుమానంగా చూసింది

చెమటకి తడిసింది లేవోయ్" కొట్టిపారేశాడతను

'నా కుంకుమ అలా ఉండదే అంటున్న మైథిలిని అసలు మాట్లాడనివ్వలేదు

ఆ మర్నాడు విమల కూతుర్ని అత్త వారింట్లో దింపి వచ్చింది. ర్యాలీ పాన్‌తో సహా

తన పెళ్ళికి చేతిగాజులు, మెళ్ళో గొలుసు అమ్మేసింది

ఇప్పుడు అల్లుడి సరదాకోసం చెవుల కున్న దుద్దులు మాయమైనాయి ఇక ఒంటి మీద బంగారం ఏమైనా ఉంటే ముక్కుపుడకే

తల్లిని తను నిలువు దోపిడీ చేసినట్టు ఫీలయింది మైథిలి

★ ★ ★ ★ ★

నెల రోజుల తర్వాత అత్త వారింటికి తిరిగివచ్చిన మైథిలికి ఇంట్లో మార్పులు స్పష్టంగా తెలిసిపోయాయి మామగారి పేకాట పిచ్చి, భర్త వ్యసనాలు ఏమాత్రం తగ్గలేదు కొంపలో బీదరికం తాండవిస్తోంది చిదంబరమే ఎలాగోలాక్కు వస్తున్నాడు మోహన్ పూలరంగడిలా తిరగటానికి అంత డబ్బు ఎక్కడి నుండి వస్తుందో ఆమెక అర్థం కాలేదు

తల్లి చేసిన హిత బోధలు గాలి బుడగల్లా పేలిపోయినయి నీరసంగా నవ్వుకుంది

అతనికి తనపై ప్రత్యేకమైన శ్రద్ధేమీ లేదు ఇంటి దగ్గర అవసరాలు తీరడానికో స్త్రీ కావాలి అంతే!

బార్య కడుపుతో ఉందని బుద్ధిపుడితే ఏమైనా తెచ్చి పెడుతుంటాడు అత్తగారు మాత్రం కోడల్ని కాలు క్రింద పెట్టనివ్వటం లేదు అంత అపురూపమైపోయింది మైథిలి

ఖాళీగా కూర్చుని దిగులుతో క్రుంగిపోయే కోడల్ని ఒరోజు బలవంతంగా సినిమాకి బయల్దేర దీసింది మార్నింగ్‌షోకి

అది ఎద పత్త సినిమా జనం అట్టే లేరు

సినిమా మొదలు పెట్టిం తర్వాత ఎవరో వచ్చి ముందుసీట్లో కూర్చున్నారు వారి గుసగుసలు నవ్వులు శ్రుతిమించి రాగాన పడుతున్నాయి

సుగుణ చిరాకు పడుతూ. 'వచ్చింది దేవుడ సినిమాకి ఇక్కడ కూడా వెధవ్వేషాలేనా అని విసుక్కుంది.

కానీ మైథిలి మనసు మాత్రం అస్పష్టంగా వినబడుతున్న ఆ నవ్వు మీదే ఉంది

'నీ భార్య ఎలా ఉంటుంది

'నాభార్య అప్సరసలను తలదన్నేలా ఉంటుంది

"నిజంగా

'మరి మోహన్ సెలెక్షన్ అంటే ఏమనుకున్నావు మీ రెవ్వరూ నా బార్య కాలి గోటికి కూడా సరిరారు" గర్వంగా అంటున్నాడు.

"మరి నీకిదేం పొయ్యే కాలం' ఆ అమ్మాయి ఆశ్చర్యంగా అంటోంది

జస్ట్ వెరైటీ కోసం

మైథిలి పెదవి తెగి రక్త బిందువొకటి చుబుకం మీదికి జారింది వెరైటీకోసమా .

'పోదాం పద' సుగుణ లేచింది

ఆవిడ ముఖంలో నెత్తురుచుక్క లేదు

ఇద్దరూ యింటికి వచ్చారు. మైథిలి కళ్ళు మూసుకుని పడుకుంది సినిమాకి వెళ్ళే ముందే సుగుణ మడితో టి భోజనం చేసింది. మైథిలి చపాతీ తిన్నది

ఆవిడ అన్నం వడ్డించి ఎన్ని సార్లు పిలిచినా మైథిలి కదలలేదు

సుగుణకి ఏం చెయ్యాలో తోచటం లేదు కడుపుతో ఉన్నె పిల్ల అలా అభోజనంగా పడుకుంటే ఆవిడ బాధ బాధ కాదు

ఎన్నిసార్లు పిలిచినా ఆకల్లేదంటోంది

ఏం తిన్నావనే అంత ఆకల్లేక పోవడానికి" సుగుణకి మొదట సారిగా కోపం వచ్చింది కోడలి మీద

మీకింకా నిండలేదా అత్తయ్యా మైథిలి కళ్ళు మూసుకునే అడిగింది

మైథిలీ' ఆవిడ అప్రతిభురాలు అయింది

నాకు సినిమాహాల్లోనే కడుపునిండి పోయింది తినడానికి ఇక్కడ ఖాళీలేదు" పొట్ట మీద నిమురుకుంటూ అంది

పెళ్ళయితే నన్నా మారతాడనుకున్నాను' సుగుణ కళ్ళు తుడుచుకుంది

మీ వాడి బాగోగులు చూసుకున్నారే కానీ వ్యసనపరుడైన కొడుకు పెళ్ళి చేసి ఇంకో తల్లి కన్నబిడ్డ గొంతుని కోస్తున్నామని ఆలోచించలేక పోయారు" మైథిలి ఆవేశంగా అంది

సుగుణకి కోపం వచ్చిందిలా ఉంది తనూ గొంతు హెచ్చించి నీకడుపునా ఒక కాయ కాస్తే తెలుస్తుంది అసలు తప్పంతా నీ మీద పెట్టుకుని నన్నంటావేం'

"అత్తయ్యా' మైథిలి నిశ్చేష్టురాలిలా చూస్తోంది

పెళ్ళయి యింతకాలమైనా నువ్వే వాడిని మార్చుకోలేక పోయావు వాడు సినిమాకు రమ్మంటే వెళ్ళవు. షికారుకి వెడదామంటే కదలవు ఏం చేస్తాడు వెధవ తిరుగుళ్ళు తిరక్క

మైథిలి నిరుత్తరు రాలిలా చూస్తోంది

'మీ మామగారికి పేకాట పిచ్చి ఉంది నేను పోట్లాడి వీధికెక్కుతున్నానా సర్దుకు పోవటంలా" ఆవిడ ఏం చెయ్యాలో తోచనిదానిలా అవీఇవీ మాట్లాడేస్తోంది

మైథిలి పెదవులపై శుష్క హాసం కదిలింది

మామయ్య గారికి వుంది పేకాట పిచ్చి ఒక్కటేనా అత్తయ్యా'

అవును

మైథిలి గోడకి సారగిల బడి కూర్చుంటూ జాలిపడుతున్నట్టుగా చూస్తూ అన్నది

"అందుకే అత్తయ్యా మీకు నా బాధేమిటో తెలియంది .

సాయంత్రం మోహన్ వచ్చి 'కాఫీ అని అరిచాడు బూట్లు విప్పుకుంటూ

సుగుణ కదల్లేదు మైథిలి అక్కడినుండి వెళ్ళిపోతుంటే –

"మాట్లాడరేం ఏమైంది మీకు" అంటూ వంటయింట్లోకి తొంగిచూసి తెల్లబోయాడు

అక్కడ కాఫీ పెట్టిన సూచనలులేవు పొద్దుటి అన్నంకంచం మూతపెట్టి అలాగే ఉంది ఈగలు రుయ్ మని ముసురుతున్నాయి

"ఏమిటి నీకింకా వేవిళ్ళు తగ్గలేదా అన్నం అలాగే ఉంది" అతను తిరిగిచూసే సరికి అక్కడమైథిలి లేదు

"సరిపోయింది అమ్మా కాఫీ యివ్వు"

"నాకు ఓపికలేదు" నూతిలోంచి వచ్చినట్టు ఉందిగొంతు

అతను దొడ్లోకి వచ్చి మైథిలి బుజం మీద చెయ్యి వేస్తూ

"కాఫీ పెట్టమంటే నువ్వు తీరిగ్గా బట్టలు మడత వేస్తున్నావా" అన్నాడు.

మైథిలి కనుకొలకులు ఎర్రబడ్డాయి. ఓరగా చూస్తూ "చెయ్యి తియ్యండి ముందు" అంది.

ఆ తీవ్రతకు అతను తెల్లబోయి చెయ్యి తీసేశాడు.

మైథిలి తీగల మీది బట్టలు తీస్తూ "నాకు ఓపికలేదు. నడిచే సరికి కాళ్ళు నొప్పులుగా ఉన్నాయి. మీ అమ్మగారిని అడగండి" అంది.

"ఆవిడ చూడబోతే ఓపికలేదని పడుకుంది. నువ్వేమో కాళ్ళ నెప్పులను. అసలు నీకు కాళ్ళు నెప్పులేమిటి. ఎక్కడికి వెళ్ళావని" నిలదీస్తున్నట్టుగా అడిగాడు.

'సినిమాకి".

"ఏ సినిమా".

"మీరు వెళ్ళిన సినిమాకే".

"నేనేం సినిమాకు వెళ్ళాను". అతను గతుక్కుమన్నాడు.

"సినిమా పేరు కూడా గుర్తు లేదా? రేపు మీ గర్ల్‌ఫ్రెండ్ నడగండి. అయినా కాలక్షేపానికి వచ్చే వాళ్ళకి ఏసినిమా అయితే ఏమిటి" అంది అంటూనే ఇంట్లోకి వెళ్ళి పోయింది.

మోహన్ అరగంట సేపు చిందులేసి "దిక్కుమాలిన కాఫీ హాయిగా హోటల్లో త్రాగుతాను" అని బైటకి వెళ్ళిపోయాడు

చివరికి మైథిలే రాత్రి పూట వంట చేసింది

చిదంబరం తినేసి నిద్ర పోయాడు మైథిలి కంచంముందు కూర్చుని అన్నం కలిపేవరకు సుగుణ కూడా ముట్టలేదు.

అర్థం లేని మమకారాలు! నవ్వుకుంది మైథిలి

రాత్రి తాగి వచ్చిన కొడుక్కి ఆవిడే భోజనంవడ్డించి చివాట్లు కూడా పెట్టింది. అయినా అవి అతడి చెవులకెక్కవని ఆమెకీ తెలుసు

"మైథిలీ, మైథిలీ" అని కేకలు వేస్తున్న కొడుకుని "నోర్మూసుకుని పడుకోఫో. సిగ్గు లేకుండా కేకలు కూడాను" అని తిడుతూ ప్రక్కనే ఉన్న మైథిలి మీద చెయ్యి వేసింది.

ఆవిడ గుండెల్లో గువ్వ పిట్టలా వదిగిపోయిన మైథిలి 'హమ్మయ్య' అనుకుంది

★ ★ ★ ★ ★

మోహన్ ఆఫీస్ వాళ్ళు పిక్‌నిక్‌కి వెడుతున్నారట 'అందరూ భార్యలతో వస్తున్నారు నువ్వు కూడా బైలుదేరు" అని ఊదరపెట్టేశాడు.

"అందరూ భార్యలతో వస్తే మీకేం. మీ క్కావాల్సిన అమ్మాయిలు మీ ఆఫీస్‌లోనే ఉన్నారుగా" అంది మైథిలి.

'ఉన్నారు అయితే ఏమంటావు. భార్యతో వెడితే అదేదో గొప్ప అందులో నీ లాటి అందమైన భార్య అయితే మరీను ."

తొణుకూ బెణుకూ లేకుండా అంటున్న భర్తని అసహ్యంగా చూసింది కానీ చివరికి అత్తగారి బలవంతం మీద బైలుదేరక తప్పలేదు



'కర్నూలులో సినీ రచయిత శ్రీ దివాకర్ బాబును సన్మానిస్తున్న శ్రీ రాయలసీమ ఆల్కలీస్ ఎం. డి. శ్రీ టి. జి. వెంకటేష్.

తను శ్రావణ శుక్రవారం నాడు కొన్న పట్టుచీర కట్టించి "గుడ్ పద" అన్నాడు.

ఎదిరించలేని నిస్సహాయతకి తనని తానే నిందించుకుంటూ అతని వెంట వెళ్ళింది.

అందమైన మైథిలిని చూసి అసూయ పడ్డవాళ్ళున్నారు, అభినందించిన వాళ్ళూ ఉన్నారు

గర్వంగా చూస్తున్న మోహన్ "చూశావా. నీలాటి అందమైన భార్య వుంటే ఎంత క్రెడిటో" అన్నాడు.

ముఖం తిప్పుకుంటున్న మైథిలిని ఆపేసి "నాతో ఆ ఒక్కరాత్రి ఆనందంగా కనిపించావు. ఆతర్వాత నాలుగు రోజులు కాస్తనయం మళ్ళీ మొదటికి వచ్చావేమిటి" అన్నాడు

మైథిలి కళ్ళు పెద్దవైనాయి "అలా అడగడానికి మీకు సిగ్గు వెయ్యడం లేదూ ." అంది.

'సిగ్గెందుకోయ్ ఇది భర్తలను గౌరవించే భారతదేశం"

"ఉచ్చం, నీచం తెలియని భర్తని ఎదిరించే క్రొత్త తరం కూడా నండీ" అనేసి దూరంగా వెళ్ళి పోయింది

మధ్యాహ్నం భోజనాల్లో మోహన్ హుషారుగా వడ్డనకూడా చేశాడు అతని భార్య కడుపుతో ఉందని మైథిలి వారిస్తున్నా వినకుండా బోలెడు స్వీట్లు ఆకునిండా వడ్డించాడు

తర్వాత సరదాగా కూర్చుని అందమైన దంపతులు ఎవరు అని చీట్లు వేసి తీశారు

అందమైన జంట, ముచ్చటైన జంటగా మోహన్, మైథిలే నెగ్గారు "వ్రేలెత్తి చూపే జంటకూడా మేమే" మనసులో అనుకుందామె

తర్వాత ఎప్పుడు జారుకున్నాడో మోహన్ అక్కడలేడు అటూ, ఇటూ చూస్తున్న మైథిలిని, దూరంగా వస్తున్న మోహన్ని, కాసేపటికి ఒక్కతే వస్తున్న కుసుమ అనే టైపిస్ట్‌ని చూసి నుదురు కొట్టుకున్నారు కొంతమంది

"ఇంత అందమైన భార్యని పెట్టుకుని వీడి కిదేం పోయేకాలం" హెడ్ గుమాస్తా కాబోలు తిడుతున్నాడు.


తిరిగి వస్తుంటే మోహన్ అడిగాడు "పిక్‌నిక్ బాగా ఎంజాయ్ చేశావా. నన్నందరూ ఎంత మెచ్చుకున్నారని. నీ మూలంగానేసుమా"

మైథిలి ఎటువంటి భావం తొంగిచూడని కంఠంతో అన్నది "ఇది వరకు మీతో రాకూడని చోట్లు రెండు అని చెప్పాను కదా. ఇకనుండి మూడు"

(ఇంకా ఉంది)

షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు

—ఎన్. రాఘ్‌జీ, న్యూఢిల్లీ



నాసి పాల్కీవాలా రథసారథ్యంలో ఇంత వరకు నడుస్తూ వచ్చిన ఎ. సి. సి. కి 392 కోట్లు నెట్ ఎసెట్లు వున్నాయి. అలాగే టర్నోవర్ 760 కోట్లు కలిగివుంది. సుమారు 52 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కల్గిన- ఈ మహాసంస్థ (ఎందుకంటే భారత దేశంలో టాప్‌టెన్ కంపెనీలలో ఇది ఒకటి కనుక) ఇంత వరకు ఎటువంటి గొడవలు లేకుండా నడిచింది. అటువంటిది నేడు రచ్చ కీడ్చబడింది.

దీనిని కరెక్ట్‌గా చెప్పాలంటే ఇది వైట్ ఎలిఫెంట్. వీరి కంపెనీలలో వున్నవి అన్ని పురాతన యంత్రాలు. చప్పబడిపోయిన సాంకేతిక నైపుణ్యం. దానికి తోడు అవసరానికి మించిన వర్క్ స్టాఫ్ వీటిని అధిగమించటానికి వీరు సుమారు 26.81 కోట్ల రూపాయిలు రైట్ ఇష్యూల ద్వారా, కన్వర్టబుల్ డిబెంచర్ల ద్వారా సేకరించ దలిచారు. వారి ఇష్యూ మొదలైనప్పటికి స్టాక్ మార్కెట్ల పరిస్థితి చాలా విషమంగా వుంది. అంటే గత రెండు సంవత్సరాలుగా పడిపోతున్న స్టాక్ మార్కెట్‌లలో చివరి దశకు దగ్గరలో వుంది. అట్టి పరిస్థితులలో ఈ రైట్ ఇష్యూ ఏమాత్రం ప్రజలు ఆదరించరని అందరు భావించారు నానీ పాల్కీవాలా కూడా అదేవిధంగా భావించి, దీనికి ఇష్యూ మేనేజర్ అయిన నిమేష్ కంపానీకి తన అభిప్రాయం వెలిబుచ్చారు అప్పటికి వారి 100 రూపాయిల షేర్ ధర 520 రూపాయిల నుండి 130 కి పడిపోయింది కూడా ఇటువంటి స్థితిలో బిర్లాలకు సంభవించిన పరిస్థితి, తమకు కూడా పట్టుతుంది అని ఆలోచించి ఏదో ఒకరకంగా దానిని పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యేటట్లు చెయ్యమని కంపానీని అడగటం జరిగింది వెంటనే కంపాని ఏప్రిల్ 6న అన్ని పెద్ద సంస్థలకు వుత్తరాలు వ్రాయటం జరిగింది ఈ వుత్తరాలకు బదులుగా బాంబే డైయింగ్ అధినేత నస్లీవాడియా టాటా కెమికల్స్ తరఫున దర్బారీ శేర్‌లు రైట్‌ఇష్యూలు భర్తీ చేయటానికి ముందుకొచ్చారు వీరందరిలో మన నస్లీవాడియా ఇంకొంచెం పెద్ద మనిషి తరహాగా ఏప్రిల్ 8న పాల్కీవాలాను కలిసి తన వుద్దేశం తెలపటం జరిగింది పాల్కీవాలా హృదయ పూర్వకంగా ఆహ్వానించారు అని నస్లీవాడియా చెప్తుంటే, దీనికి పాల్కీవాలా ఒప్పుకోవటం లేదు


సాధార్ణంగా ఒరిజినల్ షేర్ హోల్డర్స్‌కు మాత్రమే ఈ రైట్ ఇష్యూలలో పాల్గొనటానికి అవకాశం వుంటుంది వీరికి తప్పకుండా వాటాలను రైట్‌గా పంచాలి ఒక వేళ ఈ షేర్ హోల్డర్స్‌కు ఇంటరెస్టు లేకపోతే వారు రినౌన్సు చెయ్యవచ్చు అంటే ఇతరులకు బదిలీ చేయవచ్చు ఈ విధంగా రినౌన్సు అప్లికేషన్స్‌కు మొదటి వాటి కున్నంత హక్కు వుండవు వీటిని సెకండ్ కేటగిరీగా భావించబడుతుంది

ఈ రినౌన్సు చేసే విదానం ఆధారంగా ఎ సి సి లో సుమారు 17 శాతం వాటాలు కల్గివున్న పలోంజి మిస్త్రీ తమ రైట్స్‌ను ఇతరులకు ఇచ్చేశాడు అంటే 17 శాతం వాటాలు కల్గి బోర్డులో వుండి కూడా ఈ కంపెనీ భవితవ్యం మీద నమ్మకం లేక ఇతరులకు ఇచ్చేసాడు

కంపెనీ భవితవ్యం మీద నమ్మకం లేని పలోంజి మిస్త్రీ మార్కెట్‌లో రినౌన్సు అప్లికేషన్ ఫారమ్స్ 7 5 కోట్ల రూపాయలకు వాటాలను కావాలని చెప్పి రైట్ అప్లికేషన్ ఫారమ్‌ను బర్తీ చేశాడు ఈ రైట్ ఇష్యూలో రినౌన్సు ఫారమ్స్‌కు ద్వితీయ ప్రిఫరెన్స్ వుంటుంది అని తెలిసి అతని బార్య శ్రీమతి సిరోజ్ మిస్త్రీ 5 కోట్ల రూపాయలకు రైట్స్‌ను అప్లై చేశారు ఈవిడ వద్ద వున్న రైట్ ఫారమ్స్ రినౌన్స్ చేయలేదు కాబట్టి అదికూడా ఏప్రిల్ 11 న సాయంత్రం 5 45 గంటలకు దానితో పాటు ఏప్రిల్ అప్లై చేసిన రైట్ అప్లికేషన్ ఫారమ్స్ వీటిని బర్తీ చేయమని ఇదే విధంగా మాయ చేద్దామని షాపూర్‌జీ, పలోంజిలు కూడా గ్రెండ్‌లేబ్యాండ్ ద్వారా ప్రయత్నిస్తే బ్యాంకు అదికారులు ఈ విధంగా దొంగదారిలో ప్రవేశించటానికి సమ్మతించలేదు చివరి క్షణాలలో పాల్కీవాలా ఏకపక్ష నిర్ణయాలతో అనేక మలుపులు తిరిగింది

●

కాలేజీ ప్రపంచం



నందిగామ. మురళీకృష్ణ ఫైనల్ యియర్ బియస్సి చదువుకుంటున్నాడు. 'శాతవాహనా' (విజయవాడ) నుంచి కె. బి. యన్.కి వెళ్ళి తన వక్తృత్వ పటిమ చూపించి అక్కడ ఫిబ్రవరి 4న "గోల్డు మెడల్" కొట్టేశాడు. అయితే యిదే అతనికి తొలి బంగారం కాదు. క్విజ్‌లలో అతని కాలేజీ టీము మేట్స్ అయిన వీరజైకిరణ్, శేషాద్రిలతో కలిసి యీ ఏడాది చాలా షీల్డులు, కప్పులు అవీ జయించుకు వచ్చి- వాళ్ళ కాలేజీ పేరు ప్రకాశింపజేశాడు. డిబేట్‌లలో, క్విజ్‌లలో వ్యాసరచన పోటీలలో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న మురళీకృష్ణకి వంద దాకా బహుమతులు యిప్పటికి ప్రోగైనాయి. "ఈ సెలిబ్రేషన్"కి కారణమదే" అంటున్నాడు- (అఫ్‌కోర్సు. 9, 10 తరగతులని కూడా కలిపి) మా మురళీ, కిరణ్ శేషాద్రి" టీము వెళ్ళినప్పుడు యింటర్ కాలిజియేట్‌లలో "తృతీయ" అయినాసరే ఓ కప్పు- వో మెడల్ లేదా వో సర్టిఫికెట్ తెచ్చు కుంటున్నాం" అంటున్న మురళీకృష్ణకి యీ వ్యాసంగంలో యిది అయిదో సంవత్సరపు అనుభవం. చదువుల్లో కూడా ఫస్టు. వార్తాపత్రికలు చదవడం, 'కరాటే' నేర్చుకోడం హాబీలు.

☆☆☆

డబల్ మీఠా


మా ఆయనతో వచ్చిన యిబ్బంది అంతా వంట విషయములోనే. నేను ఏ వంటచేసినా ఆయనకు నచ్చదు ఎంతబాగా చేసినా ఏమీ బాగాలేదు అంటారు. అందుకే ఈమధ్య ఒకసారి నాకు బాగా కోపం వచ్చి అన్నింటికి పేర్లు పెట్టడం గొప్పకాదు. ఒకసారి మీరు చేస్తే తెలుస్తుంది అని అన్నాను. ఆ, అది ఎంతపని అని మొదలుపెట్టారు. ఆయన ఏపనిచేసినా ఎక్కువగా ఎడమచేతితో చేస్తూవుంటారు. ఈ స్వీటు కూడా ఎడమచేతితో



తయారుచేస్తూవుంటే నేను నవ్వుతూ, ఆయనను వెక్కిరిస్తూ కూర్చున్నాను. 20 నిముషాలలో పూర్తిచేసారు

నలభీమపాకం

నలభీమపాకం



'ముందుగా ఒక బ్రెడ్‌ను ముక్కలుగా చేసుకొని వాటిని నెయ్యిలో వేసి దోరగా వేయించారు. అలాగే నెయ్యిలోనే కిస్‌మిస్‌పళ్ళు, జీడిపప్పు కూడా వేయించుకోవాలి. ఆ తరువాత ఒక పాత్రలో 1న్నర లీటరు పాలుపోసి అందులో 3 గ్లాసుల చక్కెరవేసి పొయ్యి మీద పెట్టి ఉడికేటప్పుడు వేయించిన బ్రెడ్ ముక్కలు, కిస్‌మిస్‌పళ్ళు, జీడిపప్పు ఏలకులపొడి వేసి బాగా కలియబెట్టి 5 నిముషాలు ఉడికిన తరువాత దించివేయాలి. ఇది తయారుచేసి నాచేత తినిపించి, నీకన్నా బాగా చేసానుకదా' అని నన్ను ఎగతాళిచేసారు

– ఎ. ఇందిరశ్రీనివాస్.

అటుకుల కిచిడి

మేము ఆ రోజు తెల్సినవాళ్ళింట్లో ఫంక్షన్ అయితే వెళ్ళివచ్చాము వచ్చిన తర్వాత అంచరం హాయిగా పడుకున్నాము పడుకుని లేచేసరికి అందరికీ ఏదయినా టిఫన్ తింటానికి వుంటే బావుంటును అని అనుకుంటున్నాము. కాని ఎవరిమటుకు వారికే బద్ధకమన్పించి అలా



పడుకునేవున్నాము. ఇంతలో మా శ్రీవారు ఎప్పుడులేచి వెళ్ళారో మేము గమనించనేలేదు లేవండి లేవండి వేడి కిచిడి అని అందరికీ పెట్టారు

కావలసిన వస్తువులు: అటుకులు పావుకేజీ, పచ్చిమిరపకాయలు 4, వేరుశనగపప్పు కొద్దిగా, బంగాళాదుంపలు రెండు, టమోటా ఒకటి, శెనగపప్పు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర, నూనె, కొత్తిమిర ఉప్పు తగినంత, నిమ్మకాయ ఒకటి

తయారు చేయు విధానం ముందుగా అటుకులు నీటిలో కడిగి వార్చిపెట్టుకోవాలి బంగాళాదుంపలు పై తొక్క తీసి చిన్నచిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి అలాగే పచ్చిమిర్చి, టమోటా కూడా ముక్కలుగా చేసి పెట్టుకోవాలి ఒక బాణలిలో కొద్దిగా నూనెపోసి నూనె కాగాక అందులో మినపప్పు, శెనగపప్పు, వేరుసెనగపప్పు, ఆవాలు, జీలకర్ర వేసి వేగిన తర్వాత తరిగి వుంచుకున్న ముక్కలు వేయాలి వేగిన తర్వాత ఉప్పువేసి అటుకులు కూడా వేసి ఒకసారి కలియత్రిప్పి మూత పెట్టాలి రెండు నిముషాల తరువాత కొత్తిమిర వేసి బాగా కలిపి దించేయాలి దించిన తర్వాత నిమ్మరసం వేసి సర్వ్ చెయ్యటమే ఇది అయిదు నిముషాలలో అయిపోయే టిఫన్ అనుకోకుండా అతిథులు వస్తే ఈ టిఫిన్ చేసి పెట్టండి

– వేగి సుశీల.

కూపన్

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

మగవంటలు – నల"భీమపాకం" శీర్షికకి–

ఈ కూపన్ తప్పక జత చేయాలి ------

పేరు : ....

చిరునామా ....

ఫోటో వున్నదా?..

లేదా?..

ఫోటో వ్యాఖ్య – 7 పోటీ ఫలితాలు

బహుమతి పొందిన వ్యాఖ్య

"కాదు కాదు కరాటే ఫైటింగ్
ఇదేదో సినిమా షూటింగ్!!"

–ఎన్. శివానంద్ (బెల్లంపల్లి)

బహుమతిగా వీరికి రెండు మాసాలు ఆంధ్ర సచిత్ర వారపత్రిక పంపిస్తాము.

–సం



కరాటే వచ్చిన దాననని
సవాలు చేయకె నెరజాణా
వర్మను దంచిన సత్తా ముందు
చిత్తై పోదువె చినదానా!

–వక్కలంక రామారావు (అనపర్తి)

ఈ చేతులో గుద్దిన గుద్దులు మీ
తాతయ్యే కాస్కోలేక పోయేవాడు
నువ్వెంతే మనవరాలా!!

–మడగల గోవిందరావు, (విజయనగరం)


తరాలు మారినా మారలేదు మహిళ అంతరంగం
'ఆడదానికి ఆడదే శత్రువు' అనే నానుడి కిదే తార్కాణం!!

–ఘంటసాల పణేంద్రరావు (రామవరప్పాడు)

లక్కీ పేర్లు

సూర్యతేజ హైదరాబాద్– జంధ్యం సునీల్ బాబు నెల్లూరు– వి వాణీకృష్ణ వరంగల్– ఎ ప్రభావతి రాజమండ్రి– ఉపద్రష్ట జగ్గులు అయినాపురం– వి సుబ్బారావు పాలకొల్లు– పి రమేష్‌బాబు గురజాడ– పి కె బాషా వేంపల్లి కొప్పర్తి జనార్దన్ బుచ్చిరెడ్డిపాలెం–మోహంగి శ్రీరాములు బరంపురం





మోహనుడు, హరి, నందగోపాలుడు, వనమాలి, కన్నయ్య, కన్న... అంటూ సుందరాంగులు ఎన్నెన్ని ముద్దు పేర్లతో పిలుస్తున్నారూ!

ఒక్కొక్క పేరు దివ్య మోహన రాగం-లోని ఒక్కో సంగతిలాగ వినిపిస్తోంది కాళిందికి. కన్నె పిల్లల కంఠాలలో నించి ముత్యాల-లాగా రాలిపడిన ఆ పేర్లన్నిటినీ గుండెల్లో దాచుకుంది.

ఎప్పుడూ కృష్ణుడి స్మరణే!

కాళింది లోలోపలికి చొచ్చుకుపోయి అల్లరి పిల్లవాడు అలజడి రేపుతున్నాడు. కృష్ణుడ్ని తలచుకునేసరికి మనసంతా రాగ రంజితమై, వెన్నెల వెలుగై, పాల మరుగై, కాంతిమంతమై, అమృత మయమై, శోభిల్లు సప్త స్వరమై... ఏమిటీ విచిత్రం?

శరీరమంతా ఏమిటోలాగ అయిపోతుంది. కళ్ళు మూతలు పడతాయి.

మూత పడే కనురెప్పల నడుమ నించి సన్నగా వెలుగుతూ, చల్లగా జారుతూ, దాగిలి మూతలాడుతూ మళ్ళీ కలలోకి వస్తాడు.

మెలుకువలోనూ కలలోనూ కూడా కృష్ణుడే.

ఒక రోజు ఉదయం సూర్యుడు విష్ణు పూజ కోసం తులసి దళాలు కోసిమ్మని కూతుర్ని అడిగితే, కాళింది తోటలోకి వెళ్ళింది. తులసి దళాలు కోస్తూ వుండగా ఎక్కడి నుంచో మురళి వినిపించింది. కాళిందికి ఒళ్ళు తెలియకుండాపోయింది.

అంత మోహనమైన సంగీతాన్ని ఆ చిలిపి కృష్ణుడు వెదురు ముక్కతో ఎలా ఇముడుస్తాడో... ఆలోచనలో పడింది కాళింది. గడ్డం కింద చేయి అన్చుకుని పొన్న చెట్టు నీడన కూర్చుంది.

తండ్రి వెళ్ళి పిలిచాడు.

పలికితేనా?

అసలు వినిపిస్తేనా!

శ్రీ కృష్ణ కళ్యాణామృతం

ప్రయాగ రామకృష్ణ

దగ్గరకు వెళ్ళి 'తల్లీ! తులసేది? వెర్రి-దానిలాగ ఒక్కర్తివే కూర్చుని ఏం చేస్తున్నావు ఇక్కడ' అని సూర్యుడు ప్రేమగా అడిగాడు కూతుర్ని.

'తండ్రీ! ఎవరో తెలీదు. నన్ను వెంటా-డుతున్నారు. నిద్రలోనూ, జాగ్రదావస్థలోనూ కూడా ఆ దివ్య రూపం నన్నువెన్నంటి వుంటోంది. తెల్లని నవ్వు, చల్లని చూపు, నల్లని రూపు ఒక చేత వెన్న ముద్ద, మరో చేత పిల్లనగ్రోవి, నెత్తిన నెమలిపింఛం... నోరు మెదపకుండా కళ్ళతోనే పలకరించి పులకెత్తించి నన్ను పిచ్చిదాన్ని చేస్తున్నాడు. నా మాట నమ్మండి. ఇందులో నా తప్పేమీలేదు. నే నే పొరపాటు పని చెయ్యలేదని ప్రమాణం చేసి చెబుతున్నాను. మీ కూతురు సూర్య వంశా-నికెప్పుడూ కళంకం తేదు' అని వేడుకుంది. ఆమె కళ్ళు ఊట బుగ్గలలాగ వున్నాయి.

సూర్యుడు కూతురి అదృష్టానికి మురి-సిపోయాడు. కాళిందిని దగ్గరకు తీసుకుని 'అమ్మా! నువ్వు అదృష్టవంతురాలివి. నువ్వు చెప్పినదంతా నిజమయితే ఆ తెలివితేటలు ఆ జ్ఞానం, ఆ బలం, ఆ అందం, ఆ రీవి, ఆ దర్పం, ఆ నవ్వు, ఆ చిలిపితనం, ఆ లాలిత్యం, ఆ ప్రేమ... అతను శ్రీ కృష్ణుడమ్మా!.... దేవ దేవుడు! జగన్నాధుడు! దేవకి కడుపున పండి యశోద చేతుల్లో పెరిగిన వాడు. సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు. సర్వం కృష్ణమయం అని ఎవరైతే భావిస్తారో వాళ్ళకే ఆ స్వామి దర్శనమిస్తాడు. తల్లీ నీ జన్మ ధన్యమైంది. శ్రీకృష్ణుడే నీకు భర్త అవుతాడు. "నీవే గురుడవు, నీవే దైవము నీవే పతియు గతియు నిజముగ కృష్ణా" అని ఆయనను మనసా స్మరించి, అనుసరించి మసులుకో. ఆ అనుపమ లావణ్యమూర్తిని,సంగీత శృంగార రస రాజ్యాధినేతను, యశోదా తనయుణ్ణి, జగన్మోహనుణ్ణి నీ వాడిని చేసుకుని నీ బ్రతుకు పండించుకుని, మా కన్నులకు కూడ పండుగ చేయి' అని ఆశీర్వదించాడు.

కాళింది మోకాళ్ళ మీద కిందకు వంగి తండ్రి పాదాలు తాకి కళ్ళకు అద్దుకుంది. సూర్యుడు ప్రేమగా కూతురు తల నిమిరాడు.

కాళింది లేచి కృష్ణయ్యను వెతుక్కుం-టూ వూరంతా తిరిగింది.

ప్రతిచోట కనిపించినట్టే వుండేవాడు చిక్కే వాడు కాదు.

తిరిగి తిరిగి యమునా తీరానికి వెళ్ళింది. దప్పికగా అనిపించింది.

ముందుకు వంగి దోసిటతో నీరు తీసు-కుని త్రాగింది. అమృతంలా వుంది.

అంతలోనే భువనైక మోహనంగా మురళీ గానం వినిపించింది.

కాళింది పరవశమయింది.

కాసేపటికి ఆ పాట అగరు ధూపంలా అంతటా వ్యాపించింది.

స్వామి మధుర నించి వ్రేపల్లెకు వెళ్ళి-ననాడు ఈ యమునే దారి ఇచ్చింది. మళ్ళీ ఎప్పుడో ఒకప్పుడు ఇటుగా రాకపోడనుకుని అక్కడే పద్మాసనం వేసుకుని కూర్చుంది. నిశ్చల ధ్యానంలో మునిగిపోయింది.

కాళింది తల్లి రూపే మారిపోయింది.

రోజులు గడుస్తున్నాయి.

పాండవులు లక్క ఇంటి నుంచి తప్పిం-చుకుని పోయి ఖాండవ ప్రస్థంలో వున్నారని తెలిసి, కృష్ణుడు, యాదవ వీరులైన సాత్యకి మొదలైన వాళ్ళని వెంట పెట్టుకుని వెళ్ళాడు. అదే సమయంలో అగ్ని దేవుడు, ఖాండవవనాన్ని దహించి అందులోని ఔషధు-ల్ని స్వాహా చేసి, జంతువులను భక్షించేందుకు కృష్ణార్జునుల సహాయం కోరాడు.

వారు సరేనని అభయమిచ్చారు.

ఖాండవ వనంలో ఇంద్రుడి స్నేహితుడు తక్షకుడు వుంటున్నాడు. అందుకని ఇంద్రుడు అగ్ని దేవుడి ప్రయత్నాలు సాగనివ్వక చివరికి అర్జునుడితో కూడ యుద్ధానికి తలపడ్డాడు.

కృష్ణుడు అర్జునుడి రథానికి సారథిగా వుండి యుద్ధాన్ని నడిపాడు. ఇంద్రుడు ఓడి-పోయాడు. ఆయన ఆకాశంలో మేఘాలు సృష్టించి వర్షం కురిపించినప్పుడల్లా నీటి చుక్క నింగి నుంచి నేలకు తెగి పడకుండా కృష్ణా-ర్జునులు ఆకాశంలోకి అంబులు విడిచి అగ్ని దహిస్తున్నంత మేర శరఛత్రం ఏర్పరిచారు.

కళ్యాణమే వైభోగమే

ఒక్క మయుడ్ని మాత్రం వాళ్ళు ఖాండవ దహనంలో అగ్ని బాధ నుంచి రక్షించారు. ఆ కృతజ్ఞతతో మయుడు అర్జునిడికి ఇంద్ర ప్రస్థంలో ఒక విచిత్ర సభా భవనాన్ని నిర్మించి యిచ్చాడు. అగ్ని, అర్జునుడు తనకి చేసిన ఉపకారానికి సంతోషించి అక్షయ తూణీరాన్ని, దివ్య రథాన్ని ఇచ్చాడు. గాండీవాన్ని, అభేద్య కవచాన్ని కూడా ఇచ్చాడు. అర్జునుడికి మయుడు నిర్మించి ఇచ్చిన భవనంలో పాండవులతో పాటు కృష్ణుడు కూడా కొన్నాళ్ళు సరదాగా గడిపాడు.

ఒకనాడు కృష్ణార్జునులు యమునా తీరా-నికి వెళ్ళారు. ఆ నదిలో మంచి నీళ్ళు తాగి వాళ్ళిద్దరూ ఒక ఇసుక తిన్నె మీద కూర్చున్నారు.

దూరంగా- యమున నీటిలో అలల మధ్య బెదిరిపోతూ ఒక అమ్మాయి కనుపించింది వాళ్ళకు.

ఆ అమ్మాయి ఎవరో చూసి రమ్మని కృష్ణుడు అర్జునుడ్ని పంపాడు.

అర్జునుడు ఆ అమ్మాయిని వెతుక్కుం-టూ వెళ్ళి ఆవిడ తపస్సుకు కారణమడిగాడు. ఆ అమ్మాయి కన్నులు తెరిచి లేచి నిలబ-డి నమస్కరించి 'నేను సూర్యుడి' కుమార్తె కాళిందిని. శ్రీ మహా విష్ణువును భర్త-గా పొందదలిచాను. ఆయన కోసమే ఈ తపస్సంతా.

శ్రీకృష్ణుడు ఇటుగా వచ్చి నన్ను వరిస్తా-డని నా తండ్రి చెప్పాడు. అప్పటి నుంచి నా స్వామి రాక కోసం ఎదురు చూస్తున్నాను' అని వినయంగా చెప్పింది.

అర్జునుడు వెళ్ళి ఇదంతా కృష్ణుడితో చెప్పాడు.

కృష్ణుడు వెళ్ళి కాళిందిని రథం మీద ఎక్కించుకుని ధర్మరాజు దగ్గరకు వెళ్ళాడు. ఆయన సంతోషించి వాళ్ళు ఏకాంతంగా గడి-పేందుకు విశ్వ కర్మ చేత అప్పటికప్పుడు ఒక బ్రహ్మాండమైన భవనాన్ని నిర్మింపచేశాడు.

అక్కడ కొన్నాళ్ళు గడిపి-

ఆ తరువాత మధురకు వచ్చి ఒక శుభ ముహూర్తంలో కాళిందిని శ్రీకృష్ణుడు పెళ్ళి చేసుకున్నాడు.

(వచ్చే వారం మిత్రవింద పెళ్లి)

వారఫలం

24–2–1989 శుక్రవారం నుండి 2–3–1989 గురువారం వరకు

మేషం : వారఫలం సర్వ శుభదాయకం. ఒకటి రెండు గ్రహాలు సర్వానుకూలం. ఉద్యోగమందు వృద్ధి కొందరకు, చలన చిత్రాన సదవకాశాలు కొందరకు చెప్ప వీలున్నది. స్త్రీలకు: నూతన వ్యాపారానుకూలత. రాజకీయాలందు చొరవ చేకూరుట నిశ్చయం.

వృషభం : వారమంతా అనుకూలమే. ఇటీవల అనవసరంగా దెబ్బతిన్న ఆస్తిని పుంజుకొనుటకు అవకాశమున్నది. గ్రహించండి. చిత్ర రంగాన ప్రసిద్ధి గలవారికి చక్కని అవకాశాలుంటాయి గ్రహించండి స్త్రీలకు . శుభసమయం, ఆదాయమందు అభివృద్ధి గ్రహించాలి

మిధునం : వారఫలం శుభదాయకం అనుకూల గ్రహస్థితి గలదు దూర ప్రాంతాల నుండి బంధువులు గాని, మిత్రులు గాని యింటికి రానున్నారు. వారికై శ్రమించవలసి రావచ్చు చిత్ర రంగాన ప్రసిద్ధి గల వారికి చక్కని అవకాశాలు స్త్రీలకు · పత్రికా రంగాన ప్రసిద్ధి, సభారంగానుకూలం చేకూరుతుంది

కర్కాటకం: ఏనాడు ఆశించని విధంగా ఒకానొక వ్యవహారం మీకు అనుకూలమవుతుంది రాజకీయ వాదులకు మేలు జరుగుట వార విశేషం. ఇంట శుభం జరుగుట నిశ్చయం స్త్రీలకు · ధన వసతి, వృత్తి అనుకూలం ఉద్యోగం చిక్కని వారికి సదవకాశాలుంటాయి

సింహం: ఉద్యోగమందుఎంత జాగ్రత్తగా వుంటే అంత మేలు, సమయానికి డబ్బు అందటం వారం విశేషం బహు దూర ప్రాంతాల నుండి బంధుమిత్రులు రానున్నారు శుభ వ్యవహారాలందు చర్చలుంటాయి కొందరి యింట శుభకార్యం జరగవచ్చు. స్త్రీలకు . అధిక ఆదాయం, పత్రికా గౌరవం చేకూరుట వారఫలం

కన్య : అవకాశ వాదులతో కాలక్షేపం చేయరాదు అనవసర కాలయాపనకు గ్రహానుకూలత యున్నది గ్రహించి కృషి చేయండి మేలున్నది. సభా గౌరవమున్నది. పత్రికా గౌరవం కొందరకు చేకూరుతుంది స్త్రీలకు : వస్తు వాహన సేకరణకు అవకాశం. ఉద్యోగమందు ప్రమోషన్ను ఆశించవచ్చు గమనించాలి

తుల: రాజకీయాలందు అనుకూలత ఏర్పడనున్న వారం చిత్రరంగానుభవం గలవారికి చక్కని అవకాశాలుంటాయి దూర బంధువులు హటాత్తుగా యింటికి రానున్నారు స్త్రీలకు బంధు సమాగమం, వృత్తియందు ప్రగతి, స్వల్పాదాయం.

వృశ్చికం : ఎవరినినమ్మవలెనో, ఎవరిని కాదో గ్రహింపలేక యిబ్బంది పడుతుంటారు. ఇచ్చిన డబ్బును రాబట్టుకొనుటకు బాగా యిబ్బంది పడతారు. అయిన వారి సంబంధం నిశ్చయింపబడుట సంతోషదాయకమైన ముఖ్య విషయం. స్త్రీలకు : ప్రయాణాలందు శ్రమ కనిపించవచ్చు, జాగ్రత్త !


ధనుస్సు : రాజకీయంగా మేలైన సమయం గాదు. వృధా శ్రమకు గురి కాకపోవటం మేలైన విషయం. పంపిణీదారులకు, రచయితలకు, గాయకులకు సామాన్య వ్యాపారస్తులకు అనుకూలత గల సమయమని గ్రహించాలి. స్త్రీలకు . నూతన మిత్రుల సమాగమం, ఆదాయమందు అభివృద్ధి

మకరం : ఆదాయం లేకపోలేదు గాని, అంతకు మించిన ఖర్చులు కూడా చెప్పతగిన సమయం బంధు వర్గీయుల సంబంధం నిశ్చయం కాకపోవటం ఈ వారం గమనించదగిన విశేషం 'శని' వలన కొంత బాధ చెప్పదగిన సమయం స్త్రీలకు వస్తు వాహనానుకూలం, వృత్తియందు పెంపు

కుంభం : దూర ప్రాంతాలకుప్రయాణం చెప్ప వీలున్నది ఉద్యోగం చిక్కని వారికి, కృషి లోపం లేకపోతే మేలే జరగనున్నది రచయితలకు, పత్రికాధిపతులకు మేలైన సమయం స్త్రీలకు అధిక ఆదరణ, సభారంగాన ప్రసిద్ధి

మీనం : అనుకూలురున్నారు. అందుచేత రాజకీయాలందు గాని, వృత్తియందు గాని ఉద్యోగమందు గాని మేలు పొందవచ్చు కళా సాహితీపరులకు చక్కని అవకాశాలు లభ్యమవుతాయి. స్త్రీలకు· బంధు సమాగమం, ఉద్యోగ వృత్తులందు మేలు, గ్రహించాలి

విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి




శ్రీరస్తు - శ్రీ త్రిపుర సుందరి పరశివాభ్యాంనమః

పూర్తి ఆఫ్సెట్ ముద్రణతో అతి త్వరలో వెలువడుతుంది


ఆంధ్రపత్రిక

పూర్తి ఆఫ్సెట్ ముద్రణతో అతి త్వరలో వెలువడుతుంది

శ్రీ శుక్ల నామ సంవత్సర పూర్ణ శాస్త్రీయ పంచాంగమ్







'దైవజ్ఞ చిన్తామణి' శ్రీ పిడపర్తి చిన కృష్ణమూర్తిశాస్త్రి, 'భాషా ప్రవీణ' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణించబడినది.

ఆంధ్రపత్రికా కార్యాలయము

గాంధీనగరం – విజయవాడ-3. –దోమలగూడ హైదరాబాద్-29.

ప్రతి 1-కి రూ. 6-00.

పెద్దమ్మ ఋణం

- ఆర్.వి. చలపతి

ఊరంతా నిద్ర లేచినా నిరంజన్ లేవలేదు. నిద్రలేచాడు గానీ మంచంమీది నుండి లేవలేదు. లేవమని గోల పెట్టడానికి భార్య యింట్లోలేదు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్ళింది అది ధైర్యం! ఆఫీసు పదిగంటలకు. ఇప్పటి నుండీ లేచి యేం చేయాలి గనుక!

నిరంజన్ దృష్టిలో తెల్లగా తెలవారాక కూడా దుప్పటి కప్పుకుని, ఎడుకోవడంలో వున్న సుఖం యెందులో నూ లేదు.

ఆ సమయంలో కాలింగ్ బెల్ మ్రోగడం చెప్ప చిరాకనిపించింది. కానీ తప్పదుగా.

లేచి తలుపు తీశాడు! టెలిగ్రాం మెసెంజర్!!

'ఉదయాన్నే యీ టెలిగ్రాం యేమిటీ' అనుకుంటూ సంతకం చేసి కాగితం తీసుకుని, విప్పదీసి చూశాడు.

'భాగ్యమ్మ సీరియస్. స్టార్ట్' – రాఘవ.

నిరంజన్ గొల్లున యేడవ బోయి ఆగాడు.

'అసలు యెవరీ భాగ్యమ్మ?' అని సందేహం వచ్చింది 'టెలిగ్రాం తనకేనా యింతకూ?' అనుకుని అడ్రసు చూశాడు. ఒక్క అక్షరమూ తప్పకుండా తనపేరూ, అడ్రసూ అంతా వుంది

'ఎవరో భాగ్యమ్మ సీరియస్ అయితే తన కెందుకు టెలిగ్రాం యివ్వాలి? యీ రాఘవగాడు?'

అదిసరే? మరో సందేహం ఈ రాఘవ యెవరు?'

తనకు తెలిసి తన తల్లి, తండ్రుల వైపు బంధువులెవరూ భాగ్యమ్మ పేరు కలిగినవారు లేరు. ఒకవేళ తన భార్య వైపు...? కావచ్చును. దగ్గిరి చుట్టమో, దూరపు చుట్టమో కూడా తెలియదు. వెళ్ళ కుండా వుందామన్నా భయంగానే వుంది. భార్య వైపు చుట్టమై వుంటే, భార్య వూరి నుండి వచ్చాక తప్పకుండా గోల పెడుతుంది. 'మా బంధువులంటే మీ కెప్పుడూ చిన్న చూపే' అని యెత్తి పొడిచి, సాధించి, సమయం వచ్చినప్పుడు బదులుకు బదులు తీర్చుకోక మానదు.

'దగ్గిరి గ్రామమే కనుక ఒకసారి వెళ్ళి చూచి వస్తే పోయేదేమిలేదు. చూచివద్దాం పోనీ!' అనుకున్నాడు నిరంజన్.

వెంటనే ఆఫీసుకు సెలవు చీటీ రాసి తమ వీధిలో నే వున్న తన స్నేహితునికిచ్చి వచ్చాడు.

★ ★ ★ ★ ★

అది బాగా చిన్నగ్రామం భాగ్యమ్మ యిల్లు కనుక్కోవడం పెద్ద కష్టం కాలేదు! అయితే అసలు కష్టం యేమిటంటే నిరంజన్ వెళ్ళే టప్పటికే భాగ్యమ్మ వెళ్ళిపోయింది పైలోకాలకు!

అక్కడ తన తల్లివైపు బంధువులు ఒకరిద్దరు కనిపించడంతో నిరంజన్ సందేహం తీరిపోయింది! భాగ్యమ్మ తన తల్లివైపు బంధువన్నమాట! వాళ్ళతో, వీళ్ళతో మాట్లాడిన మాటలలో తెలిసింది ఆమె తన తల్లికి అక్క వరస అవుతుందని

అక్కడ చేరిన అందరూ నొచ్చు కున్నారు నిరంజన్ ఆవిడ బ్రతికుండగా రానందుకు.

"కళ్ళు మూసేదాకా నీకోసం కలవరిస్తూనే వుంది, పాపం!" అన్నాడొకాయన

భాగ్యమ్మకు చెప్పుకోదగ్గ ఆత్మీయు లెవరూ లేరుట! ఆస్తి వుంది. అనుభవించేవాళ్ళు లేరు. సంతానమూ లేదు కనుక. అయినా డబ్బు విషయంలో మహాలోభి -అందరికీ వడ్డీకి అప్పులిస్తూ, ఖచ్చితంగా వసూలు చేసుకునేది. ఆ డబ్బంతా బ్యాంకుల్లో మూలగడమే తప్ప, పైసా ఖర్చు పెట్టేది కాదు చివరి రోజులలో ఆమె యించుమించు తాను అప్పులిచ్చిన అందరి దగ్గరా వసూలు చేసేసింది. ఇవీ భాగ్యమ్మ గురించి నిరంజన్ తెలుసుకున్న వివరాలు.

తనకు వారసు లంటూ లేరు గనుక, వరుసకు చెల్లెలు కొడుకైన నిరంజన్‌కు తన ఆస్తినంతా యిచ్చి పోవాలని ఆమె కోరిక. చివరి క్షణం దాకా 'వనజమ్మ కొడుకు నిరంజన్' అని కలవరిస్తూనే వుంది. ఆమె బ్రతికుండగానే నిరంజన్ వచ్చి వుంటే తన చేతి మీదుగా అతనికి అంతా అప్పజెప్పి నిశ్చింతగా చనిపోయి వుండేదిటపాపం!'


ఇదీ అక్కడ చేరిన కొందరు అన్నమాటలు

ఇంచుమించు అందరూ దీన్ని సమర్థించారు. నిరంజన్ కన్నా దగ్గర బంధువెవరూ ఆమెకు లేరు కనుక అది నిజమే అయివుంటుందన్నారు



కొందరయితే భాగ్యమ్మకు అటువంటి అభిప్రాయమే వుండేదని తమ చెవులతో

విన్నంత నమ్మకంగా చెప్పారు. 'ఈ పాటికి ,దానికి కావలసిన యేర్పాట్లు చేసి పెట్టి వుంటుందనీ, నిరంజన్ అదృష్ట వంతుడనీ' అన్నారు



భాగ్యమ్మ వ్యవహారాలన్నీ చూచిపెట్టడానికి ఆ వూర్లోనే వరదయ్య అని ఒకాయన వున్నాడు. అతను సమయానికి వూర్లో లేడు. అతను యేవూరికి వెళ్ళాడో అతని యింట్లోవాళ్ళు కూడా చెప్పలేక పోయారు. అందువలన అతనికి భాగ్యమ్మ మరణం గురించి కూడా తెలుపలేక పోయారెవరూ. ఇవాళో, రేపో అతను వచ్చేస్తాడు. రాగానే అన్ని వివరాలు తెలిసిపోతాయి.

తనకు యింత ఆస్తిని కట్టబెట్టాలని కంకణం కట్టుకున్న భాగ్యమ్మ మీద నిరంజన్‌కు 'అర్జెంటు'గా కొండంత అభిమానం పుట్టుకొచ్చింది.

"పెద్దమ్మా! ఇంకోరోజు ఆగలేక పోయావా! నేను వచ్చేసరికి వెళ్ళిపోయావే!ఏమిటంత అర్జెంటు పనులు నీకు పై లోకంలో ?" అని భోరున యేడ్చినట్టు యేడ్చాడు. చుట్టూ వున్న వాళ్ళు అతడిని ఓదార్చినట్టే ఓదార్చారు.

"ఇలా యెవరికి వారు యేడుస్తూ కూర్చుంటే పనులెలా అవు తాయి? కావలసిన కార్యం చూడండి". అని సలహా యిచ్చాడొకాయన.

హాస్య కథ

"**అ**విడకు కావలసిన వాడు వచ్చేశాడు **కదా! అతనే** చూస్తాడన్నీ". అని **తప్పు**కున్నారు అందరూ.

నిరంజన్ పళ్ళు నూరుకుని, తన **మెడలో** గొలుసును **అమ్మి**, ఆ డబ్బుతో **అన్ని** పనులూ కానిచ్చాడు. పనిలో పనిగా భార్య పుట్టింటికి టెలిగ్రాం యిచ్చాడు. 'వెంటనే బయలుదేరి రమ్మ'నీ, 'వచ్చేటప్పుడు మామగారిదగ్గర వెయ్యి రూపాయలు పట్టుకురమ్మ'నీ కూడా!

ఆ విధంగా భాగ్యమ్మ శవం ఘనంగా కాటికి బయలు దేరింది

"ఎంత అభిమానం యితనికి తన పెద్దమ్మంటే!" అని ఆశ్చర్య పోయారు కొందరు.

"రాగానే అసలు యీవిడ నాకేమవుతుందని అడిగిన వాడు ఆస్తి వస్తుందని తెలిశాక యెంత అభిమానం కురిపిస్తున్నాడు!" అంటూ వేళాకోళం చేశారు కొందరు.

ఎవరేమనుకున్నా నిరంజన్ నిజంగా బాధపడ్డాడు. భాగ్యమ్మ చనిపోయినందుకు కాదు. ఆవిడ బ్రతికుండగా తాను వచ్చి వ్యవహారం "సెటిల్" చేసుకునే అవకాశం లేకపోయినందుకూ, అసలు యిలాంటి పెద్దమ్మలు అంటూ వొకరు వున్నట్టు చనిపోయిన తన తల్లి తనతో యెప్పుడూ మాట వరుసకైనా చెప్పనందుకూ.

పది రోజులూ గడిచాయి.

దినం కూడా యేలోటూ లేకుండా, అందరూ ముక్కుపై వ్రేలుంచుకునేలా వైభవంగా చేశాడు నిరంజన్. వచ్చిన జనాలందరూ వెళ్ళిపోయారు.

అంత పెద్ద యింట్లో నిరంజన్, భార్య, పిల్లలతో బిక్కు బిక్కు మంటూ వున్నాడు./

తరువాత రెండురోజులకు దిగాడు వూర్లోకి వరదయ్య. రాగానే భాగ్యమ్మ చనిపోయినందుకు విచారించాడు నిరంజన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నాడు.

"నిరంజన్ బాబూ! మీ కోసం భాగ్యమ్మ చివరిరోజులలో చాలసార్లు కలవరించింది. కానీ మీ అడ్రసు తెలియక నేను యేమి చేయలేకపోయాను. చివరికి నేను వూర్లో లేని సమయంలో యెవరి ద్వారా మీ అడ్రసు కనుక్కుందో, పాపం! మీకు టెలిగ్రాం యిప్పించినట్టుంది కానీ మీరు వచ్చే దాకా ప్రాణాలతో వుండలేక పోయింది".

నిరంజన్ విచారంగా మొహం పెట్టాడు.

"వరదయ్యగారూ! మా అమ్మకూడా పెద్దమ్మ గురించి చాలసార్లు చెప్పింది ఎప్పటికప్పుడు పెద్దమ్మను చూడ్డానికి రావాలనే అనుకునేవాడిని. కానీ వుద్యోగం గొడవలు, సంసారం గొడవలు నన్ను యెక్కడికీ కదలనీయలేదు. లేకుంటే యీ వయసుపై బడ్డ కాలంలో పెద్దమ్మను యిలా వొంటరిగా వుండనిచ్చే వాడినేకాను" అని కోశాడు నిరంజన్.

"నిజమే. మనం మన స్వంత వ్యవహారాలలో తలమునకలవుతున్నప్పుడు మనకు చాల కావలసిన వాళ్ళు కూడా గుర్తుండరు కానీ అవతలి

యువతీ కవిత!

వారసత్వం

అరక్షణం క్రితం
నీ అంతరంగాన్ని
విచ్ఛిన్నం చేసిన
వాగ్బాణాన్ని
అదను చూసి
ఎదుటి మనసుకి
ఎక్కుపెడుతున్నావ్!
యిది
వానర వారసత్వమా!
కాదు కాదు
అసురుల అంశమే!

—వడ్లమూడి దుర్గాంబ

ఏడు(పు)

పుట్టుకతోనే
శిశువు ఏడుస్తుంది
పోయిన వాణ్ణి చూసి
ఉన్నవాడు ఏడుస్తాడు
ఏడు . ఏడు ఏడు
అంటూ
మనం ఏడవాల్సిందే
కానీ..
ఆ ఏడు(పు) మాత్రం

తొణకదు బెణకదు

—పెండేకంటి ఆంజనేయులు

స్నేహం...

ఒక అంబర హర్మ్యం
దాన్ని ఏ 'గోపురమూ' ఎక్కలేదు'
ఒక కాంతి వేగ సుదూర తీరం
దాన్ని ఏ 'చర్చీ' చూడలేదు'
ఒక అద్వైత లేఖనా చిత్రం
దాన్ని ఏ 'మసీదూ' విశ్లేషించలేదు'
వాదోపవాదాల వేద రహితం'
అధికారాలు అధిష్ఠించలేని
సుమసింహాసన సహితం'
అహంకారాలు భేదించలేని
స్వేచ్ఛాయుత సత్యవ్రతం'
నిర్వచనం 'ఇది' అని
చెప్పలేని ఆత్మీయత'
ప్రేమానురాగాలు పెనవేసుకున్న
ఆర్ద్రత'
దీని వెల "యింత' అని
నిర్ణయించలేని మానవత'
కులమత వైషమ్యాలు కాని
సౌహార్ద - సమత- మమత'
ఒక కాంతి లగ్నం - స్నేహం'
ఒక క్రాంతి నగ్నం - స్నేహం''
ఒక శాంతి యజ్ఞం - స్నేహం'''

—రాపోలు పరమేశ్వరరావు



సంకరం

నాడు
మహాత్ములు నాటిన
స్వాతంత్ర్య బీజం.
మొలకెత్తింది!
కానీ...
నేడు –
విస్తరించిన
ఈ దేశ మహావృక్షం
స్వార్థంతో కూడిన హైబ్రిడ్
విత్తుల్నే
రాలుస్తోంది!

– గోలీ గురుప్రసాదరావు

నకిలీ

ప్లాస్టిక్ పూలకు
పుష్ప విలాపం వర్తించదు!
గ్లిజరిన్ కళ్ళకు
కన్నీటి బాధ కన్పించదు!

– అడిగోపుల వెంకటరత్నమ్

యుగేయుగే!

పితాశ్రీ ప్రశ్నించాడు
పుత్ర రత్నాన్ని–
'ఇంకెన్నాళ్ళురా
రోడ్ల మీద గస్తీలు
మెట్రిక్యులేషన్‌తో
ముప్ఫయ్ సార్లు కుస్తీలు?'
అది విన్న సుపుత్రుడు
ఫిలాసఫికల్‌గా నవ్వి
అన్నాడిలా–
"మార్చాయ లిఖితం
సెప్టెంబరాయ పునఃలిఖితం
యూనివర్శిటీ పోషనార్థాయ
సంభవామి యుగేయుగే"

– జో గారావ్ గుండాన

దిష్టి

గంగమ్మ చూపు
నిరంతరం
దున్నపోతుపై ఉన్నట్టే–
అత్త చూపు
అనుక్షణం
కోడలిపై కూడి ఉంటుంది.
అత్త దిష్టిబొమ్మ
మామ విరిగిన కొమ్మ
భర్త వాజమ్మ.
దున్నపోతు నెత్తురుతో
గంగమ్మ శాంతిస్తుంది
కోడలి కన్నీటితో
దిష్టిబొమ్మలకు ఉపశాంతి

– కాణిపాకం లింగన్న

పెద్దమ్మ ఋణం

వాళ్ళకు అదంతా ఆలోచించే ఓపిక వుండదు. తమను మనం నిర్లక్ష్యం చేశామనే అనుకుంటారు. అది సహజం. భాగ్యమ్మకు తన బంధువు లెవరిపైనా యే అభిమానమూ లేదు. ఆమెను యీ వయసులో కూడా యెవరూ తమతో వుంచుకుని చేయలేదని ఆమెకు చాల కోపం. కావలసినంత ఆస్తి వుండీ అసంతృప్తిగానే బ్రతికింది. తను బ్రతికుండగానే తను యిచ్చిన అప్పులన్నీ వడ్డీతో సహా వసూలు చేసింది. అందులో తనవాళ్ళూ, పరాయి వాళ్ళూ అని తేడా చూపలేదు ఇప్పుడు తన మొత్తం ఆస్తి మద్రాసులోని ఒక అనాథ శరణాలయానికి రాసేసింది"– ఏదో సామెత చెప్పినట్లు దాయాదులకి ఒక్క పైసా వుంచిందికాదు.

నిరంజన్ గ్రుడ్లప్పగించి చూస్తూ, వింటున్నాడు. అతని కళ్ళ ముందు అమ్ముడుపోయిన గొలుసూ, మామగారికి యివ్వాల్సిన వెయ్యి రూపాయలూ మెదల సాగాయి.

నిరంజన్ భార్య మతి పోయినట్టు చూడసాగింది.

భార్య మొహం చూడ్డానికి కూడా భయపడ్డాడు నిరంజన్. వరదయ్యనే చూస్తున్నాడు.

"భాగ్యమ్మ మీ అమ్మకు యెప్పుడో వెయ్యి రూపాయలు అప్పుగా యిచ్చిందట. అది వడ్డీతో సహా యిప్పుడు రెండు వేల దాకా అయివుంటుంది. ఆ పత్రం చూపించి మీ దగ్గర నుండి ఆ అప్పు వసూలు చేయాలనీ, అదొక్కటే తనకు తిరిగి రాకుండా మిగిలి పోయిన అప్పనీ చాల సార్లు చెప్పి బాధపడింది. తను అప్పు యిచ్చిన వాళ్ళెవరినీ ఆమె వదల దలచుకోలేదు. అలాగే సాధించింది కూడా, ఒక్క మిమ్మల్ని తప్ప. తను చనిపోయేలోగా మీ నుండి కూడా వసూలు చేసేస్తానని చెప్పేది. కానీ, చనిపోయాక తన అంత్యక్రియలకు మీ చేత ఖర్చు పెట్టించి తన ఋణం వసూలు చేసుకుంది ఆమె ఆత్మ. మీరెలాగూ రెండువేల దాకా ఖర్చు పెట్టానంటున్నారు. మీకు దానిని తిరిగి యివ్వగలిగిన వాళ్ళెవరూ లేరు. ఆవిడ వీలునామాకు సంబంధించిన కాగితాలను మద్రాసులోని ఆ అనాథ శరణాలయాధికారులకు అప్పచెప్పి రావడానికే నేను యిన్నాళ్ళూ వెళ్ళింది. నా స్వంత పనులు కొన్ని చూచుకుని తిరిగి వచ్చేటప్పటికి ఆలస్యమైంది. ఇక యిక్కడ భాగ్యమ్మదంటూ ఒక పూచిక పుల్ల కూడా లేదు. ఈ యింటిని కూడా దీన్ని కొన్నవాడు వచ్చి యివాళో, రేపో స్వాధీనం చేసుకోబోతున్నాడు. కాబట్టి మీరూ యివాళే మీ వూరికి బయలు దేరడం మంచిది. మీరు వెళ్ళేముందు నాకు చెప్పారంటే, వచ్చి యింటికి తాళం వేస్తాను. ఇక సెలవు" అని చెప్పి వుత్తరీయాన్ని ఒకసారి దులిపి, పైన వేసుకుని బయలుదేరాడు వరదయ్య.

"పెద్దమ్మా! ఇంత ద్రోహం చేస్తావా!" అని నిజంగానే యేడ్చాడు నిరంజన్ యిప్పుడు. ●

సౌందర్యదీపం

చల్లా ఝాన్సీరాణి



కంటి వ్యాయామం

శరీరంలోని అన్ని అవయవవాలకీ అవసరమైనట్లే కళ్ళకి కూడా వ్యాయామం కావాలి వ్యాయామానికి ఏ సమయమైనా ఫర్వాలేదు కానీ ఉదయమైతే మంచిది ఎందుకంటే అప్పటికి మీ కళ్ళు అలసిపోయి వుండవు వ్యాయామం మీ కళ్ళకి శ్రమని తగ్గించి రిలాక్సయేలా చేస్తుంది

వ్యాయామం చేసే విధానం.

1 నేలమీద నిటారుగా కూర్చుని చూపును ఎదురుగా వున్న గోడ మీద కేంద్రీకరించండి తల కదల్చకుండా నెమ్మదిగా పైకి అంటే సీలింగ్‌కేసి చూపు మరల్చండి అలాగే రెండు క్షణాలుంచి నెమ్మదిగా కిందికి దించండి ఇలా పది, పన్నెండు సార్లు చేయండి

2. తల కదల్చకుండా చూపుని పూర్తిగా కుడి వేపుకి సారించి రెండు క్షణాలు అక్కడే నిలపండి తర్వాత మెల్లగా మామూలు స్థానానికి తెచ్చి చూపును పూర్తిగా ఎడమవేపుకి తిప్పండి ఇలా ఆరుసార్లు చెయ్యండి

3.కంటిఎడమ కొస నుంచి ప్రారంభించి గుండ్రంగా తిప్పాలి. అంటే క్లాక్‌వైజ్‌గా, అలా కుడి కొస నుంచి - యాంటీక్లాక్‌వైజ్‌గా ఎనిమిదిసార్లు తల కదల్చకుండా చెయ్యాలి.

4. దృష్టిని ముక్కు చివరి భాగం మీద కేంద్రీకరించండి. ఇరవై సెకెన్లపాటు అలానే ఉంచి దృష్టిని మామూలు స్థితికి తీసుకురండి. ఇలా రోజుకి మూడు నాలుగుసార్లు చెయ్యాలి. ఈ ఎక్సర్‌సైజ్ మీలో నిగ్రహ శక్తినీ, ఆత్మవిశ్వాసాన్నీ పెంచుతుంది.

5 చీకటి గదిలో వెల్లికిలా పడుకుని కాళ్ళని మెల్లగా పైకి లేపి గోడకాన్చండి కాళ్ళని వీలైనంత పైకి తీసుకెళ్ళండి. ఈ స్థితిలో కాళ్ళు తలకన్నా బాగా ఎత్తుగా ఉండడం వల్ల- గుండెకీ- ముఖానికీ ముఖ్యంగా కళ్ళకి రక్త ప్రసరణ బాగా జరుగుతుంది

ఈ ఎక్సర్‌సైజ్ కళ్ళకి కావలసిన చల్లదనాన్నీ- విశ్రాంతినీ ఇస్తుంది ఈ భంగిమలో మూడు నుంచి ఐదు నిముషాల వరకూ ఉండండి.

ప్రతి వ్యాయామానికీ మధ్య ఓ నిముషం పాటు కళ్ళు మూసుకొని రిలాక్స్ అవ్వాలి

కళ్ళ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు

1. తగినంత నిద్ర మీ కళ్ళని ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది

2 ఉదయాన్నే తేనె- నిమ్మరసం కలిపిన గోరు వెచ్చని నీళ్ళు తాగడం వల్ల మీ కళ్ళు ప్రకాశవంతంగా మెరవడంతో పాటు ఉదర సంబంధమైన రుగ్మతలు కూడా నశిస్తాయి

3. రాత్రి పడుకొనే ముందు ఓ కప్పు వెచ్చటి పాలు తాగండి అది మీ కళ్ళకి హాయిగా నిద్రొచ్చేలా చేస్తుంది

4 రోజుకి కనీసం తొమ్మిది గ్లాసుల నీళ్ళు తాగండి దీని వల్ల కళ్ళు ఆరోగ్యవంతంగా మెరుస్తాయి అలాగే మీ చర్మం కూడా నిగనిగలాడుతుంది.

5. ఎక్కువగా అలసిపోయినప్పుడు దూదిని గుండ్రని ప్యాడ్స్‌లా చేసి- చల్లటి నీళ్ళలో కొన్ని రోజ్ వాటర్ చుక్కలు వేసి దూదిని ఆ నీళ్ళలో ముంచి- పిండి- పది నిముషాలపాటు కళ్ళ మీద ఉంచుకోవాలి.

6. అలాగే నిద్ర సరిపోనప్పుడు వెచ్చటి టీనీళ్ళలో తడిపిన దూదిని కళ్ళ మీద వేసి పదిహేను నిముషాలపాటు ఉంచుకోండి.

7 కళ్ళ చుట్టూ వున్న నల్లటి వలయాలూ ముడతలూ పోవాలంటే బంగాళాదుంపను పల్చటి ముక్కలుగా తరిగి- చాలా పల్చగా వున్న గుడ్డలో కట్టి కళ్ళ మీదుంచి పదిహేను నిముషాలుంచాలి ఇలా చెయ్యడం వల్ల వలయాలు మాయమవడంతో పాటు కంటికి విశ్రాంతి కూడా దొరుకుతుంది.

8. కళ్ళ మంటలు- ఎర్ర జీరలు పోవాలంటే- దోసకాయ ముక్కల్ని కంటి మీద ఉంచుకోవాలి అలాగే దోస రసాన్ని కంటి చుట్టూ రాసుకోవడం వల్ల నల్లటి వలయాలు పోతాయి ఇదే విధంగా క్యాబేజి రసం కూడా కళ్ళ చుట్టూ ఉన్న నల్లటి వలయాల్ని పోగొడుతుంది

9. కంట్లో నలకపడినప్పుడూ- కంటిని శుభ్రపర్చుకోవాలనుకున్నప్పుడూ స్వచ్ఛమయిన ఆముదంలో 'ఐడ్రాపర్'ని ముంచి ఒక్క చుక్క కంట్లో వేసుకోండి. అర నిముషం పాటు కళ్ళనలాగే మూసుకొని ఉంటే కంట్లోని నలకలు బయటికొచ్చేస్తాయి

ఆముదం అంటడం వల్ల కనురెప్పలు బాగా పెరుగుతాయి. రాత్రి పడుకొనే ముందు కనుబొమ్మలకీ- రెప్పలకీ కొంచెం ఆముదం రాసుకోండి ఒత్తుగాపెరుగుతాయి

10 ఐ డ్రాప్స్ వాడే ముందు ఎక్స్‌పైరీ డేటు చూసుకోండి స్టాకు మందులు వాడ్డం మీ కంటికి చాలా హానికరం.

11 కొందరు అవసరమున్నా లేకపోయినా కళ్ళ జోళ్ళు వాడుతుంటారు కంటి ముందు ఉండే అద్దం కళ్ళకెప్పుడూ స్ట్రెయిన్ కలుగజేస్తుంది ప్లాస్టిక్ అద్దాలు అసలే వాడకూడదు తప్పని సరై వాడినా మధ్య మధ్యలో వాటిని తీసి కంటికి విశ్రాంతినివ్వాలి

టూ వీలర్స్ డ్రైవ్ చేసేవారు ప్లెయిన్ గ్లాసెస్ వాడ్డం మంచిది అది కూడా కేవలం డ్రైవ్ చేసేటప్పుడే వాడాలి కాలుష్యం నుంచి మీ కళ్ళని రక్షించుకునేందుకు ఇదొక్కటే మార్గం

12 కన్నార్పకుండా దేన్నీ తదేకంగా చూడకూడదు. అలా చేస్తే కళ్ళు త్వరగా అలసిపోతాయి మంటగా కూడా ఉంటాయి కళ్ళు మూసి- తెరవడం అనే చర్య కనుగుడ్డుకి లూబ్రికేటివ్‌గా పనిచేస్తుంది దృష్టికి స్పష్టతనిస్తుంది

13 ఎట్టి పరిస్థితుల్లోనూ కళ్ళని నలపకూడదు దీనివల్ల కళ్ళు ఎర్రబడే ప్రమాదముంది తాత్కాలికంగా కళ్ళ దురదల నుంచి రిలీఫ్ కావాలనుకుంటే ఐస్ ముక్కల్ని కళ్ళ మీద ఉంచండి.

14 కళ్ళలో నలకలు పడ్డప్పుడు హ్యాండ్ కర్చీఫ్‌తో తీసే ప్రయత్నం చేస్తుంటారు చాలామంది దీనివల్ల సున్నితమైన రక్తనాళాలు దెబ్బతింటాయి చల్లటి నీళ్ళలో కంటిని కడగడం ఒక్కటే దీనికి పరిష్కారం

15 అవసరం ఉన్నా లేకపోయినా కొందరు వ్రేళ్ళని కంట్లో పెట్టుకుంటూ ఉంటారు ఇది చాలా దురలవాటు ఉదయం లేస్తూనే కూడా కళ్ళని చేత్తో శుభ్రం చేసుకుంటూ వుంటారు దీనివల్ల కళ్ళు స్ట్రెయిన్ ఆవడంతో పాటు చేతులకున్న మురికి కళ్ళలోకి వెళ్ళిపోతుంది అందుకే ఉదయాన్నే కళ్ళని చల్లని నీళ్ళతో కడుక్కోవాలి చిన్న పిల్లలు తెలిసీ తెలియక కంట్లో వేళ్ళు పెట్టుకుంటూ ఉంటారు వాళ్ళ చేతులు అవకాశమున్నప్పుడల్లా కడిగి తుడుస్తుండాలి

16. మేకప్ వేసుకునేటప్పుడు కళ్ళలోకి క్రీములూ- పౌడరు పోకుండా జాగ్రత్తపడండి

17 కళ్ళ కింది చర్మం ఉబ్బిపోయి సంచుల్లా ఎర్పడినప్పుడు కళ్ళు బాగా వాచిపోయినప్పుడూ- ఉప్పుని చిక్కటి పాలలో కలిపి కంటి చుట్టూ రాసుకోండి పదిహేను నిముషాలయాక చల్లటి నీళ్ళతో కళ్ళని కడిగేయండి

●

షాలాక్షుని షైరీ

ఏనుగును సహితం చంపగల విషనాగు!

భారత దేశం– బర్మా– థాయిలాండ్‌లలో మాత్రమే వుండే రాజనాగం అనే పాము సుమారు అయిదు మీటర్ల పొడవుంటుందట ఇది సునాయాసంగా అయిదడుగుల ఎత్తు వరకూ తన పడగను ఎత్తి నిలపగలదట దీని విషం చాలా భయంకరమైనదట ఏనుగైనా సరే ఒకే కాటుతో చనిపోతుందట

కాగితం తయారీలో వృక్ష సంపద ఖర్చు!

మనం దినం చదివే దిన పత్రిక వంటి వో వెయ్యి పత్రికలకయ్యే కాగితం తయారీకి మూడు వెదురు చెట్లు రెండు యూకలిప్టస్ చెట్లు ఖర్చవుతాయట 500 ఎక్సర్‌సయిజు పుస్తకాలు తయారు కావానికి 4 వెదురు చెట్లు 2 యూకలిప్టసు చెట్లు ఖర్చవుతాయట దేశంలో ఏటికి కావాల్సిన పన్నెండు లక్షల టన్నుల కాగితం కోసం ఎన్ని లక్షల చెట్లు నరకబడు తున్నాయో, ఖర్చవు తున్నాయో కదా!

ఉయ్యాలలో పెళ్ళిళ్ళు!

రాజస్థాన్‌లో యిప్పటికీ బాల్య వివాహాలు అమలులో వుండనే వున్నాయట వీరు తమ పిల్లలు వుయ్యాలల్లో వుండగానే పెళ్ళిళ్ళు చేసేసి అమ్మయ్య అనుకుంటారట ప్రతి యేడూ అఖాతీజ్ అనే పర్వదినాన్న సుమారు 30 నుంచి 40 వేల పెళ్ళిళ్ళు జరుగుతాయట వీటిలో 90 శాతం పదేళ్ళ లోపు వయస్సు వారి పెళ్ళిళ్ళేనట వీటిలో కొన్ని వుయ్యాలలో పాపల పెళ్ళిళ్ళు కూడా వుంటాయట వారి మనస్సులు గానీ, నమ్మకాలు గానీ ఏ చట్టాలూ మార్చలేవు కదా!

అల్లుడ్ని చంపిన మామ

తిరుచెంగోడుకు చెందిన 25 ఏళ్ళ సరసు అనే ఆమె మొగుడు 30 ఏళ్ళ కందసామి అదే వూరుకు చెందిన సరస్వతి అనే ఆమెతో రహస్య సంబంధం పెట్టుకున్నాడట ఈ సందర్భంగా మొగుడూ పెళ్ళాలకు చాలా సార్లు పోట్లాటొచ్చేదట ఒక రోజు ఎద్దును అమ్మే సందర్భంగా కందసామికి అతని మామగారు సెంగోడ గవుండరుకు వాగ్వాద మయిందట కందసామి కోపంతో మామగారిని చితుక కొట్టాడట మామగారు చేతికందిన వో కర్ర తీసుకుని అల్లుణ్ని చావ బాదాడట కందసామి పరుగెత్తి పోతూంటే వెంటబడి అతిక్రూరంగా కొట్టి చంపేశాడట

కంప్యూటర్‌కి నైలాన్ ఎలర్జీ!

అన్ని అత్యద్భుత మహాద్భుతాలు చేసే కంప్యూటరు నైలాను బట్టలు చూస్తే తెల్లముఖం వేస్తుందట నైలాను చీరో గౌనో తొడుక్కున్న అమ్మాళ్ళు దగ్గరకు రాంగానే ఎంత గొప్ప కంప్యూటరయినా కన్ఫ్యూజయి పోతుందట నైలాను బట్టల రాపిడికి వ్యుత్పత్తయ్యే విద్యుత్తే దీనికి కారణమట ఈ విషయం ఇంగ్లండ్ లీడ్స్ విశ్వ విద్యాలయపు మేధావులు వెల్లడించారట

ఆరు దశాబ్దాలకు గమ్యం చేరిన ఉత్తరం

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన బాలిసి అనే వూళ్ళో పోస్టు చేసిన వో వుత్తరం హరియానాకు చెందిన కురుక్షేత్ర అనే వూరుకు కేవలం 62 సంవత్సరాల తరువాత చేరిందట 1922వ సంవత్సరంలో పోస్టు చేసిన ఆ వుత్తరం 1984 జూలై 12వ తేదీన చేరిందట ఆహా ఆ పోస్టల్ శాఖ వారన్నేళ్ళు ఆ వుత్తరాన్ని వుయ్యాల వూపుతూ ఎలా కాపాడారో కదా!

●

ఇటీవల విజయవాడ మొగల్రాజపురంలోని శ్రీ వెంకటేశ్వర నర్సింగ్‌హోమ్‌లో వేజెళ్ల గ్రామానికి చెందిన శ్రీమతి పి కాశీ అన్నపూర్ణ అనే యువతికి కడుపులో పెరిగిన 8 5 కిలోల బరువున్న కణితిని డా కొడాలి శ్రీరంగనాయకమ్మ శస్త్ర చికిత్సచేసి తొలగించారు ఈ డాక్టర్‌ల టీములో డా రవీంద్రనాద్ రాగూర్ డా ఎస్ గోపీచంద్ డా కె జె ప్రకాష్ డా కిశోర్‌బాబు ఉన్నారు



అన్వేషి

చెక్కిలం విజయలక్ష్మి

(గత సంచిక తరువాయి)

ఒకరి విషయాలు మరొకరికి చెప్పటం సమంజసం కాకపోయినా ఎందుకో మైనా విషయం అత్తయ్యకు చెప్పకుండా వుండలేకపోయాను నిజానికి విషయం ఎవరికో ఒకరికి చెప్పాలనే వుబలాటం కంటే అన్యాయమై పోతున్న మైనాలోని మంచితనం పట్ల నా ఆవేదనే దానికి కారణం

తనలోని తెలివితేటల్ని, మంచితనాన్ని ఇలా నాశనం చేసుకుంటోంది కావాలని చెడును కౌగలించుకుంటోంది అన్నాను చివరగా

ఎవరైనా ఒక పనిని చేశారంటే ఆ పనికి అర్థం వర్తమానంతో మాత్రమే ముడి పెట్టకూడదు భూత కాలపు ప్రభావం దాని మీద వుంటుంది లేదా భవిష్యత్కాలపు అంచనాలకు నాంది అయి వుండవచ్చు మైనా అంత మూర్ఖురాలుగా నాకు కనిపించడం లేదు అంది అత్తయ్య

నీ మాట నిజమే కావచ్చు భూతకాల ప్రభావమే అయినా, భవిష్యత్తుకు సోపానమే అయినా దీని పరిణామం అంత మంచిది మాత్రం కాదు కదా? పోనీ అత్తయ్యా, మైనాకు నీవైనా చెప్పి చూడకూడదూ?'

నిజమే అమూల్యా కానీ దానికి సమయం మించి పోయింది కాయ పలక మారాక పండకుండా ఎవరూ ఆపలేరు ఇప్పుడు మైనాను ఎవరు బాగు చేసేదీ ఏమీ లేదు త్వరలో మైనాయే తన అంకాన్ని ముగించే సూచన కనిపిస్తోంది'

అయితే మైనా తన ప్రవర్తన తనే మార్చుకుంటుందా అత్తయ్యా? నీకేమైనా సూచన ఇచ్చిందా?' సంతోషంగా అడిగాను

అత్తయ్య నవ్వింది పద నీకు చిక్కు తీసి జడ వేస్తాను అంది

* * * *

రెండవ నాటి సాయంకాలం నేను, అత్తయ్య కలిసి పెరటి తోట పని చేశాము కూరల మొక్కల పెంపకంలో అత్తయ్య ఎన్నో సూచన లిచ్చింది త్వరలో కాపుకు వచ్చే మొక్కల పేర్లు సజెస్ట్ చేసింది ఏ మొక్కలకు ఎప్పుడు చీడ పడ్తుందో, దాని కేం చేయాలో, ఎప్పుడు ఏ మందు ఎలా స్ప్రే చేయాలో చెప్పింది మొక్కలకు నీళ్ళు కట్టడంలోని మెళకువలు, నీటి విషయంలో చేసే పొదుపు, మనకు శ్రమ లేకుండా మొక్కలకు నీరు అందజేయవలసిన విధానం వివరించింది

'శృతి రచయిత్రి అన్నావు కదా? సహజంగా రచయితలు ప్రకృతి ప్రియులై వుంటారు. మరి ఇంటి ముందూ, వెనకా ఇంత ఖాళీ స్థలం వుంచుకుని పూల మొక్కలు వేయలేదేం శృతి?" అని అడిగింది అత్తయ్య

చిరంజీవిగారు లాయర్ కదా? ఎప్పుడూ క్లయింట్సు వాళ్ళూ వీళ్ళూ వచ్చి వెళ్తుంటారు వచ్చిన వాళ్ళకు గేట్ వేయాలనే విషయం గుర్తుండదు వచ్చిన వారి వెనకా, పోయిన వారి వెనకా గేట్ వేసే తీరికా శృతికి వుండదు మేకల్లాంటివి వచ్చి ఎంతో శ్రమ పడి పెంచుకున్న మొక్కల్ని నిముషంలో భోంచేస్తాయి ఎన్నోసార్లు ఎంతో ప్రయత్నించి మరెంతో ప్రియంగా మొక్కల్ని పెంచి కళ్ళ నీళ్ల పర్యంతమై మానుకుందట శృతి" అని వివరించాను

"పెరడు వెనక వైపు వుంటుంది కాబట్టి అంతగా రావు అందువల్ల ఇక్కడ కూరల మొక్కలు ఈ మాత్రం వున్నాయి" అన్నాను మళ్ళీ

ఆ మాటా ఈ మాటా మాట్లాడుతూ "ఇంతకూ నీ కాలేజీ సంగతులేం చెప్పావు కావేం!" అంది అత్తయ్య

"ఏమున్నాయ్! మామూలే పాఠాలు, పరీక్షలు అప్పుడప్పుడూ కాలేజీ ఎలక్షన్లు, యానివర్సరీలు, ఇక స్నేహాలు, ప్రేమలు... ' చివరి మాట అని నాలుక కొరుక్కున్నాను.

"ప్రేమలు కూడానా?" చిలిపిగా అడిగింది అత్తయ్య.

కొంచెం బిడియంగా, బెరుగ్గా అన్నాను ప్రేమించటం తప్పా అత్తయ్యా?

'అని ఎవరన్నారు? ప్రేమించటం తప్పయితే ఈ ప్రపంచంలో తప్పు కానిదేదీ వుండదు అయితే ఉప్పు, కప్పురం ఒక్కలాగే వున్నట్లు ప్రేమ, మోజు, ఆకర్షణ ఇలాంటివన్నీ పైకి ఒకే రకంగా కనిపిస్తాయి ప్రేమ అనే భ్రాంతిని కలిగిస్తాయి ఈ భ్రాంతి వల్లనే యువతీయువకులు తప్పటడుగులు వేసి అన్యాయమై పోతూ వుంటారు అంది

నిజమైన ప్రేమను గుర్తించటానికి సులభ మార్గమేదీ లేదా?

బలవంతంగా నవ్వాపుకుంది అత్తయ్య

తీపి ఎలా వుంటుందంటే ఏం చెప్పగలం? రుచి చూసిన వాళ్లకే అర్థమవుతుంది ప్రేమకు నిర్వచనం గానీ, గుర్తింపు లక్షణాలు గానీ ఏమని చెప్పగలం? అది ఎవరికి వారు అనుభవించి తెలుసుకోవలసిందే

ఇంకా తరచి అడగటానికి భయం వేసి అంతటితో ఆగిపోయాను

* * * *

మర్నాడు ఉదయం అత్తయ్యకు వీడ్కోలు ఇవ్వడానికి నేను, మైనా స్టేషన్‌కు వెళ్లాము శృతి కూడా వస్తానంది గానీ వాళ్ల ఇంటి కెవరో బంధువులు రావటం వల్ల ఆగిపోయింది

రైలు అరగంట లేటు

ఓ సిమెంట్ బెంచీ చూసుకుని కూర్చున్నాము అటూ ఇటూ హడావుడిగా తిరుగుతున్న ప్రయాణికుల్ని చూస్తూ పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నాము

హఠాత్తుగా మైనా అంది ఆంటీ, నా మీద మీకు కోపంగా లేదూ?

నేను తెల్లబోయాను మైనా సంగతి అత్తయ్యకు తెలిసిందని మైనా కెలా తెలుసు? ఇప్పుడత్తయ్య ఏమంటుంది?

నేను సిగ్గుతో కుంచించుకు పోయాను

మృదువుగా నవ్వుతూ నీవేం తప్పు చేశావని? అంది అత్తయ్య

నా మనసు కుదుట పడింది

"బోల్డు' అంటూ నవ్వింది మైనా

'చేయకముందే తెలుసా తప్పులని? ఎంతో సాధారణంగా అడిగింది అత్తయ్య

చేయక ముందు తెలుసు చేశాకా తెలుసు

'మరి ఇక నా కోపం గురించి నీ కెందుకూ బాధ?'

ఎందుకంటే సూర్యుడు కదలడు కానీ చూసే కోణాన్ని బట్టి తూర్పు పడమరలకు పయనిస్తూ వుంటాడు నా తప్పులు నీవే కోణంలోంచి చూస్తున్నావో అని" అంది, కొంటెగా

అత్తయ్య మైనా చేతిని అందుకుని నొక్కుతూ "మైనా, . నీవు నాకు చాలా నచ్చావు సుమా" అంది తీయగా నవ్వుతూ

నేను తెల్లబోయాను

తన చేతిని పట్టుకున్న అత్తయ్యా చేతిని అలాగే ఎత్తి పట్టుకుని ముద్దు పెట్టుకుంది మైనా

జరిగిన కథ — 8:అమూల్యకు బెనర్జీ నుంచి ప్రేమలేఖ వస్తుంది. వేరే గదిలో అద్దెకు చేరిన అమూల్యకు శృతి పరిచయమవుతుంది. తిరిగి తన గదికి చేరిన మైనా ఒక చిన్నారి పాపకు తల్లి అని తెలుసుకుని విస్తుపోతుంది అమూల్య. తెలుగు లెక్చరర్ అమూల్యను ప్రేమిస్తున్నట్టు తన కనుమానంగా వుందంటుంది మైనా. వైధవ్యం ప్రాప్తించిన మేనత్త జానకి అమూల్య దగ్గర రెండు రోజులు వుండి వెళ్తుంది.

థేంక్యూ ఆంటీ థేంక్యూ ఎలాట్' అంది

అత్తయ్య మైనా తప్పుల్ని ఏ కోణంలోంచి చూసింది?

మళ్ళీ సంభాషణ మామూలు విషయాలలోకి దిగింది కాసేపయ్యాక మైనా 'ఆంటీకి పళ్ళు తెస్తాను' అంటూ వెళ్ళింది

"అమూల్యా, ఈ సారి శలవులకు మా వూరికి రా" అంది అత్తయ్య

మామయ్య వుండగా వాళ్ళ వూరికి వెళ్ళినప్పటి దృశ్యాలు కళ్ళ ముందు కదిలాయి

మామయ్య ఆత్మీయమైన స్వాగతం, అత్తయ్య ఆదరణ, వాత్సల్యం . పూల నావలా సాగుతూండిన వాళ్ళ సంసారం

అత్తయ్య కేసి నీళ్ళు నిండిన కళ్ళతో చూశాను

అత్తయ్య సముదాయిస్తూన్నట్టుగా నా తల నిమిరింది

మైనా పళ్ళతో వచ్చింది.

అత్తయ్య వెళ్ళిపోయింది

ఇంటికి వస్తూ మైనా అంది "ఆంటీ నా కెంతో నచ్చింది."

"అత్తయ్యకు నీవూ నచ్చావుగా"

"ఊహూ. ఆవిడకు నేను నచ్చకపోయినా నేను ఈ మాటే అని వుండేదాన్ని '

నాకు చాలా సంతోషంగా అనిపించింది

* * * *

అమ్మ ఉత్తరం వ్రాసింది

" నీవు ఇక్కడ వదిలేసిన చీరెలన్నీ కమల, విమల తీసికెళ్ళారు, నీ కిష్టం లేక వదిలేశావనీ, ఇక కట్టుకోవనీ నీవు వదిలేసిన కారణం చెప్పినా వాళ్ళు వినిపించుకోలేదు చిన్న దాని బట్టలు తీసుకోవడానికి వాళ్ళకు సిగ్గెలా లేకపోయిందోనని నాకు చాలా బాధగా అనిపించింది మాకేం బట్టలు లేక తీసుకోలేదు మా భర్తలు పెద్ద హోదాలలో వున్నారు అన్న భావాన్ని వ్యక్తం చేశారు వాళ్ళ ధోరణి నీ బట్టలు తీసికెళ్ళటం అంటే నిన్నేదో వుద్ధరించినట్టుగా వుంది పెద్ద వాళ్ళు, మా తర్వాత నిన్ను చూసుకోవలసిన వాళ్ళు ఇలా ప్రవర్తిస్తూంటే నీ భవిష్యత్తు పట్ల నాకు చాలా ఆందోళన కలుగుతోంది అమూల్యా, నీకు పెళ్ళి చేయాలని వుంది

ఈ ధోరణిలో వ్రాసింది


నేను అక్కడ వదలి వచ్చిన చీరెలు తక్కువేమీ కావు తక్కువ వేమీ కావు చిన్నదాన్ని, చదువుకుంటూన్న దాన్ని అని నాన్నగారు ఎక్కడికి వెళ్ళినా కంటికి నదురుగా కనిపించిన చీరెలన్నీ తెచ్చేవారు అమ్మ సరేసరి

గట్టిగా నిట్టూర్చాను. పెద్దవాళ్ళు, అన్నివిధాలా అమరిన వాళ్ళు వాళ్ళే ఇంత కక్కుర్తిగా ప్రవర్తిస్తే వాళ్ళ అన్యాయాన్ని ఎత్తి చూపడానికి నాకే సిగ్గనిపించింది

* * * *

మొదటి సంవత్సరం పూర్తి అయింది పరీక్షలు కూడా అయిపోయాయి

ఈ మధ్య- అంటే - సంవత్సరం పూర్తయి శలవులకు వూరికి వెళ్ళవలసిన రోజులు దగ్గర పడుతూ వుంటే నీళ్ళు కట్టిన రోజా నవనవ లాడిన మొక్క, రోజు రోజుకూ తేమ తగ్గుతూ గుండెలు ఎండుతూ వడలిపోవటం ప్రారంభించినట్టుగా అవుతోంది నా మనసు! ఎందుకిలా అవుతోంది? నా మనసనే మొక్కకు ఇక్కడ ఉదకంగా వుపయోగపడిన విషయం ఏది? ఎంత ఆలోచించినా అంతుబట్టలేదు



పరీక్ష లయిపోయినా సరదాగా నాలుగు రోజులు గడుపుదామని వెంటనే వూరికి వెళ్ళిపోనివ్వలేదు శృతి

"శలవుల్లో ఎక్కడికి వెళు_న్నావ్?" అని అడిగాను మైనాను

మైనా తన కెవరూ వున్నట్లు ఎప్పుడూ చెప్పలేదు ఈ సంవత్సర కాలంలో జాలీ ట్రిప్స్ వెళ్ళింది గానీ బంధువుల ఇంటికంటూ ఎప్పుడూ వెళ్ళలేదు

ఎక్కడి కని వెళ్ళను? నేను అనాధను అని నాకు దిగుల్లేదు ఎక్కడికి వెళ్ళినా, ఎలా తిరిగినా అడిగే నాథుడు లేడని మాత్రం సంబరంగా వుంటుంది అంది నిర్లక్ష్యంగా భుజా లెగుర వేసూ_

నేను కాసేపు మౌనం వహించాను తర్వాత అన్నాను అయితే మా వూరికి వెళ్దాం రా"

"ఊహూ జయ్‌సింగ్ నార్_ వెళ్దామంటున్నాడు'

నేనేమీ అనలేదు

తర్వాత నాకు హఠాత్తు_గా సుచరిత గుర్తు_కు వచ్చింది

'మైనా, సుచరితను చూసి వద్దాం అన్నాను

మైనా ఉలికిపడిన దానిలా దిగ్భ్రాంతితో నాకేసి చూసింది ఆశ్చర్యంతో పెద్దవైన ఆ కళ్ళలో తానెన్నో రోజులుగా ఆతృతగా ఎదురు చూసూ_న్న విషయం, అయినా జరగదని అనుకుంటూన్న విషయం, అది తెలిసినా జరగాలని ఆశిసూ_న్న విషయం అనుకోకుండా జరిగినప్పటి ఆనందం తాండవిసో_ంది

చాలా సేపటికి ఆ దిగ్భ్రాంతి నుండి కోలుకుంది మైనా అస్పష్టంగా ఏదో గొణిగింది థేంక్యూ థేంక్యూ ఎలాట్' అన్నట్లుగా అనిపించింది నాకు

సాయంకాలం కొంచెం త్వరగా, నీరెండ తగ్గక ముందే అనాథ శరణాలయానికి బయలుదేరి వెళ్ళాము దారిలో బిస్కట్స్, బొమ్మలు కొంది మైనా మైనా వెంట వేనిటీ బ్యాగ్ తెచ్చుకుంది అందులో డబ్బు వుందనీ నాకు తెలుసు అయినా ఎందుకో నా దగ్గర డబ్బు తీసుకుని ఇచ్చింది షాపులో

"అమ్మా, ఈ డబ్బు నేను నీకు తిరిగి ఇవ్వలేనేమో అంది

అయోమయంగా చూసూ_ పరవాలేదు అన్నాను

మేము వెళ్ళి విజిటర్స్ రూంలో కూర్చున్నాము మైనా లోపలికి కబురు పెట్టింది

కాసేపటికి ఆయా లాంటి ఓ స్త్రీ_ వచ్చి సుచరిత పడుకుంది జ్వరం వచ్చిందేమో లేవటం లేదు మీరు లోపలకు రావచ్చు అంది

ఇద్దరం ఆ స్త్రీ_ వెంట లోపలకు వెళ్ళాం, ఆదుర్దాగా

వెంటిలేషన్ అంతగా లేని ఓ గదిలో చాప మీద పడుకుని వుంది సుచరిత తెల్లటి రబ్బరు బొమ్మ లాంటి పాప జ్వరపు వేడికి ఎర్రగా కందిపోయి వుంది బంతిలా నిండుగా వుండిన పాప గాలి పోయిన బంతిలా చాప కంటుకు పోయి వుంది బట్టలు అస్తవ్యస్తంగా మురిగ్గా వున్నాయి పాప అపస్మారకంగా వుంది'

అప్రయత్నంగా మైనా కేసి చూశాను

బాధలకు, దుఃఖాలకు అతీతంగా పెంచబడిన గౌతముడు మొదటి సారిగా జరామరణాలను చూసినప్పటి విభ్రమం కనిపిసో_ంది మైనా ముఖంలో ఈ విశ్వమే అదిరి పడేంత పెద్దగా కేక పెట్టబోయి అదే క్షణంలో మాట పడిపోయి మౌనం వహించవలసి వచ్చినప్పటి ఆవేదన కనిపిసో_ంది మైనాలో ఏమయింది మైనాకు'

అయినా మైనాను పట్టించుకోకుండా చటుక్కున పాప దగ్గర కూర్చున్నాను

పాప ఎంతో అందమైంది సాధారణంగా పాపలు అందంగానే వుంటారు కానీ ఈ పాప అందం అసాధారణంగా వుంది

నల్లగా, నూనె లేక పొడి పొడిగా వున్న ఉంగరాల జుట్టు ముఖాన్ని సగం కప్పేసి వింత శోభగా వుంది. మూసుకుని వుబ్బెత్తు_గా వున్న కళ్ళ మీద నల్లగా, ఒత్తు_గా వున్న కను రెప్పలు అద్దంగా పొడుగాటి గీతలుగా ముద్దుగా వున్నాయి ఆ కనురెప్పలు కింద వాని తాలూకు నీలి నీడలు మేఘాల అలల్లా వున్నాయి తెల్లనివే అయినా జ్వరపు వేడికి ఎర్రబడి తెలుపు ఎరుపు కలిసి యాపిల్ రంగులోకి మారిన బుగ్గలు'

అయినా మురిగ్గా, అతకని వాతావరణంలో వున్న పాప మాసిపోయిన మహా శిల్పంలా వుంది'

మాటలు కూడా సరిగ్గా రాని పసిపాప' జ్వరంతో వుంటే ఎవరూ సరిగ్గా పట్టించుకున్న జాడలు కూడా లేవు నిజమే వీళ్ళు అనాధలు అనాథ ల్నెవరు పట్టించుకుంటారు'? పట్టించుకునే వాళ్ళు లేనివాళ్ళే అనాధలు మరి

అనాథ శరణాలయాల ఎడల అంతవరకూ నాకున్న భ్రమలు తొలిగిపోయాయి, అయినా వాళ్ళ ననవలసింది మాత్రం ఏముంది? కడుపులో దాచుకుని కంటికి రెప్పలా కాచుకోవలసిన కన్న తల్లులే నిర్దాక్షిణ్యంగా, నిర్లక్ష్యంగా వదిలి వేసిన బిడ్డల్ని ఎవరో ఎందుకు శ్రద్ధగా చూసా_రు.

పూటకు మూడు పూటలా మెక్కుతూ, ఫాన్లు, డన్‌లప్ బెడ్లు, టేప్ రికార్డర్లు లాంటి భోగాలనుభవిసూ_ బిడ్డనిలా బేఫికరుగా వదిలేసిన మైనా మీద విపరీతమైన కోపం వచ్చింది. ఏం? తనకిప్పు డేమంత మంచి పేరుందని బిడ్డను తెచ్చి పెట్టుకుంటే చెడ్డ పేరు రావడానికి?

మైనా కేసి చూశాను

వెర్రిమొర్రిగా జుట్టు పీక్కోకుండా చేతులు కట్టి వేయబడిన దానిలా గింజుకుంటూన్న భావం కనిపిసో_ంది మైనాలో గొప్ప షాక్ తగిలిన దానిలా నిసే_జంగా చూసో_ంది.

నా కోపం దిగజారి పోయింది.

పాపను చూసి జాలి పడాలో, మైనాను చూసి జాలి పడాలో అర్థం కాలేదు. పాప కంటే మైనాయే దయనీయ స్థితిలో వున్నట్లుగా అనిపించింది.

మైనా భుజం తడూ_ "మైనా, చూడు, పాపకు బాగా జ్వరంగా వుంది. డాక్టర్‌కు చూపించాలి" అన్నాను.

ఉలిక్కి పడి, వెంటనే తేరుకుంది మైనా.

'ఆశా' పోకడలు ఎలా వున్నాయి



హిందీ చలనచిత్రరంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకున్న ఆశాభోంస్లేకు రాజేష్ ఖన్నా లేనిదే పాడేందుకు మూడ్ రాదట?! ఇటీవల బొంబాయిలో జరిగిన 'అప్నా ఉత్సవ్' ప్రారంభోత్సవ సభలో పాడవలసి వున్నది కాని ఆశ ఎందుకో అంత ఉత్సాహం కనపరచలేదట? కాని మొత్తం మీద ఏదో పాడానని పించిందట. అంతా అయిపోయాక తాను రాజేష్‌ఖన్నా కోసమే పాడానంటూ అనేసింది. ఇంత పెద్ద గాయనీమణి యిలా అన్నదీ అంటే ఆశ్చర్యమే!

ఔను డాక్టర్‌కు చూయించాలి కానీ కానీ నా దగ్గర డబ్బు లేదు అంది తడబడుతూ

మైనా బ్యాగ్‌లో చాలా డబ్బుంది ఎందుకిలా అబద్ధ మాడుతోంది! కన్న బిడ్డ ప్రాణాల కంటే డబ్బు ఎక్కువా మైనాకు! నాకు జ్వరం వస్తేనే కన్నతల్లిలా కనిపెట్టిన మైనా, కన్న బిడ్డ జ్వరాన్ని ఇంత నిర్లక్ష్యంగా తీసుకుంటుందేమిటి! మైనా నెలా అర్థం చేసుకోవాలో బోధ పడలేదు

నేను డబ్బు నా దగ్గరుందిలే అంటూండగానే ఆ ఆయా లాంటి స్త్రీ గదిలోకి తొంగి చూసింది

నాకు మండిపోయింది

పాప బ్రతికి వుందా చచ్చిందా అని చూస్తున్నావా? అన్నాను కోపంగా

ఆవిడ లోపలకు వచ్చింది ఏమిటి మీరు మాట్లాడేది! పాపను రోజూ మేము చూసుకోకపోతె మీరు చూసుకుంటున్నారా?" అంది తనూ కోపంగా.

"ఏమిటి చూసుకునేది! ఇంత జ్వరంగా వుంది మీరేం చేస్తున్నట్టు? చలికి వణికి పోతోంటే చాప మీద పడేస్తారా?!

"బాగుంది సంబడం! ఒకరా ఇద్దరా! అందరికీ దూది పరుపులూ, దుప్పట్లూ ఇవ్వడానికి ఇదేం గొప్పోళ్ల హాస్టలో. హాస్పిటలో కాదు' అంది వ్యంగ్యంగా

పోనీ డాక్టర్‌కైనా చూయించారా?

డాక్టర్ వారానికొకసారి వచ్చి అందర్నీ చెకప్ చేసి పోతుంటాడు ఇంత మంది పిల్లలు రోజూ ఎవరికో ఒకరికి ఏదో ఒకటి వస్తూనే వుంటుంది డాక్టర్ తన డ్యూటీ ప్రకారం తను వస్తాడు గానీ రోజూ వీళ్ల కోసమని పనులు మానుకుని రాడు అంది నిర్లక్ష్యంగా

నీ మాట నిజమే కావచ్చు కానీ ఇంత జ్వరంగా వుంటే కూడా వారం తర్వాతే చూయిస్తారా?" అన్నాను

నన్నేం చెయ్యమంటారు? మేనేజర్ వూళ్లో లేదు నేను పైపై పనులు చూసేదాన్నే' అంది

పాపను జాగ్రత్తగా చూస్తూ వుండు మేము వెళ్లి డాక్టర్‌ను తీసుకు వస్తాము అన్నాను

ఏ డాక్టరు? బయటి డాక్టర్లు ఇక్కడికి రాకూడదు

అయితే ఈ శరణాలయానికి అపాయింట్ చేసిన డాక్టర్ ఎక్కడుంటారు?'

నాకు తెలవదు అంది

నేను ఆమెను మింగేసేలా చూశాను

తెలవకపోతే చూస్తూ వుండు నీ కేమీ మాట రాకుండా మేం చూసుకుంటాంగానీ' అంటూ మైనా చేయి పట్టుకుని బైటకు వచ్చాను

దగ్గర్లో వున్న డాక్టర్‌ను తీసుకుని మళ్లీ శరణాలయానికి వచ్చాము

(ఇంకా ఉంది)

"వేణువే శ్రీనివాసుని ఊపిరి"

'సూర్యోదయ' సంకేతానికి, గోధూళీ వేళ అయిందని తెలువడానికి అనువైన రాగాలాపనతో వినిపించే వేణునాదం తనువు పులకింప జేస్తుంది.

అడుగు పొడవైనా లేని అపిల్లనగ్రోవి క్రిష్ణుని హస్త భూషణమై, రాధా హృదయ మురళీ రవళిగా మనస్సుల్లో నిల్చిపోయింది.

నాటి పురాణ కాలంనుండి ప్రస్తావన కాలానికివస్తే, 'వేణువు' కచేరిల స్థాయి నుండి వాయిద్య బృందంలో సహకార వాయిద్యం స్థాయికి దిగజారింది. ఇందుకు కారణం ఏమిటని ప్రముఖ వేణు నాద విద్వాంసులు శ్రీ కూచిభొట్ల శ్రీనివాస శాస్త్రిని ప్రశ్నిస్తే, 'వేణువుపై పూర్తిగా మూడు గంటల సేపు కచేరి చేస్తే గుండె జబ్బులు వస్తాయని కొంతమంది అనుకుంటున్నారు. అందువల్లనే ఎక్కువ మంది వేణువును నేర్చుకోవడం లేదు. అయితే ఈ అనుమానం నిజంకాదు.

నాకు చిన్నప్పుడు టైఫాయిడ్ జ్వరం వచ్చి, నీరసపడి, తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్న స్థితిలో మా అన్నగారు, ప్రముఖ వేణుగాన విద్వాంసులు శ్రీ సుబ్రమణ్య శాస్త్రి వద్ద వేణువు అభ్యసించడం ప్రారంభించాను.

ఉచ్ఛ్వాస నిశ్వాసాలు క్రమబద్ధంగా వేణువును ఊదడంకు ఉపయోగించడంతో, అనారోగ్యం, నీరసం, క్రమేపి తగ్గిపోయి, ఈనాటి వరకు పరిపూర్ణమైన ఆరోగ్యంతో వున్నాను' అని శ్రీ శాస్త్రి వేణువు పట్ల ఆరాధనా భావంతో అన్నారు.

ప్రతిరోజు నిత్య కృత్యంలో భాగంగా ఏదో ఒక సమయంలో వేణువును ఓ గంటసేపు సాధన చేస్తేగాని ఆయనకు తృప్తి వుండదు.

వేణునాదంలో అపారమైన అనుభవం సాధించిన శ్రీ కూచి భొట్ల శ్రీనివాస శాస్త్రి ఎందరో ప్రముఖ విద్వాంసులవలెనే సంగీతమే ప్రాణంగా గల కుటుంబంలో విజయవాడలో జన్మించి ఏలూరులో పెరిగి పెద్ద వారైనారు.

తండ్రి నాగభూషణం గారు, విజయవాడలో న్యాయవాద వృత్తిలో వుంటూ, సహన్యాయవాది పోలవరపు రామచంద్రరావుగారితో వేణువు అధ్యయనం చేశారు. ఆయన పెద్ద కుమారుడు శ్రీ సుబ్రమణ్య శాస్త్రి వేణునాదంలో సాటిలేని మేటి. ఆయన వద్ద శ్రీనివాస శాస్త్రి వేణునాదంలో మెళుకువలు, పట్లు తెలుసుకున్నారు.

వేణువు పట్ల గౌరవం, ఆరాధన కారణంగా శ్రీ శాస్త్రి ఎవరి కచేరీకో సహకార వాయిద్యం గాని, వాయిద్య బృందంలో సభ్యునిగా గాని వాయించడానికి ఇష్టపడక, స్వయంగా కచేరి చేయాలన్న ఆశయంతో, పట్టుదలతో కృషి చేసి మూడు గంటలసేపు నిర్విరామంగా, రసజ్ఞుల హృదయాలను దోచుకునేలా వేణువు కచేరి చేయగల సత్తా సంపాదించారు.

కైకలూరు త్యాగరాజ గానసభలో, ఏలూరు, నూజివీడు, రాజమండ్రి, గుడివాడ, కొవ్వూరు, కొత్తగూడెం పట్టణాలలో జరిగిన సంగీత సభల్లోనూ, ఉత్సవాలలోనూ, శ్రీ శాస్త్రి వేణుగాన కచేరీలు చేసి పండితులను, సామాన్యులను ఆకట్టుకున్నారు

రఘువంశ సుధాంబుధి, నగుమోము గనలేని



వంటి ప్రాచుర్యం గల కీర్తనలైనా, నినువినా నమదేనందు, సరాసరా సమారి వగైరా క్లిష్టమైన గీతాలైనా శ్రీ శాస్త్రి గారి వేళ్ళ మీద వేణువుపై సరళీ నృత్యం చేయవలసిందే

కళ్యాణి, కానడ, ఆనందభైరవి, సుద్ధ సన్యాసి రాగాల సొగసులు, సరగతులు శాస్త్రి గారి వేణువుపై వినవలసిందే గాని వ్రాయనలవిగాదు

వేణుగానంకు ఆంధ్రదేశంలో అంతగా ఆదరం లేకపోవడం పట్ల శ్రీ శాస్త్రి ఆవేదన వ్యక్తం చేస్తూ, తమిళయువకులు ఎక్కువగా నేర్చు కుంటున్న ఈ వేణుగానమందు, ఆంధ్రులు కూడా శ్రద్ధ చూపించి, అనుమానాలను, సందేహాలను ప్రక్కనపెట్టి వేణువు చేపట్టి వేణుగాన విద్వాంసులు కావాలని ఆకాంక్షించారు

–మంత్రి ప్రగడ శ్రీహరిరావు

అంతరాలు

కె.వి.యస్.యస్.మూర్తి

"పంతులుగోరూ! పంతులుగోరూ!

చేస్తోన్న జపం ఆపి అటువయిపు చూశాడు నిడదవోలు పంతులు. వెంటనే "శివశివా!" అంటూ కళ్ళు మూసుకుని "ఏమేవ్! ఏమేవ్!" అంటూ గట్టిగా పిలిచాడు.

చంపేస్తోన్నాడు బ్రాహ్మడు!" అంటూ సణుక్కుని "వచ్చే!" అంటూ బయటకు వచ్చింది పంతులుగారి సతీమణి అంతమ్మగారు

"ఒహ వేళా లేదు పాళాలేదు. సంధ్యవారుస్తోన్నానా, అవతల ఆ చండాలప్పీనుగ దాపురించాడు. ముందు వాడిని తన్ని తగిలేయ్!" అన్నాడు నిడదవోలు పంతులు.

అతని అసలుపేరు ఎవరికీ తెలియదు శాన్నాళ్ళక్రితం ఆయన నిడదవోలు నుంచి ఈ వూరొచ్చి స్థిరపడిపోయాడు. పెద్దనాయుడి అండదండలతో మంచి పేరు సంపాదించుకున్నాడు "వేదం మాట అలా వుంచు, స్మార్తమయినా పూర్తిగా చెప్పుకోనివాడికి యింతదశా?' అనుకుని ఆశ్చర్యపోతోంటారు అగ్రహార బ్రాహ్మలు ఆ మాట నిజమే కానీ గళం బావుండటం వలన వచ్చిన రెండు ముక్కల్ని గంభీరంగా చెప్పి, నాయుళ్ళ అనుగ్రహానికి పాత్రుడయ్యాడు నిడదవోలు పంతులు

'ఎలానండి? నేను మడిబట్టలో వున్నాను నే నెలా వాడితో మాట్లాడేదీ?" అంది అంతమ్మగారు

ఓసి వెధవా! ముందా పీనుగును పంపించిచావు, తర్వాత స్నానంచేసి పిండాకూడు సిద్ధం చేద్దువుగాని" విరుచుకుపడిపోయాడు నిడదవోలు పంతులు

విసుక్కుంటూనే గుమ్మం దగ్గరకు వెళ్ళింది

గుమ్మం బయట అమాయకంగా నిలబడివున్నాడు వాడపల్లి లోపల జరుగుతోన్నది చూచాయిగా అర్థమయిందతనికి అయినా బండబారిపోయిన అతడి మనసు వీటికి అతీతమయిపోయింది

'ఒరేయ్! అలా గుమ్మం ముందర నిత్రాటలా నిలబడేబదులు, అలా పక్కకు పోయి అఘోరించరాదూ!" అంది తలనుమాత్రం బయటకుపెట్టి దీర్ఘాలుతీస్తో అంతమ్మగారు

వాడపల్లి తలపాగా విప్పి, తుండును చంకక్రింద వుంచుకున్నాడు 'సిత్తం, పక్కన నిలబడితే ఈ యచవ వచ్చాడని తవరికి తెల్దు కదండి అందుకే ఈడ నిలబడ్డా" అన్నాడు వాడపల్లి అమాయ కంగా

ఒరేయ్! అవతల పంతులుగారు జపం చేసుకుంటోన్నారు గదరా యిలా నువ్వు ఆయన ఎదటపడితే మైలపడిపోరూ?"

వాడపల్లికి ఏం అర్థంకాలేదు. తనను చూస్తే పంతులుగారు మైలెందుకుపడతారన్నది వాడి బుర్రను దొలిచేస్తోన్న సమాధానం దొరకని ప్రశ్న అయినా తప్పు చేస్తోన్నట్టు మొహంపెట్టి, బుర్రను గోక్కున్నాడు ఉలుకూ పలుకూ లేకుండా అలానే నిలబడిపోయాడు

"సూర్యశ్చ! మామన్యుశ్చ!.... ."

"ఒసేవ్ వాడితో ఏమిటీ గుసగుసలు" మళ్ళీ పంతులుగారి సంధ్యకు అవాంతరం.

"అబ్బబ్బ బ్రాహ్మడు" అని లోలోపలే గొణుక్కుని "ఒరేయ్ ఎందుకురా యింత పెందలకడే యిలా దాపురించావు?" అంది అంతమ్మగారు.

"అయ్యగారు పంతుల్ని అరిజంటుగా తోలుకురమ్మన్నారండి" అంటోన్నాడు వాడపల్లి.

అంతే నిడదవోలుపంతులుగారు వుద్ధరణిని పళ్ళేరంలో పడేసి విసురుగా లేచారు విసవిసా గుమ్మం బయటకు నడిచివచ్చారు "ఏమిట్రా భడవకానా? ఏమిటి నువ్వనేది? నన్ను తోలుకువెళతావా? నేనేమయినా చతుష్పాదినా? అందులోనూ పంతులని ఏకవచన సంబోధనొకటా?" వూగిపోయాడు పంతులుగారు

"నిండు మనంబు నవ్యనవనీత సమానము! పల్కు దారుణా ఖండల శస్త్రతుల్యము!" అన్న ఆర్యోక్తి తెలియకపోయినా పంతులుగారి కోపం తాలూకు మంటని తెలియటంవలన వాడపల్లి నమరూబిదురూ లేకుండా నిలబడిపోయాడు.

అదే పెద్దినాయుడు విషయానికొస్తే వాడి వీపు ఈపాటికి దప్పయిపోయివుండేది. పాపం వాడపల్లిదో వింత ప్రవర్తన, తన యజమాని పేరు పక్కన మరో బహువచనం వుండటాన్ని అతడు సహించడు దానివలన లోగడ చాలా యిబ్బందులు వచ్చాయిగానీ తన ప్రవర్తన మూర్చుకోడు. విషయం తెలిసిన పెద్దినాయుడు వాడిని పైపైన మందలించినా లోలోపల గర్వపడిపోయి మీసం మెలేస్తోవుంటాడు

"ఏంటిబాబూ మతిలేని ఎదవని మన్నించెయ్యండి" అన్నాడు వాడపల్లి

పంతులుగారి కోపం పల్చబడిపోయింది. "సర్లే ఏంటి విషయం?" అన్నాడు.

"తవర్ని అరిజంటుగా తోలుకరమ్మన్నారు."

"ఓరి వెధవా! మళ్ళీ అదేమాట. నీ ముదనష్టపు నోరు పడిపోను. అంటకూడదమగానీ అదే మరొకళ్ళయితె ఈపాటికి నాలుక ఖీరేద్దును వెదవా బతికిపోయావు" అన్నాడు పంతులుగారు ఆయన మొహం కోపంతో కందగడ్డయిపోయింది.

వాడపల్లికి ఈసారి కొంచెం భయంవేసింది. పంతుళ్ళు సొంతంగా మోతుబర్లు కాకపోయినా నాయుళ్ళ అండవుంది అందులోనూ నిడదవోలు పంతులంటే పెద్దినాయుడికి ప్రాణం 'సమించండి బాబూ! ఎదవకి ఎవరితో ఎలా మాట్లాడాలో తెల్దు" వాడపల్లి ముకుళిత హస్తుడయ్యాడు.

'సరే యింతకీ ఎందుకు రమ్మన్నారు?" అన్నాడు



పంతులు.

"తెల్లుబాబూ! ఆ రెండు కనడిగితే పెనంమీద ఆవగింజయిపోయాడండి మా నాయుడు" అన్నాడు వాడపల్లి.

పంతులుగారు జావగారిపోయారు "సరిగా చెప్పిచావరా ముదనష్టపు ఎదవా. సరిగా చెప్పిచావు. అయ్యగారు కోపంమీద వున్నారా? అన్నాడు.

"కోపం అంటే అంతా యింతా కాదండి ఇందాకల్లి ఎవరో తోటకూర అడగటానికి వత్తే కొట్టినంతపనిచేశారండి" అన్నాడు వాడపల్లి. వాడికి అయ్యగారి కోపం స్థాయిని తెలుసుకోవటానికి అదో కొలబద్ద. దొడ్లో పెరిగిపోయిన, తోటకూర, గోంగూరలను నాయుడే కోయించి అందరికీ పంపుతో వుంటాడు. అలాంటిది అడిగినోడిని తన్నినంతపనిచేశాడంటే నాయుడు చాల కోపంమీద ఉన్నట్టు లెక్క. ఆ రోజంతా వాడపల్లి ఎంతో జాగ్రత్తగా మసులుకుంటాడు

అసలు ఆ వూళ్ళో నాయుడు గురించి వాడపల్లికి తెలుసున్నంతగా ఎవరికీ తెలియదు

సరిగ్గా ఏడు సంవత్సరాల క్రితం భార్యను తీసుకుని ఆ వూరు వచ్చాడు భార్యా భర్తా యిద్దరూ పనిచెయ్యటం వలన తిండికి లోటులేకపోయింది. కానీ వుండటానికి యిల్లు సమస్యవచ్చింది పెద్దినాయుడు యింటి వెనుక ఆరెకరాల ఎందుకూ పనికిరాని పోరంబోకు వుంది అందులో పాకేసుకుంటానని పెద్దినాయుడిని అడిగాడు వాడపల్లి. మొదట్లో పెద్దినాయుడు ససేమిరా అన్నాడు కానీ పదిరోజులు కాళ్ళావేళ్ళాపడ్డాక ఆ జాగాలో పాకేసుకోనిచ్చాడు ఆ జాగాలో పాకవేసుకుని స్థిరపడ్డ వాడపల్లి వూరికినే కూర్చోలేదు పనికెళ్ళొచ్చాక పెళ్ళాంతో కలసి ఆ జాగాను శుభ్రంచేశాడు. రెక్కలు ముక్కలుచేసుకుని పూలు, పండ్ల మొక్కల్ని వేసి పెంచాడు ఆ గ్రామంవాళ్ళకి పబ్లిక్ పాయిఖానాలా వుపయోగపడి, పాములకు ఆటపట్టయిన ఆ నేలంతా ఈరోజు బంగారమయిపోయింది. వాడపల్లి పనికి మెచ్చి నాయుడు వాడినిక తన అంతరంగికుడిగా చేసుకొన్నాడు

వాడపల్లి చెప్పింది విని పంతులుగారు కొంచెం భయపడ్డారు. 'సరే వుండు వస్తాన్నా' అంటూ లోపలికి వెళ్ళారు.

"ఒరేయ్ వాడపల్లీ రాత్రిగంజి యింకా పారబొయ్యలేదు. తాగుతావేంట్రా" అంటూ ఒక యిత్తడి గిన్నెతో బయటకు వచ్చింది అంతమ్మగారు

వాడపల్లికి ఆకలిగా లేదు అక్కడికి వచ్చే ముందే రాత్రి మిగిలిన పులచ్చేపల పులుసుతో పీకలమొయ్యా దట్టించి భోంచేసి వచ్చాడు. గంజిని వద్దనే ధైర్యం వాడికి లేదు. ఏం జరుగునోనన్న భయం. అందులోను, జిగురుగా దగ్గర పడిపోయి వుండే బ్రాహ్మల యిళ్ళలోని గంజంటే వాడికి వెలపరం అయినా చేసేది లేక "కొంచెం నీళ్ళు వుప్పు కలిపి తేండమ్మా!"" అన్నాడు

"కలిపానులే?" అంది అంతమ్మగారు.

వాడపల్లి రోడ్డు వారగా వెళ్ళి చిన్న కొబ్బరి చిప్పను ఏరి తెచ్చుకున్నాడు దాని కంటిన మట్టిని దులిపి తుండుతో శుభ్రం చేసుకున్నాడు.

అంతమ్మగారు చిప్పలో గంజి పోశారు. చిన్న మాగాయ ముక్కను వాడికందించారు. గంజంటే అసహ్యం వేసినా, మాగాయ ముక్కను చూస్తే వాడపల్లికి ప్రాణం లేచొచ్చింది. ఇష్టం లేకపోయినా మాగాయ నంజుతో గంజి తాగేశాడు.

ఈలోగా పంతులుగారు బయటకు వచ్చారు. "నడు" అన్నారు


పంతులు గారి వెనుకే వాడపల్లి చేతులు కట్టుకుని నడవటం ఆరంభించాడు. అతడి మెదడులో అనేక మయిన ప్రశ్నలు జోరీగల్లా గింగిరీలు కొడుతోన్నాయి. చాలా కాలంగా వాటికి సమాధానాలు తెలుసుకోవాలని అతని ఆరాటం. కానీ సమయం కలిసి రావటంలేదు. ఈసారి ఎలాగయినా ధైర్యం చెయ్యాలని నిశ్చయించుకున్నాడు. ఆ ఆలోచన రాగానే వాడపల్లి యిక తాత్సారం చెయ్యలేదు. "అయ్యగోర్లూ తవరిని ఒకటడుగుతా కోపగించుకోరు గదా??" అడిగాడు.

"అసుంటా! అసుంటా అఘోరించు" విసుక్కున్నాడు పంతులు.

"అయ్యా! మమ్మల్ని తాకితే తవరికే మవుతుంద ండీ?"

పంతులు అతడిని కోపంగా చూశాడు. "ఒరి వెధవా! మేం రౌరవాది నరకాలు పడిపోతాం. మళ్ళీ జన్మలో నీలా పుడతాం" అన్నాడు.

"అదేంటి బాపూ అలా గంటారు మొన్న అంబేదగర పండగలో మా కుర్రోళ్ళు అందరి రకతం



అమెరికా వెళ్ళిపోయిన 'చరఖా'

భారత స్వాతంత్ర్య పోరాటకాలంలో మహాత్మగాంధి బహుళ ప్రచారంలోకి తెచ్చిన రాట్నం (చరఖా) ఇక మీదట అమెరికన్ మార్కెట్లలో కూడా అందుబాటులోకి రానున్నది ఇటీవల అమెరికాలో పర్యటించి వచ్చిన భారత గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కేంద్రం ఛైర్మన్ శ్రీ కె ఎస్ నాయర్ ఈ విషయం వెల్లడించారు త్రివేండ్రంలో నెలకొని వున్న ఈ లాభాపేక్షరహితమైన సంస్థ సుమారు నాలుగు వేల మందికి స్వయం ఉపాధి కల్పిస్తున్నదని శ్రీ నాయర్ చెప్పారు. 'గాంధి' చలన చిత్రం విడుదలైన అనంతరం అమెరికన్లలో, ప్రత్యేకించి యువతరంలో మహాత్మగాంధి పట్ల మరింత ఆసక్తి ఏర్పడుతున్నదని శ్రీ నాయర్ అన్నారు ఈ చలన చిత్రం వల్ల గాంధీజీ పట్ల అమెరికన్లలో ఏర్పడిన ఆసక్తి కారణంగా 'చరఖా'(రాట్నం)కి అక్కడి మార్కెట్లో అవకాశాలు హెచ్చుగా వుంటాయని భావించి దానిని అమెరికన్ మార్కెట్లో భారీస్థాయిలో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్టు శ్రీ నాయర్ వివరించారు

'రోజ్‌వుడ్' నుంచి ఈ రాట్నాన్ని రూపొందించారు గాంధీజీ సందేశాన్ని ఒక నూతన తరానికి అందించడానికి యిది చక్కని మార్గమవుతుంది వాషింగ్టన్‌లోను, అమెరికాలోని ఇతర నగరాలలోను గాంధి స్మారక చిహ్నాల నిర్మాణానికి సంబంధించిన ఒక తాజా ప్రణాళికను ప్రస్తావిస్తూ శ్రీ నాయర్ 'చరఖా' ప్రచారానికి యిది సరైన సమయం అని పేర్కొన్నారు మహాత్మగాంధీ 120వ జయంతి సందర్భంగా ఈ 'చరఖా' అమెరికా ప్రవేశం ఆయనకు ఘనమైన నివాళి కూడా కాగలదు

ఒకటే. అందరూ ఒకలానే పుట్టారు. అందరికీ రెండు సెవుల మధ్యన బుర్రా రెండు కాళ్ళూ, కళ్ళూ, సేతులూ. ."

"నోరు ముయ్యరా ఎదవా!! నోరు ముయ్యి! అసలు మళ్ళీ జన్మలో నువ్వు మనిషిగా కూడ పుట్టవు "

"పోనీలే బాబూ మనిషికన్నా జంతువుగా పుడితేనే బాగు. దానికి అంటు వుండదు అది సరేగాని బాబూ' మరి మా రకతం ఎదవదనుకోండి. మరి మేం పితికిచ్చిన పాలను తమరెలా పుచ్చుకుంటున్నారు 'బాబూ?"

"పాలకు మైలు లేదురా??"

"ఓహో జంతువుల రకతానికి మైలు లేదన్న మాట??"

"అదేంటి?"

"మరి కాదాండి బాబూ!! గొడ్డు రకతం బయటకు వత్తే పాలవుద్ది "

పంతులుగారికి వున్నట్టుండి పలమారింది "నోరు ముయ్యరా!" అన్నాడు సర్దుకొన్నాక

"పోనీ అది సరే మేం కొబ్బరి సెట్టుకు నీరోత్తాం ఆ నీరే కదండి బొండాల్లో దూరుద్ది దాన్ని మీరు పుచ్చుకుంటారు మరి మైలుండదాండి" అన్నాడు వాడపల్లి అమాయకంగా

పంతులు దగ్గర దీనికి సమాధానం లేదు అయినా బింకాన్ని వదల దలచుకోలేదు అందుకే "ఒరేయ్ నువ్వు మమ్మల్ని తాకేవనుకో మేం నరకానికి పోతాం మరి నువ్వో పేద పురుగయి పోతావు ఆ పాపం మాకు చుట్టుకుంటుంది అందుకే మేం మిమ్మల్ని తాకం తెలిసిందా??" అన్నాడు డాంబికంగా

వాడపల్లికేం బోధ పడక పోయినా బోధపడినట్టు మొహం పెట్టి "సిత్తం" అన్నాడు అలా అన్నాడేగాని అతడి సందేహ నివృత్తి కాలేదు

ఈ విషయం పంతులికి కూడ తెలుసు కానీ పెద్దల నుండీ వచ్చే ఆచారాలను ఎలానో అలా రక్షించుకోవాలనే తపన అతడిని మరి మాట్లాడ నివ్వలేదు

ఈ లోగా నాయుడిగారి యిల్లు రావటంతో వాళ్ళిద్దరూ విడిపోయారు

* * * * * *

ఏటి గట్టుకు కొంచెం యివతలగా వున్న అమ్మవారి గుడి ఎదుట, ఆర్ టి సి బస్సాగింది అదే ఆ వూరి బస్ స్టాండనవచ్చు బస్స్టాండుకు కొంచెం అవతల మాలపల్లి కొంచెం ముందుకు వెళితే పెద్ద చెరువు. చెరువుకు ఒక వయిపున రాజులు, మరొక వయిపున గొల్లలూ, ఇంకా ముందు వెళితే అగ్రహారం. అగ్రహారం ముందు పది గడపలు కోమట్లవి, మిగిలినవి బ్రాహ్మలవి, అగ్రహారం దాటితే నాయుడుపాలెం తర్వాత మరికొన్ని యిళ్ళు. అక్కడ చాలా కులాల వాళ్ళున్నారు

స్వాతంత్ర మొచ్చి యిన్ని దశాబ్దాలు గడచినా ఆ గ్రామం కుల వ్యవస్తకు మారు పేరు కాని విచిత్రం ఏమిటంటే కుల వ్యవస్త వున్నా ఆ వూళ్ళో కుల కజ్జాలు మాత్రం లేవు కులాల వారీగా కాపురాలు ఏర్పరచుకోవటం వల్లనయితేనేమి, గుత్తాధిపత్యం నాయుళ్ళ చేతిలో వుండటం వల్లనేమి, వారంటే భయం వల్ల నయితేనేమి, ఏది ఏమయినా కొట్లాటలు లేక పోవటం విశేషమే

అది ఆ వూరికి వచ్చే అఖరి బస్సు

అందులోంచి నిడదవోలు పంతులు దిగాడు అంతా చీకటిగా వుంది సన్నగా తుంపర్లు పడుతున్నాయి ఉదయాన్నే నాయుడు తనను పిలిచి ఆయన కూతురు సంబంధం గురించి చెప్పాడు వెంటనే తను పాలెం పోయి పెళ్ళివారితో మాట్లాడి వస్తోన్నాడు.

పెళ్ళి వారు రెండు రోజుల్లో పిల్లను చూడటానికి వస్తామన్నారు.

విషయాన్ని నాయుడికి చెప్పెయ్యాలని ఆత్రపడి పోతోన్నాడు పంతులు. పొద్దున్న ఎప్పుడో తాగిన కాఫీ కడుపులో ఎలుకలు పరుగెడుతున్నాయి. అయినా నాయుడి ప్రాపకం కావలసిన వాళ్ళకు యివేవీ అర్ధంరావు సంబంధం కాన్నాళ్ళగా నలుగుతోన్నా తను కలగ చేసుకుంటే గాని ఒక కొలిక్కి రాలేదు నాయుడు తప్పక సంతోషిస్తాడు. అందుకే హుషారుగా అడుగులు వేస్తో ముందుకు వెళుతున్నాడు పంతులు

పంచాయితీ ఆఫీసు దగ్గరకు వచ్చాడు పంతులు. అక్కడ వున్న రావి చెట్టు క్రింద నుండి ఒక కుర్రాడి ఏడుపు వినిపించటంతో అటు వెళ్ళాడు పంతులు. చెట్టు క్రింద మూడు ఆకారాలు కనిపించాయి. రెండు ఆకారాలు ఏడుస్తోన్న ఆకారాన్ని సముదాయిస్తోన్నాయి

పంతులు ఆశ్చర్యపోయాడు ఇంత రాత్రివేళ చినుకులు పడుతోన్నప్పుడు ఈ చెట్టు దగ్గర ఎవరబ్బా అనుకుని "ఎవర్రా అది??" అన్నాడు.

ఆ గొంతును గుర్తుపట్టి "దండాలయ్యా" అంది చెట్టు క్రింద వున్న ఒక ఆకారం

"ఎవరది వాడపల్లా?" అన్నాడు పంతులు ఆశ్చర్యంగా


"సిత్తం"

"ఆర్నీ యింత రాత్రి వేళ, వర్షంలో ఏం చేస్తోన్నావురా??"

వాడపల్లి బోరుమన్నాడు

పంతులు ఆశ్చర్య పోయాడు అన్నేళ్ళ తన పరిచయంలో వాడపల్లి అంత భీరువుగా ప్రవర్తించటం పంతులు ఎప్పుడూ చూడలేదు. జరగకూడనిదేదో జరిగిందని గ్రహించాడు. ఒక రకంగా వాడపల్లి అంటే పంతులకి కడుపులో మంట పుట్టుకొని వుంది. ఆ రోజు వుదయం వాడడిగిన ప్రశ్నలకు తడబడి పోయాడు పంతులు. వాడడిగిన ప్రశ్నలు సబబయినవే అయినా తన దగ్గర సరయిన సమాధానం లేక పోవటం వలన పంతులికి వుడుకు మోత్తనం వచ్చింది. పోనీ సమాధాన పడిపోదాం అంటే తన తాతల దగ్గర నుండీ వస్తోన్న ఆచారాన్ని వదల బుద్ధి కాలేదు ఎటూ తేల్చుకోలేని పరిస్థితిలో వాడపల్లి మీద కసి పెంచుకున్నాడాయన. కానీ అతడు యింత బేలగా ప్రవర్తిస్తోంటే పంతులు నీరయి పోయాడు వాడపల్లి కష్టమేదో తెలుసుకుని అతడిని ఓదార్చటం తన కనీస కర్తవ్యం అని భావించాడు పంతులు అందుకే అతడిని అనునయించే ధోరణిలో "అసలు ఏం జరిగిందిరా?" అన్నాడు

అప్పటి వరకు నెమ్మదిగా వీస్తోన్న గాలి వుధృత మయింది




ఆంధ్రపత్రికలో......
మల్లెపూల తోటలో మిన్నాగువంటిది
పురుష దురహంకారం
దోసెడు తేనెలో విషపు బొట్టు వంటిది
వరకట్న దురాచారం
ఆనంద శిఖరాలందుకోవలసిన అందమైన యవ్వనాన్ని
స్త్రీ పురుషుల మధ్య పెనవేసుకోవలసిన
మధురానుబంధాన్ని
పైశాచికంగా కాలరాస్తున్న
సాంఘిక దురాచారంపై
శాతవాహన
కలం
అక్షరాస్త్ర విన్యాసం
అతివలను కాల్చుకుతింటున్న
అమానుషంపై హరీంద్రగర్జనం
అడుగడుగునా ఆలోచింపజేసే
అసాధారణ శైలీ సీరియల్
కాలుతున్న పూలతోట
తప్పక చదవండి
Venkat

"బాబూ! అయ్యగారు పాకను ఖాళీ చేసెయ్యమన్నారు" అన్నాడు వాడపల్లి.

పంతులు తుళ్ళి పడ్డాడు. అప్పటి వరకు అతడికి, వాడపల్లి మీద వున్న కోపం కాస్తా మటుమాయం అయిపోయింది ఆ స్థానే జాలీ దయా ప్రవేశించాయి. "అదేంటిరా వున్నట్టుండి అలా ఎందుకయింది?" అన్నాడు అతడి గొంతులో ఆర్ద్రత ప్రవేశించింది

'సిత్తం! అరి దయ నామీద లేక పోయింది"

"అది కాదురా వెధవా! సరిగా చెప్పేడు."

వాడపల్లికి తెలుసు తనను ఎవరూ అదుకోలేరని ఆ గ్రామంలో పెద్దినాయుడికి ఎదురు చెప్పే మగాడు లేడనేది నగ్న సత్యం అయినా పాక వదలి బయటకు వచ్చాక మొట్ట మొదటిసారిగా తనను అనునయించి మాట్లాడింది పంతులుగారు మాత్రమే. అందుకే అతనిలో పంతులంటే భక్తి అంకురించింది. తన వాళ్ళందర్నీ కాళ్ళా వేళ్ళా పడి బ్రతిమాలాడు. ఒక్కరూ అదుకోలేదు. పంతులు కూడా తనని అదుకోలేడని అతడికి తెలుసు. అయినా తనను గురించి తెలుసుకోవాలని ఆత్రపడే మనిషికి తన కష్టాన్ని మనసు విప్పి విన్నవించుకోవాలనే నిశ్చయానికి వచ్చాడు వాడపల్లి.

"సిత్తం? తవరికి తెలందే ముందండి. ఈ వూరుకు వచ్చేటప్పటి నాకు మొల్లోగోచీ, ఒక పెళ్ళాం తప్ప మరేటీ లేదండి యిప్పుడూ అంతే. ఇప్పటికీ యిప్పటికీ నాకు పెరిగిందల్లా అయిదేళ్ళ మా యూరిగాడే. ఈ వూరు వచ్చింకాడ నుండి ఈ ఏల్టిదాకా నాయుడిగారి పోరంబోకును సాగు చేత్తానే వుండాను. పళ్ళ సెట్లేశాను. నా కర్మకాలి అయి యిరగ గాశాయి"

"అదేంటిరా నీ చెయ్యి మంచిది కాబట్టి అవి విరగ గాచాయి" మధ్యన ఖర్మ అంటా వేంటి?"

"కరమ కాకపోతే మరేటి బాబూ! మన సెట్లకి కాసినట్టు ఈ పొలిమేరల ఎవరి సెట్లకూ కాపు కాయలేదంట. అందుకు ముచ్చటపడి కలికటేరు దొర ఆ జాగాని మాదలో మరేదో క్రింద పకట ంసారట. ఏదో బహుమతి కూడా యిత్తారట!"

"మరయితే యింకేరా?"

"అదే నా కొంప ముంసిందండి!! నేను గాని ఆ పాకలుంటే నా పేరు పేపర్లో పడిపోద్దంట అందుకని నన్ను అడ నుండి తగిలేశారు. అయ్యగోరు పాకలో మంచం వేసుకుని తొంగున్నారండి."

పంతులుకి తెలియకుండానే పిడికిళ్ళు బిగుసుకున్నాయి నాయుడంటే అదో రకమయిన యిది బయలు దేరింది "ఒరేయ్ వెంగళాయి! మరి అతడు నిన్ను పొమ్మంటే పోవటమేనా, యింత కాలం వెట్టి చాకిరీ చేశావు కదరా?" అన్నాడు.

వాడపల్లి గొల్లుమన్నాడు "అడిగాను బాబూ! అరు అయేయే బాంకు కాగితాలు సూపెట్టారండి. దానిమీద పదేలు సిల్లర అప్పయిందటండి. అది అరు తీరుస్తానన్నారు ఎదురు తిరిగితే అది కూడా నేనే తీర్చాలంటండి. బక్కోణ్ణి నావల్లా సెప్పండి. అందుకే ఎదురు సెప్పకుండా వచ్చేశాను" అన్నాడు

"అదేంటిరా నువ్వు పదివేలు అప్పు చేశావా??"

"అదే బాబూ రెండేళ్ళ క్రితం ఆ జాగాను నాకు పతనకిచ్చి బాంకులో నా పేర యిరవయి ఏలు తీశారండి. యిది దాని బాపతండి"

పంతులు చాలా బాధపడ్డాడు. "మరి వున్నట్టుండి ఖాళీ చేసి ఎక్కడకు పోతావురా" అన్నాడు.

వాడపల్లి గొంతు పట్టేసింది. ఏం మాట్లాడలేక పోయాడు.

పంతులు అతడి పరిస్థితిని గ్రహించాడు "అయితే ఒక పని చెయ్యరా?" అన్నాడు.

"సిత్తం!!" అన్నాడు వాడపల్లి భక్తిగా.

"లంకను అనుకుని నాకు మూడెకరాలుంది. బ్రాహ్మల వ్యవసాయం. నీకు తెలియందేముంది చెప్పు. రాను రానూ అది బంజరయి పోతోంది. ఈ మధ్యనే దాని మధ్య చిన్న దిబ్బేయించి, పాకేశాను. రెండు జతల ఎడ్లను కొందామనుకుని ఆగిపోయాను ఇప్పుడా పాకపోయింది నీకు అభ్యంతరం లేక పోతే అందులో వుండు. వానలకు

రచయితలకి సూచనలు

ఆంధ్ర సచిత్రవారపత్రికకి పరిశీలనార్థం తమ రచనలని పంపే వారు ఈ కింది సూచనలని గమనించ కోరుతున్నాము

రచనలు కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్ పెన్‌తో రాయాలి కాగితానికి రెండు వైపులా రాసి ఉన్న రచనలని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలు కథలైతే 10 అరఠావు పేజీలకి మించకుండా ఉంటే మంచిది వ్యాసాలు 3 అరఠావు పేజీలు మించరాదు వ్యాసాలు పంపేవారు వాటికి సంబంధించిన బొమ్మలు లేదా ఫోటోలు జతపరిచి పంపటం అవసరం

రచనలు స్వంత రచనలై ఉండాలి అనువాదాలు, అనుసరణలు, కాపీ రచనలు పంపరాదు ఆ మేరకి రచయిత(త్రి) హామీ పత్రం రాసి సంతకం చేసి రచనతో పాటే పంపాలి

రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే రాసి ఉండాలి వ్రాత ప్రతి మీద రచయిత(త్రి) పూర్తి చిరునామా స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయాలి

కథల పరిశీలనకి 1-2 నెలలు, నవలల పరిశీలనకి కనీసం 6 నెలలు పట్టవచ్చును పరిశీలన అయిన తర్వాత ఏ విషయం ఆయా రచయిత(త్రు)లకి తెలియచేయటం జరుగుతుంది ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపకోరేవారు తమ రచనతో పాటే స్వంత చిరునామా కల, తగినన్ని తపాలా బిళ్ళలు అతికించిన కవరు జత పరచి పంపాలి లేకపోతే వాటిని తిప్పి పంపటం సాధ్యం కాదు రచనలు తిప్పి పంపే విషయంలో తగిన జాగ్రత్త తీసుకోటం జరుగుతుంది కానీ పోస్టులో పోయే వాటి విషయంలో మేము బాధ్యతని స్వీకరించలేము వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదు

రచనలు పంపిన వారు తమ చిరునామా మారిన సందర్భంలో వెంటనే ఆ విషయాన్ని మా కార్యాలయానికి తెలియ చేస్తూ ఒక కార్డు రాయటం అవసరం

ఉత్తరాలు, తదితర పాఠకుల శీర్షికలకి రాసే వారు కూడా తమ పేరు, పూర్తి చిరునామా ఇవ్వాలి రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి లేకపోతే వాటిని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలని సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ - 520003" అనే చిరునామాకి పంపాలి కవరు పైబాగంలో శీర్షికపేరు రాయటం మంచిది

– సంపాదకుడు

కాయదనుకో?? అయినా చెట్టు క్రిందకంటే నయం. నాలుగు రోజులు పోయాక ఎవర్నయినా ఆ దుగుతాను బాగు చేసుకొందువు" అన్నాడు పంతులు.

వాడపల్లి సంతోషం పట్టలేక పోయాడు దూరంగా నేల మీద పడుకుని పంతులుకు సాష్టాంగ నమస్కారం చేశాడు. తన కృతజ్ఞతను తెలుపుకున్నాడు

"పిచ్చి వెధవా! లే!! వేగిరం వెళ్ళు" మళ్లీ వాన ముంచుక వస్తుంది" అన్నాడు పంతులు

వాడపల్లి లేచాడు ఒంటి కంటిన మట్టిని దులుపుకుంటూ "అయ్యా మరి మా అయ్యగారికి మీ మీద కోపం వస్తుందేమోనండి" అన్నాడు

"ఏం పర్వాలేదులే" నేను చెప్పుకుంటాను" అన్నాడు పంతులు

వాడపల్లి ఆయనకు మరో మారు కృతజ్ఞతలు తెలుపుకుని లంకవయిపు బయలుదేరాడు.

నాయుడి యింటికి వెళ్లే ప్రయత్నాన్ని మానుకుని తనింటి వయిపు అడుగులు వేశాడు పంతులు

నాయుడుగారి అమ్మాయి పెళ్ళయి రెండు నెలలయింది పెళ్ళి, తర్వాతి తతంగాలూ అన్నీ నిడదవోలు పంతులు చేతి మీదుగానే జరిగిపోయాయి దాంతో పంతులకి ఆ వూళ్ళో గౌరవం మరీ పెరిగి పోయింది అగ్రహారం, అగ్రహారం అతడి అదృష్టానికి అసూయ పడింది

నిడదవోలు పంతుల యితే చాలా సంబర పడిపోయాడు

ఈ మధ్య ఈ మధ్యనే పురాణ పఠనం కూడా మొదలు పెట్టాడు

"ఏమండీ భోజనం పెట్టాను వస్తారా?" వంటింట్లోంచి పిలిచింది అంతమ్మగారు

"వచ్చే!!" అంటూ చేతిలో వున్న పంచాంగాన్ని పడేసి లేచి నిలబడ్డాడు పంతులు.

అంతలో నాయుడుగారి పనోడు ప్రత్యక్షమయ్యాడు

లోపలకు వెళ్ళబోయిన పంతులు అతడిని చూసి ఆగాడు "ఏరా?" అన్నాడు


"అయ్యగారు మిమ్మల్ని ఎంబటే రమ్మన్నారండి!!" అన్నాడు

"పద" అంటూ చెప్పుల్లో కాళ్ళు దూర్చాడు పంతులు

"అయ్యో" అన్నం వడ్డించేశానండీ" అంటోంది అంతమ్మగారు

"ఇప్పుడే వచ్చేస్తా!!" అంటూ బయటకు వెళ్ళాడు పంతులు.

వాళ్ళు వెళ్ళేటప్పటికి అప్పుడే భోంచేసినట్టున్నాడు అరుగుమీద కూర్చుని చుట్ట చుట్టుకుంటోన్నాడు తన యింటి వయిపు వస్తోన్న నిడదవోలు పంతుల్ని చూసి, "నమస్కారం పంతులుగారూ?? రండి!!" అన్నాడు



పంతులు అరుగు మీదున్న చాపమీద కూర్చున్నాడు "సెలవియ్యండి!!" అన్నాడు

"ఏం లేదండీ మా అల్లుడితో పాటే శాస్త్రి అని ఓ కుర్రాడు చదువుకున్నాడట వాళ్ళది పండిత కుటుంబం కానీ పూట గడవటమే కష్టంగా వుంది" అని చుట్ట వెలిగించుకోవటంలో మునిగిపోయాడు

పంతులు ఓపిగ్గా కూచున్నాడు నాయుడు తనకు యిదంతా ఎందుకు చెపుతున్నాడో అతడికి బోధపడలేదు

"ఆ కుటుంబాన్ని ఎలాగయినా ఆదుకోవాలని మావాడి తపన "

"చిత్తం" తమరు తలుచుకుంటే అదెంత భాగ్యం "

నాయుడు అలవోకగా మీసం మెలివేశాడు "అందుకే నేనొక నిర్ణయానికి వచ్చేను" అన్నాడు

"చిత్తం! సెలవియ్యండి"

"ఆ కుటుంబానికి మా యిళ్ళ పౌరోహిత్యాన్ని అప్ప చెబుదా మనుకుంటోన్నాను" అన్నాడు నాయుడు తాపీగా!"

పంతులికి దాదాపుగా కళ్ళు తిరిగాయి తన చిన్నతనం నుండి నాయుళ్ళ పౌరోహిత్యం తనే చేస్తోన్నాడు ఇప్పుడు అర్ధాంతరంగా పౌరోహిత్యం పోతే తన గతేంకాను పోనీ బయట ఎక్కడయినా బ్రతికేద్దామా! అంటే తనేం వృద్ధుండుడు కాదు అలాగని నాయుడిని ఎదిరించే ధైర్యం తనకు లేదు నాయుడు ఒక నిశ్చయానికి వచ్చేస్తే యికదానికి తిరుగుండదు ఇక ఆ విషయం అతనితో వాదించి సుఖంలేదు అందుకే "చిత్తం! తమకి తోచింది చెయ్యండి" అన్నాడు.

"సరే సంతోషం మీరు నాలుగు రోజుల్లో యిల్లు ఖాళీ చెయ్యండి" అన్నాడు నాయుడు

ఈ సారి పంతులు నెత్తిన బాంబు పడ్డట్టయింది. రెండు నిముషాల వరకూ నోట మాట రాలేదు ఆ యింటిని తన సొంత యింటిలా భావించి, తను మరో యింటి ప్రయత్నం చెయ్యలేదు లేకపోయినట్టయితే అగ్రహారంలో తనో యిల్లు కట్టుకోలేక పోయేవాడు కాదు ఇప్పుడు చూస్తే నాయుడు నాలుగు రోజుల్లో ఖాళీ చెయ్యమంటున్నాడు అలా అయితే యిప్పుడు తన సంసారం రోడ్డెక్కాల్సిందే యిప్పుడెలా ,

ఎంత సేపటి నుండీ పంతులి నోటి నుండి మాట రాక పోయేటప్పటికి "ఏంటండీ పంతులు గారూ?? ఏం మాట్లాడరు " అన్నాడు నాయుడు

"అయ్యా! అది తమ తండ్రిగారు దాన్ని నాకు దానంగా యిచ్చారు ఇప్పుడు మీరు దాన్ని తిరిగి తీసుకోవటం భావ్యమా చెప్పండి అందులోనూ నేను దానిమీద యింత వరకు చాలా పెట్టుబడి పెట్టాను " అన్నాడు పంతులు భయ పడుతూనే

నాయుడు చుట్ట కొరికి తుపుక్కున వుమ్మాడు "చూడు పంతులూ! నేనా యిల్లు నా సొంతానికి తీసుకోవటంలేదు ఒక బీద కుటుంబాన్ని ఆదుకోవటానికి ఇక నువ్వు దానిమీద పెట్టిన పెట్టుబడి అంటావా?? యింత కాలం నువ్వు ఆ యింట్లో వున్న దానికి సరిపోయింది ఇంకేం మాట్లాడక అవతల నాకు పనుంది" అంటూ లేచి నిలబడ్డాడు నాయుడు

అతని స్వరంలోని తీవ్రతను గుర్తించాడు పంతులు చేసేది లేక అతడి దగ్గర శలవు పుచ్చుకుని అగ్రహారానికి బయలుదేరాడు. ఇంటికి వెళ్ళకుండా అగ్రహారం అంతా కలియ తిరిగాడు తలదాచుకోవటానికి తనకు చిన్న పంచను యిమ్మని అందరి కాళ్ళా వేళ్ళా పడ్డాడు

అందరూ మొండి చెయ్యి చూపించారు బాగా కావలసిన వాళ్ళు కూడా "నీకు తెలియందేముంది చెప్పు ఇల్లు మాకే చాలటంలేదు సర్దుకోవటం కష్టం" అనేశారు

చేసేది లేక వుసూరుమంటూ యింటికి తిరిగి వచ్చాడు

ఇంటి అరుగు మీద పెళ్ళికెదిగిన పిల్ల పార్వతి పయిటల కెదిగిన పద్మిని కూర్చుని వున్నారు

లోపలకయినా వెళ్ళకుండా బయట కుర్చీ మీద కూలబడ్డాడు.


నెమ్మదిగా జరిగిన విషయాన్ని భార్య చెవున వేశాడు ఆమె గొల్లుమంది.

న్యాయపీఠం

బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

విశాఖపట్నం ఆఫీషియల్ కాలనీలో సూర్యకాంతం వుంటున్నది ఆమెకు 1965 సంవత్సరం నుండ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎకౌంట్ వున్నది ఆమె ఎకౌంట్ నెంబరు 2006 ఆమె చెక్ బుక్ ద్వారా బ్యాంక్ నుండి డబ్బు తీసుకుంటున్నది శంకరరావు ఆ బ్యాంక్‌లో గుమస్తాగా పని చేస్తున్నాడు సూర్యకాంతమునకు శంకరరావు బ్యాంక్ పనులలో సహాయం చేస్తున్నాడు సూర్యకాంతం బ్యాంక్‌లో డబ్బు తీసుకొనడానికి ఆమె కుమార్తె చెక్కు రాస్తుంది సూర్యకాంతం చెక్కు మీద సంతకం పెడుతుంది 1970 సంవత్సరం నవంబర్ 23వ తేదీన సూర్యకాంతం యొక్క పాస్ బుక్‌లో ఎంట్రీలు వెయ్యాలని చెప్ప ఆమె నుండి శంకరరావు పాస్ బుక్ తీసుకున్నాడు ఆ పాస్ బుక్ శంకరరావు తిరిగి సూర్యకాంతంకు ఇవ్వలేదు సూర్యకాంతం ఎన్నిసార్లు పాస్ బుక్ అడిగినా ఇంకా ఎంట్రీలు వెయ్యలేదని శంకరరావు పాస్ బుక్ తిరిగి ఇవ్వలేదు 1970 సంవత్సరం డిసెంబర్ 9వ తేదీన శంకరరావు ఒక వ్యక్తి చేత విత్‌డ్రాయల్ ఫారమ్ పూర్తి చెయ్యించి సూర్యకాంతం ఎకౌంట్ నుంచి 6000 రూపాయలు బ్యాంక్ నుంచి తీసుకున్నాడు 1971 సంవత్సరం మార్చి 12వ తేదీన సూర్యకాంతం బ్యాంక్ వారిని పాస్ బుక్ అడిగింది ఆ

బ్యాంక్‌లో దాచిన డబ్బు దోచిన గుమస్తా



దినం శంకరరావు బ్యాంక్‌నకు రాలేదు ఆమె ఎకౌంట్‌లో తక్కువ డబ్బు వున్నట్లు చెప్పారు 6000 రూపాయలు ఇంకా మరి రెండు విత్‌డ్రాయలు తను తీసుకోలేదని చెప్పింది మేనేజర్, బ్యాంక్ స్టాఫ్ శంకరరావు ఇంటికి వెళ్ళి అడిగారు శంకరరావు నేరము చేసినట్లు అంగీకరించి మేనేజర్‌కు వ్రాసి ఇచ్చాడు విత్‌డ్రాయల్ ఫారమ్‌ల మీద సంతకాలు సూర్యకాంతం సంతకాలు కావని శంకరరావు పెట్టిన సంతకాలు అని నిపుణుడు సాక్ష్యం ఇచ్చాడు భారతీయ శిక్షాస్మృతిలోని 467 సెక్షన్, మరియు 109, 471, 408, 420 సెక్షన్ల క్రింద శంకరరావు నేరము చేసినట్లు పోలీసు వారు కేసు పెట్టారు కోర్టువారు సెక్షన్ 420 క్రింద నేరము చేసినందుకు 9 నెలలు కారాగార శిక్ష, 467, 109 సెక్షన్ల క్రింద నేరము చేసినందుకు 9 నెలలు, 471 సెక్షన్ క్రింద నేరము చేసినందుకు 9 నెలలు కారాగార శిక్షను శంకరరావుకు విధించారు. శంకరరావు అప్పీలు చేసుకున్నాడు జిల్లా జడ్జి 420 సెక్షన్ క్రింద శంకరరావు నిర్దోషి అన్నారు. కాని 427, 109, 471 సెక్షన్ల క్రింద శిక్షలలో మార్పు చెయ్యలేదు ప్రభుత్వం అప్పీలు చెయ్యలేదు. కాని శంకరరావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రివిజన్ పిటిషన్ పెట్టుకున్నాడు హైకోర్టు వారు శంకరరావు నిర్దోషి అని 1977లో తీర్పు చెప్పారు ఈ తీర్పు మీద బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు సుప్రీమ్ కోర్టుకు అప్పీలు పెట్టుకున్నారు. విత్‌డ్రాయల్ ఫారమ్ వెనుక పెట్టిన సంతకాలు తన సంతకాలు అని శంకరరావు అంగీకరించినట్లు క్రింది కోర్టులు తీర్పులు ఇచ్చినవి. శంకరరావు బ్యాంక్‌లో సూర్యకాంతంనకు డబ్బు తీసుకొనడానికి సహాయం చేస్తూ వచ్చాడు. కనుక విత్‌డ్రాయల్ ఫారమ్ మీద సూర్యకాంతం యొక్క సంతకం శంకరరావు ఫోర్జరీ చేశాడు. విత్‌డ్రాయల్ ఫారమ్ బ్యాంక్‌లో ఇచ్చి శంకరరావు డబ్బులు తీసుకొని దుర్వినియోగం చేశాడు. కనుక శంకరరావు సెక్షన్ 471 క్రింద నేరము చేశాడు. 467, 109 సెక్షన్ల క్రింద కూడా శంకరరావు నేరము చేశాడు కనుక శంకరరావు నిర్దోషి అని హైకోర్టు వారు ఇచ్చిన తీర్పును సుప్రీమ్ కోర్టువారు కొట్టి వేశారు. శంకరరావునకు భారత శిక్షాస్మృతిలోని 467, 109 సెక్షన్ల క్రింద మరియు 471 సెక్షన్ క్రింద 9 నెలలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ సుప్రీమ్ కోర్టువారు 1987లో తీర్పు చెప్పారు. ●

అంతరాలు

సాయంత్రం అవుతోందనగా వాడపల్లి వచ్చాడు. విషయం తెలుసుకుని విలవిల్లాడి పోయాడు.

"అంతా బ్రహ్మరాతరా దాన్ని మార్చటం మన తరం కాదు." అన్నాడు పంతులు.

"మీరు భూలోక బమ్మలు కదా బాబూ మీకు కూడా కష్టాలేనా?" అన్నాడు వాడపల్లి.

చెళ్ళున చెర్నాకోలా తగిలినట్లనిపించింది పంతులికి నిర్వేదంగా నవ్వాడు.

"అయ్యా తవరేవనుకోనంటే.... "

"పర్వాలేదు చెప్పు."

"అయ్యా నేనుండే పాక చాలా బావుందండి. మా యింటిదీ నేను కలిసి దాన్ని మా యిదిగా తయారు చేశాం ఈ ఏల మేం స్నానాలు చేసి యిల్లంతటిని పాలతో కడిగేత్తాం. తవరు అదకొచ్చెయ్యండి " అన్నాడు వాడపల్లి

వాడపల్లిని పంతులు అప్యాయంగా చూశాడు "మరి నువెక్కడుంటావు?' అన్నాడు.

"నాదేముంది బాబూ" మట్టి పిసుక్కుని బతికే ఎదవని. రెండు రోజుల్లో మీలాటోరి కాళ్ళు పట్టుకుని చిన్న పాకేసుకుంటాను " అన్నాడు

పంతులు చటుక్కున లేచి నిలబడ్డాడు అమాంతం వాడపల్లిని వాటేసుకున్నాడు

వాడపల్లి ఖంగారు పడిపోయాడు. "ఇదేంటి బాబూ!!" అన్నాడు బెదిరిపోతూ


"అదంతేరా నేను ఆలస్యంగా కళ్ళు తెరిచాను ప్రపంచంలో వున్నవి రెండే కులాల్రా ఒకటి వున్నవాడూ, రెండు లేనివాడూ మనిద్దరిదీ ఒకటే కులం!! నడు మనం యిద్దరం పాకలోనే వుందాం. ఆ భూమిని పండించుకుని కలో గంజో కలిసే తాగుదాం" అన్నాడు పంతులు.

వాడపల్లి కళ్ళలో నీళ్ళుతిరిగాయి. పంతులు వంక అప్యాయంగా చూశాడు "పంతులుగోరూ పరిత్తితులు మారాయని మీరు మరీ బెదురు గొడ్డయి పోకండి బాబూ మీరు అగ్గరారపోళ్ళు, నాతో కలసి వుంటే మీ పరువేంకాను మిమ్మల్ని ఎలేశారనుకోండి మీ బతుకేం కానండి అయినా మీరు నాతో కలిసి వుండటం వలన ఈ కులాలు పోవండి మీరు మారారు నాకు అదే చాలండి మీరు నా తాయికి జారిపోనవసరం లేదు నన్ను పైకి రానీయండి. అసుంటీ! అసుంటీ! అంటూ మమ్మల్ని సిన్న సూపు సూ డకుండా వుంటే అదే సాలు రెండు రోజుల్లో పాక ఖాళీ చేసేత్తాను వచ్చెయ్యండి మగసాయం గురించి బాధ పడకండి. ఈ వాడపల్లి రకతం చిమ్మయినా సరే మీ భూమిని బంగారం సేత్తాడు ఎల్తానయ్యా" అంటూ పంతులు చెప్పే సమాదానం గురించి చూడకుండా వెళ్ళిపోయాడు వాడపల్లి.


అలా వెళ్ళిపోతున్న వాడపల్లికి రెండు చేతులూ జోడించి నమస్కారం పెట్టాడు పంతులుగారు. ●

మ్యూజిక్ పెట్టె!

1835, 1845 సంవత్సరాల మధ్య ఫ్రాన్స్ దేశంలో మ్యూజిక్ బాక్సుల ఉత్పత్తి ప్రారంభమయింది. ఒకే ఒక మ్యూజిక్ బాక్సు సహాయంతో ఆర్గన్, పియానో, మాండోలిన్, చర్చి గంటల శబ్దాల్ని పలికించవచ్చు. ఆ కాలంలో పాతిక పౌండ్లు ధర గల పాత మ్యూజిక్



బాక్సులు ఇపుడు వెయ్యి పౌండ్ల ధర యిచ్చి పురాతన వస్తువులు సేకరించేవారు కొంటున్నారు.



ముప్పయి రోజుల కౌగిలి!

దక్షిణ అమెరికాకు చెందిన కొలంబియాలో కౌగిలింతల పోటీ జరిగింది. కేవలం పెళ్ళికాని యువతీ యువకుల మధ్య మాత్రమే జరిగిన ఈ పోటీలో పన్నెండు వందల యాభై రెండు మంది (ఆరు వందల ఇరవై ఆరు జంటలు) పాల్గొనగా గార్డన్ కాక్సహిల్, జాన్ బ్రూక్స్ అనే యువతీ యువకులు మధ్య మధ్యలో ఆహారం తీసుకుంటూ నెల రోజులు కౌగిలింతలో ఉండిపోయి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కి పదహారువేల డాలర్ల ఫస్ట్ ప్రైజు కూడా కొట్టేశారు.

(పి. వి. యల్)

సీరియల్

ఆడపిల్లలు – అనుభవాలు

హరికిషన్

(గత సంచిక తరువాయి)

మళ్ళీ ఆదివారంతో గానే అభిలాష్ సావిత్రితో నూ, కోసలరామ్‌తో నూ చెప్పేడు సాయంత్రం నాలుగ్గంటలకే కథాశ్రవణం ప్రారంబించి ఆరుగంటలకల్లా పూర్తి చెయ్యమని సరేనన్నాడు కోసలరామ్ ఎందుకన్నది సావిత్రి

"ఈ అధ్యాయం చాలా సీరియస్‌గా, సానుభూతిగా సాగుతుంది పగ, కోపం, కరుణ, కార్పణ్యం, ఈ నాలుగు రసాలూ 'కథలో' కలిసి ఉంటయ్యి ఇంత సీరియస్ కదవిన్నాక కాస్త రిలీఫ్ ఉండాలి కనక మనిద్దరం డడడ్నాయ్ అన్నాడు అభిలాష్ కొంటి చూపు చూస్తూ

అర్ధం చేసుకున్నది సావిత్రి

ఈ డడడ్నాయ్ నుంచే ఆడ పిల్లల జీవితాలు నాశనం అవుతున్నయ్యి నాక్కావాల్సింది నిండు జీవితం పమిట నిండుగా కప్పుకుని తలవంచుకున్నది

చుబుకం పుచ్చుకొని తలపైకెత్తి ఆర్ద్ర నయనాల వైపు ఆప్యాయంగా చూసేడు

'పాప పుణ్యాల మీద నీకు నమ్మకం ఉన్నదా"

నా నమ్మకాలు నావి, పెళ్ళికాక ముందే అనుభవం పాపం అన్నది

దివ్య నవ్య బావాలతో నిట్టూర్చి, తన కుడిచేతితో సావిత్రి పెదవులను స్పృశించి తన పెదవులకు అద్దుకుని సావిత్రి ప్రతి రూపాన్ని మనస్సులో నిల్పుకుని ముకుళిత హస్తాలతో మూర్తీబవించిన నమ్రతా బావంతో చూసి 'సావిత్రీ సర్వ సద్గుణమైన నీ స్వచ్ఛమైన భావాలతో నన్ను ఆకట్టుకుంటున్నావు, వెరి నైస్, నువ్వు నాకు కాబోయే భార్యవే కాదు, అయిన ఆరాధ్య దేవతవు కోసలరామ్ కథవిను, కావాలంటే పిక్చర్‌కు వెళదాం అన్నాడు సరేనన్నది సావిత్రి

ఆదివారం సాయంత్రం నాలుగ్గంటలకల్లా కోసలరామ్ ఆ సముద్రపు వడ్డున అలలు చూస్తూ కూర్చున్నాడు అతని ముఖకవళికల్లో సంతోషం లేదు పాత అనుబవాలనూ, అనుభూతినీ నెమరు వేసుకుని, నిర్లిప్తత బావంతో బాధపడటం తప్ప అతని ముఖకవళికల్లో ఆనందరేఖలు లేవు

సావిత్రి వచ్చి నమస్తే చెప్పి కూర్చున్నది సావిత్రి ముఖంలో వెన్నెల మూడు మాసాలు ముందుకు వెళ్ళింది

కథ ప్రారంభిస్తాను అక్షింతలు చేతులోకి తీసుకోండి అన్నాడు ఇక్కడ అవేమిటా అని చూసింది సావిత్రి

'ఇసక చేతుల్లో ఉంచండి చాలు, ఎందుకంటే నా మీద ఇసక చల్లే సందర్భం రావచ్చు" అన్నాడు కాస్త చిరునవ్వే సమాధానం

'వినండి, విజేత విషయం, వివాహం సంగతి స్త్రీ మనస్సు చాలా అగాధమైనది అనే విషయం మీద మన అభిప్రాయాలు చెప్పుకున్నాం యూనివర్శిటీలో నా చదువు పూర్తయింది పి హెచ్‌డి చెయ్యాలను కున్నాను ఆ సంగతీ, సబ్జక్టు ఆలోచిస్తూ ఉండగానే, విజేత వల్ల పొందిన అనుభవంతో నాలో సెక్స్ వాంఛ తొంగి చూడసాగింది ఒకరోజున ఒక సినిమాకు వెళ్ళేను నేను కాస్త ఆలస్యంగా వెళ్ళేసరికి క్యూలో రెండువందల మందిక పైగానే ఉన్నారు లేడీస్ క్యూ చాలా తక్కువ నా దృష్టి ఒకమ్మాయి మీద పడింది ప్లీజ్ నాకూ ఒక్క టికెట్ తీసుకోండి అని అమ్మాయి సమాదానం చెప్పె లోగానే పది రూపాయల కాగితం చేతులో ఉంచాను టికెట్ తీసుకుని ఇచ్చింది థాంక్యూ చెప్పాను 'మీరు కోసలరామ్ అనుకుంటాను, విజేత మా బంధువు అని వెళ్ళిపోయింది 'నా ప్రతాపం సినిమా హాలువరకూ పాకిందన్నమాట' అనుకున్నాను మనస్సులో మూడో రోజున నా గదికి ఒకాయన వచ్చాడు తనను పరిచయం చేసుకున్నాడు. ఆ అమ్మాయి పినతండ్రి పెళ్ళి సంబంధం తండ్రిలేడు, తల్లి ఉన్నది పెళ్ళి చూపులకు వెళ్ళేను నా కంటికి, మనస్సుకు నచ్చింది పేరు కల్యాణి, ఒకర్తే కూతురు, కోరిన లాంఛనాలు, కొంత కట్నం, ఉన్న కొద్దిపాటి ఆస్తి అల్లుడు, కూతురుకు ఇచ్చి కల్యాణి తల్లి వీళ్ళ దగ్గరే ఉంటుంది ఆరోజునే ఇవన్నీ చెప్పేరు

విషయాలు విన్నారుగా, నేను బి ఏ పాసయాను ఉద్యోగం చెయ్యాలనే కోరికా ఉన్నది ఇల్లరికం కాదు, మా అమ్మ మనతో నే ఉంటుంది"

మీ హాబీస్ అన్నాను మనిషి నచ్చింది, మాట నచ్చి నేను మెచ్చాలి

'నో హాబీ ఈజ్ మై హాబీ అన్నది

విజేత ఏం చెప్పింది'.

'మీరు ఇష్టపడితే మిమ్మల్ని పెళ్ళి చేసుకోమని చెప్పింది సరేనన్నాను'

ఓ కె ప్రొసీడ్

నెల రోజుల్లో పెళ్ళయింది మరో మూడు మాసాలు దివ్యాను భూతుల్ని చవిచూశాము

ఒకరోజు రాత్రి

మీరు ఉద్యోగంలో చేరితే బావుంటుంది ఎక్కడా ప్రయత్నించటం లేదా అన్నది

'నా మనస్తత్వం బేషజం వైపే మొగ్గుతుంది గాని నా మీద మరొకరి బానిజాన్ని హర్షించదు ఒక భార్య, ఒక ఉద్యోగం, ఒక జీవితం, ఒక ఆఫీసు, నాకు ఇష్టం లేదు డబ్బు సంపాదిస్తాను, భార్యని పోషిస్తాను, ఎట్లా సంపాదిస్తాను అనేది నీకు అనవసరం అన్నాను కల్యాణి విస్తుపోయింది

సరే మీ ఇష్టం, కాని ఒక వేళ అరెస్టయితే బెయిలు ఎవరిస్తారో వాళ్ళ పేరయినా చెప్పండి' అన్నది

నా శరీరం మీద పెట్రోల్ పోసి అగ్గిపుల్లతో అంటించినంత మంట కల్యాణి రెండు దవడలూ వాయించాను కన్నీటిని కొనగోటితో నా ముఖాన చల్లి సంతోషంగా నవ్వింది

నేను చాలా అదృష్టవంతురాలినండీ' భారత నారీ మణుల జాబితాలోకి చేరిపోయాను భర్త ముద్దులతో పులకరించి ఎరుపెక్కిన ఈ బుగ్గలు ఆ భర్త చేతి దెబ్బతో ఎర్రగా వాచి పోయినయ్యంటే అంతకన్న అదృష్టం ఏమున్నది. ఈ అదృష్టం అందర్నీ వరించదండీ, అందర్నీ వరించదు. మీవారికి ఏం ఉద్యోగం అని పక్కింటి పిన్నిగారు అడిగినా,

జరిగిన కథ – 40: జగదీష్ స్థాపించిన పార్టీ వార్షికోత్సవంలో వరకట్న సమస్యపై శార్వాణి, మనిషి శీలంపై జగదీష్ ఉపన్యసిస్తారు. పెద్ద కూతురు పెళ్ళి కన్నా ముందు చిన్న కూతురు అసిరమ్మ పెళ్ళి చేయాలనే నిర్ణయానికి వస్తారు సావిత్రి తల్లిదండ్రులు. శ్రీవిద్య యింటికి భోజనానికి వచ్చిన హేమంత్ తన మనసులో మాట తల్లి జగదాంబకు తెలియజేస్తాడు. దగ్గరి బంధువు అనూరాధ నుంచి వచ్చిన లేఖ హేమంత్‌ను దుఃఖానికి గురి చేస్తుంది.



చెప్పలేని, చెప్పకూడని, చెప్పరాని ఉద్యోగం చేస్తున్నారనే చెప్పాను ఈ చాలీ చాలని అదృష్టంతో నేను సంతృప్తి పడలేనండీ, మీరు ఇంకా ఇంకా పురోగమిస్తే నేను చాలా సంతోషిస్తాను నా సంసార జీవితపు ఆన్సర్ పేపర్లు సరిగ్గా దిద్దండి నాకు ఫస్ట్ క్లాస్ రావాలంటే మీరు తాగాలి, మెరిట్ మార్కులు రావాలంటే పేకాట ఆడాలి, నాకు గోల్డ్ మెడల్ రావాలంటే మీరు పరస్త్రీ వ్యామోహ పారవశ్యంలో మునిగి తేలాలి గో ఎహెడ్ ప్లీజ్ అని నాకు పాదనమస్కారం చేసింది కల్యాణి

నాగుండెల్లో పాతిక తుపాకీ గుళ్ళు కళ్ళల్లో కత్తిపోట్లు. నోటిలో విషం, చేతులకు ఎర్రని వాతలు, మోకాళ్ళ మీద లాఠీ దెబ్బలు, అరికాళ్ళ కింద కణకణలాడే నిప్పులు, మాడుపగిలే కర్ర దెబ్బలు. నేను నిర్జీవంగా కుర్చీలో కూలబడ్డాను. కల్యాణి మాటల్లో అంతటి శక్తి ఉన్నది–

అయిదారు, రోజులు గడిచినయ్యి యాంత్రికంగానే కాపరం చేస్తున్నా ఇద్దరి మనస్సుల్లో శగలు, పొగలు మరో రెండు మాసాలు ఉమన్, వైన్, స్మైల్ పెంచుకున్నాను కమీషన్ ఏజంటుగా, అడ్వర్టయిజ్‌మెంట్ కన్సల్‌టెంట్‌గా, డిపార్ట్ మెంటల్ సప్లయింగ్ అండ్ సర్వీసెస్ కంపెనీకి క్యాన్‌వాసర్‌గా ఇట్లా అనేక అవతారాలు ఎత్తాను త్యాగరాజునీ, దర్మరాజునీ, చక్రధర్‌నీ, పంకజమల్లిక్‌నీ అన్నీ నేనే నా పర్సనాలిటీ, స్మైల్ నా వ్యక్తిత్వాన్ని పెంచి అందర్ని బోల్తా కొట్టేలా చేశాయి

ఒక్క సంవత్సరంలో యాభైవేలు సంపాదించాను. నా పెట్టుబడి ఐదువేలు. పార్టీలూ, పేకాట నాకున్న ఎస్సెట్స్. అద్దెకారు నంబర్ ప్లేట్లు మార్చటం ఆ తరువాత ప్రమోషన్. నా విషయాల్నీ తెల్సుకుంటూనే ఉన్నది కల్యాణి. కాని ఏమీ తెలియనట్లే ఉండేది. ఎదట పడి అడిగితే నేను

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయిత లందరికీ సూచనలు

★ రంగు ఛాయాచిత్రాలు, వ్యాసాలు, ఫీచర్‌లు పంపే వారు కాబినెట్ సైజుకి తక్కువ సైజు బొమ్మలు పంపకూడదు. ఫోటో వెనుక దాని వివరం– వారి పేరు కూడా వ్రాయడం మరిచిపోకూడదు.

★ నలుపు తెలుపు ఫోటోలలో 'వ్యాఖ్య'కు పనికొచ్చేవి వుంటే – వాటిని వ్యాఖ్య పోటీకి వాడుకుంటాం– తగినన్ని తపాలా బిళ్లలంటించిన స్వంత చిరునామా గల కవరు జతచేయవలెనన్నది షరా మామూలే!



★ కథలు కార్టూన్‌లు పేరుకు పోయి వున్నందు వల్ల– పరిశీలనలో కొంత జాగు సహజం.

★ నవలలు పంపించేవారు– ఆధునిక యితివృత్తం, ఉద్వేగ ఉత్కంఠ భరితమైన శైలి ఉండేలా చూడాలి!– పరిశీలనకు 3, 4 నెలలు పట్టవచ్చును.

★ కాంపోజిషన్‌లు కాని వ్యాసాలు, ఫీచర్‌లు, బొమ్మల కథలు, కొత్తరకం రచనలు వీటికి ప్రథమ తాంబూలం అయితే స్వంత చిరునామా గల స్టాంపులున్న కవరు షరా మర్చిపోతే అవి త్రిప్పి పంపలేము.

★ మారుతున్న ముస్తాబు వస్తున్న మార్పులు గమనించి మీరంతా వీక్లీకి సహకరించాలని– పాఠకుల అభిరుచిని ప్రమాణాన్ని తులనాత్మకంగా చూసుకొని రచయితలు మాతో సహకరిస్తారని ఆశ–

–సంపాదకుడు.

ఆడపిల్లలు అనుభవాలు

పిడికిలి విప్పుతానని తెల్సు కాని క్రమేపీ ఓర్పు సహనం నశించి నన్ను తప్పించుకుని తిరిగేది దాంపత్య జీవితానికి దూరంగానే ఉండేది

సావిత్రిగారూ, నేను చాలా మందిని మోసం చేసి డబ్బు సంపాదిస్తుంటే నా భార్య నన్ను ఏవగించుకుని నాతో ఘర్షణ పడేది ఫలితం నేను ఆవిడను కొట్టేవాడిని

ఒకరోజున

నా ఆఖరి మాట" అన్నది కల్యాణి

'ఆఖరి మాట అంటే, నువ్వు ఆత్మహత్య చేసుకుంటావా' నవ్వుతూ అన్నాను

'లేదు మీ మనస్సునీ, వ్యక్తిత్వాన్నీ, హత్యచేసి వెళతాను, ఈ మోసాలూ, వ్యభిచారాలూ, వ్యాపారాలూ మానార్తా లేదా"

మానుకోను, ఆ జీవితంలోనే నాకు కావలసిన ఆనందం ఉన్నది'

భార్య భర్తను అనుసరించాలా, భర్త భార్యను అనుసరించాలా

"ఏ విషయంలో '

ఆనందమయ జీవితాన్ని గడపటంలో

భర్తనే భార్య అనుసరించాలి అన్నాను నా వైపు ప్రశ్నార్థకంగా చూసింది

మాట తప్పరు కదా, ఆనందమయ జీవితాన్ని గడపటంలో భార్య భర్తనే అనుసరించాలి, అవునా బాగా ఆలోచించి చెప్పండి"

అవును, అవును, అవును' అన్నాను

చక్కగా ముస్తాబయింది, కల్యాణి నాతో షాపింగ్‌కో, సినిమాకో అనుకున్నాను

"నేను వెళుతున్నాను, మీరు ఏవిధంగా లాడ్జిల్లో సుఖసంతోషాల్ని గడపటానికి వెళుతున్నారో అదే విధంగా నేనూ అనుసరిస్తాను" అన్నది

అర్థమైంది. నా తల తిరిగి పోయింది పెడరెక్కలు విరిచి కట్టి చావబాదాను

ఆ రాత్రి ఎవరికీ భోజనం లేదు అడ్డం వచ్చిన అత్తగారినీ కొట్టేను తెల్లవారింది

కల్యాణీ, తల్లీ లేరు దిండు మీద ఉత్తరం

డియర్ కోసలరామ్,

నువ్వు మగాడివి, నా దౌర్భాగ్యం కొద్దీ నా భర్తవు నీలో ఒక్క మగతనమే ఉన్నది గాని మానవత్వం లేదు మోసం నీ ఊపిరి, వ్యభిచారం నీహాబీ, అబద్ధాలు నీ నైజగుణం వ్యక్తిత్వాన్ని నాశనం చేసుకొని రాక్షస ప్రవృత్తితో జీవిస్తున్న పరమ కిరాతకుడివి గుడ్‌బై ఫరెవర్–

కల్యాణి

"సావిత్రిగారూ! నాలుగో అధ్యాయం సమాప్తం అన్నాడు కోసలరామ్– అభిలాష్ వచ్చి సావిత్రి చెయ్యి పుచ్చుకున్నాడు– ఈలోకంలోకి వచ్చింది సావిత్రి

(ఇంకా ఉంది)



అందరి పిల్లల్లా ఖాళీ దొరికి నప్పుడల్లా కుట్లనీ, అల్లిక లనీ, పెళ్లి కూతుర్నీ, పెళ్లి కొడుకునీ చేయడమనీ చేయదు వసంత. పదకొండేళ్ల వసంత రేకులో, మేకులో, స్క్రూడ్రైవర్లతో, సుత్తులతో యెప్పుడూ యేదో వొకటి చేసి సాధిస్తుంది.

తండ్రి రామనాధానికివన్నీ అంటే విసుగు. కూతుర్ని ఏ పంతులమ్మనో, డాక్టర్నో చెయ్యాలని అతని ఆశ

ఆ వేళ ఊరు నుంచి వసంత తాతయ్య వచ్చారు ఆయన వసంత తల్లి వసుంధరకు తండ్రి

"మీరొచ్చిన రైలు యే సూత్రం మీద పని చేసిందో చెప్పండి తాతయ్యా' అంటూ గట్టి ప్రశ్న వొకటి వేసింది

ఆయనికి వయసు మాత్రం మళ్లింది తెలివితేటల్లో పడుచువాళ్ల కంటే ముందే ఉన్నారు

మనవరాలి వేపు కాస్సేపు ఆశ్చర్యపోయి చూశారు.

తన కూతురు వసుంధర అక్కడే నిలబడి ఉంది

అల్లుడు రామనాధం ఆ ప్రశ్నకు సరైన సమాధానం తెలియక బుర్ర గోక్కుంటున్నాడు

ఆ ముసలాయన తన కూతురు వసుంధర ముఖంలోకి సాలోచనగా చూశాడు.

ఆ చూపుల్లో భావన, గతంలోకి లాక్కుపోయిందామెను మళ్లీ తేరుకుని, "అవున్నాన్నా! యెప్పుడూ ఏదో ఒకటి రిపేరు చేస్తూ ఉంటుంది వసంతకు మెకానిక్ పనులంటే చాలా యిష్టం

"నీకు లాగేనన్న మాట" బరువుగా అన్నాడు

తండ్రీ కూతుళ్ల సంబాషణ విన్న రామనాధం నిర్లక్ష్యంగా నవ్వేడు ఆ నవ్వులో వేళాకోళం– వెటకారం!

ముసలాయన మెదడు చురుగ్గానే ఉంది వెంటనే అది గ్రహించి 'చూడు అల్లుడు గారూ! నా కూతుర్ని పొగుడు కుంటున్నానని కాదు, అమ్మాయి వసుంధర కూడా వసంతలాగే యింట్లో యెప్పుడూ ఈ మెకానిక్ పనులు చేస్తుంటే మందలించే వాణ్ణి. చాలా సార్లు కొట్టాను కూడా తాను సైన్సు సబ్జెక్ట్సు తీసుకుని యింజనీరింగ్‌కి వెళ్తానంటే అప్పట్లో నేను కాదన్నాను, ఆర్ట్సు సబ్జెక్ట్సు తీసుకోమని నిర్బంధించాను కాని తన కిష్టంలేని ఆ చదువు అక్కర్లేదంది– కాని ఫస్టు మార్కులు తెచ్చుకునే వసుంధరను తన యిష్ట ప్రకారం ఆ నాడు చదివించి పై చదువులకు పంపుంటే తాననుకున్నట్టు పెద్ద యింజనీరే అయ్యుండేది. కాని నా మూర్ఖత్వం కొద్దీ, అమ్మాయి అభిరుచి గ్రహించలేక, గ్రహించినా అది ఆడపిల్లలకు తగదనీ, వెంటనే యెవర్నో చూసి, పెళ్లి చేసేద్దామనీ అనుకున్నానే గాని తన కోరికల్ని నెరవేరనివ్వలేదు–

"ఆడపిల్ల ఏ టైపిస్టో, ఏ పంతులమ్మో అయితే చాలనుకునే మనుషులు అంతరించే రోజులొచ్చాయి అల్లుడు గారూ" అన్నాడు ముసలాయన

రామనాదంకి మామగారు చెప్పింది బుర్ర కెక్కింది ఇంత చదువూ చదివి యింకా పాతకాలపు మురికి ఆలోచనలేమిటి తన బుర్ర నిండా – తనకిపుడు మామగారి అనుభవం వెలుగునిచ్చింది

"వసుంధరా', అమ్మాయినో సారి పిలు, అసలు తనేం చదువుతా నంటుందో అడుగుదాం అన్నాడు రామనాదం

"అమ్మాయి మంచి పనిలో ఉంది

'ఏం పనిలో?

మీరు మెకానిక్ షెడ్డుకి తీసుకెళ్లా లనుకుంటున్నారే మన స్కూటర్ని– మన అమ్మాయి వసంతే రిపేరు చేస్తోంది

ఇక రామనాదానికి పూర్తిగా అర్థమయ్యింది కూతుర్ని ఏం చదివించాలో

●

ఆంధ్రాలో అంతుచిక్కని నేరాలు

టాక్సీలు మాయం : డ్రైవర్లు హతం!

ఆ టాక్సీ డ్రైవర్ కునికిపాట్లు పడుతూనో ఒంటరిగా వెడుతూనో ఉంటాడు ఇంతలో ఓ మంచి పార్టీ అతనికి దొరుకుతుంది కారు ప్రయాణం జాలీ జాలీగా రెండు మూడు మైళ్ళు సాగుతుంది డ్రైవర్ మెడకు రివాల్వర్ ఆనుతుంది కాసేపటికి డ్రైవర్ శవమై కారు ఆగంతకుల వశమై ఇది మీారు ఏ హాలీవుడ్ సినిమాలోనో చూసే ఉంటారు అమెరికా, జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లోనో జరుగుతాయని విని ఉంటాం కాని

మన రాష్ట్రంలో మన నగరాలలో ప్రయాణీకుడిగా వెనుక సీట్లో కూర్చున్న వ్యక్తి పరలోకానికి తీసుకుపోతాడని ఏ టాక్సీ డ్రైవర్ వూహిస్తాడు? కిరాయికి మాట్లాడుకున్న ఫ్యామిలీని దింపటానికి వెడుతుండగా డ్రైవర్‌ను వైరుతో పీక నులిమి హత్య చేసి, కార్లు అపహరించుకుపోతున్న దారుణ సంఘటనలు తీవ్ర సంచలనం కలిగిస్తున్నాయి.



సారధిలేని సంసారం అయిపోయిందిది.

13 టాక్సీలు అదృశ్యం 4 శవాలు లభ్యం!

హైదరాబాద్‌కు పోయినేడాది 88 నవంబరు 20న కిరాయికి వెళ్ళిన డ్రైవర్ రియాజ్ (28) నందిగామ దగ్గర మున్నేరు నది వద్ద శవమై తేలాడు అతని కారు కనబడలేదు డిశంబరు 6న రాయవరం నుండి బందరు వెడుతున్న కారు డ్రైవర్ వాసిరెడ్డి అప్పారావును పునాదిపాడు వద్ద హతమార్చారు మూజిబీడు టాక్సీ కారు ఉప్పులూరు పునాదిపాడు మధ్య వంతెన వద్దకస్తూరిశ్రీనివాసరావును జనవరి 28న పరలోకానికి పంపారు ఈ రెండు కార్లు బురదలో కూరుకుపోవడంతో శవాలను కార్లలో వదిలి వెళ్ళిపోయారు

డిశంబరు 22 న రైల్వే స్టేషన్ వద్ద హైదరాబాద్‌కు కిరాయికి వెళ్ళిన డ్రైవర్ బి మల్లేశ్వరరావు కారు ఆచూకీ తెలియలేదు ఇవిగాక ఉయ్యూరులో రెండు, బందరులో రెండు, ఎలూరులో ఒకటి డ్రైవర్లతో సహా కార్లు అదృశ్యమైనాయి– మొత్తం 13 కార్లు అదృశ్యం కాగా నలుగురి శవాలు మాత్రమే దొరికాయని డ్రైవర్లు చెప్పారు

ఈ వింత హత్యల పట్ల ప్రజలు, డ్రైవర్లే కాక పోలీసు అధికారులు కూడా హతాశులవుతున్నారు

అంతులేని కథ? యిది

ఫిబ్రవరి 2న బస్టాండు నుండి మధ్యాహ్నం హైదరాబాద్ కిరాయికి వెళ్ళిన తిరుమలశెట్టి వీరరాఘవులు (42) నిజామాబాద్ జిల్లా దొమకొండ సమీపంలో శవమై తేలాడు ముగ్గురు కూతుళ్ళు గల రాఘవులు ఇంకా ఇద్దరికి పెళ్ళి చేయవలసి ఉంది ఇప్పుడు ఆ కుటుంబ పోషణా భారం బాధల్లో ఉన్న భార్య విజయలక్ష్మి (34)పై పడింది

"స్పేర్"ల కోసమా?

విడిభాగాల కోసమే ఈ దారుణాలకు పాల్పడి ఉండవచ్చునని కొందరు డ్రైవర్లు అభిప్రాయపడ్డారు వింత హత్యల ముఠాకు హైదరాబాద్‌కు సంబంధాలు ఉన్నాయని అంటున్నారు అదృశ్యమైన కారులను హైదరాబాద్‌లో చూసినట్లు అక్కడి డ్రైవర్లు చెపుతున్నారని చెప్పారు ఒక ఫ్యామిలీలా నమ్మకం కలిగేలా పార్టీ వస్తోందని వారిలో ఒక మహిళ ఖచ్చితంగా ఉంటోందని డ్రైవర్లు తెలిపారు హంతకులలో ముస్లిమ్‌లు ఉన్నారని చెప్పారు

ఆస్తి కోసం హత్యలు బస్సు దోపిడీలు జరగటం సర్వసాధారణమై పోయాయి జనాబా వృద్ధితో పాటు శాస్త్రాభివృద్ధే కాక అత్యాచారాలకు పాల్పడే మార్గాలు కూడా గణనీయంగా వృద్ధి చెందాయి నేడు జరుగుతున్న కార్లు డ్రైవర్ల అదృశ్య సంఘటనలు వింటుంటే భవిషత్ భయం వేస్తోంది ఓ కప్పు కాఫీ కోసం, రు 25 ల విలువ గల ఎలక్ట్రానిక్ వాచీ పెట్టుకుని బస్సులో వెడుతుంటే చెయ్యి నరికి వాచి దోచుకున్న సంఘటన రోజా దగ్గరలోనే ఉందనిపిస్తోంది

అంతు పట్టని మిస్టరీగా మారిన ఈ వింత సంఘటనల పట్ల డ్రైవర్లు, యజమానులు అధికారులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు

-పెమ్మరాజు శ్రీనివాస్

పుస్తకాల పేజీ

★ ప్రభవగీతాలు(కవితాసంహిత)

రచయిత టి హెబ్బార్ నాగేశ్వరరావు, వెల ఐదురూపాయలు, పుటలు 56, ప్రతులకు, సాహిత్య నికేతన్, 3-4-852, బర్కత్‌పురా, హైదరాబాద్-500027 హృదయంతో పరిశీలిస్తే సహృదయంగమంగా వుంది. ప్రాచీనభావం, అధునాతనమైన ఫక్కీలో రచయిత ఈ గీతాలను ప్రభవింపచేశారు

★ స్త్రీ (వచనకావ్యం)

రచయిత కొల్లూరి, వెల ఆరురూపాయలు. పుటలు 52, ప్రతులకు ఎక్స్‌రే పబ్లిషర్స్, కొల్లూరి హౌస్, అమలాపురం-533202 ఇనుప పాదాల కర్కశ వ్యవస్థలో జీవితాంతం స్త్రీ అనుభవిస్తున్న వేదనను కావ్యరూపంలో అందించారు రచయిత

★ మహోదయం(కవితాసంపుటి)

రచయిత బూర భిక్షపతి, వెల పదిరూపాయలు. పుటలు 62, ప్రతులకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్-500001

★ గుండె పూసిన గులాబీ (కవితాసంపుటి)

రచయిత డాక్టర్ తంగిరాల వెంకట సుబ్బారావు, వెల పదిరూపాయలు, పుటలు 60, ప్రతులకు శ్రీవత్స ప్రచురణలు, జ్ఞానభారతి, బెంగుళూరు సాంఘిక పరివర్తనం గురించీ, దోపిడీని నిర్మూలించడాన్ని గురించీ రచయిత తమ కవితలో తెలియజేశారు

★ అరుణ కిరణాలు

రచయిత పెద్దింటి వెంకట శేషబాబూచార్య, వెల ఐదురూపాయలు, ప్రతులకు రసరంజని పబ్లికేషన్స్, క్వార్టర్ నెం జె 35/1, సెక్టర్-5, శ్రీరాంనగర్-532101, విజయనగరం జిల్లా

దూరదర్శనం
లత

పెళ్ళి సందడి

మంగళవారం ప్రసారమయిన ఈ నాటకం ఏమీ బాగుండలేదు సెట్స్ మీద వేసిన పాతకాలపు నాటకం. డైలాగులు పూర్ హాస్యం అపహాస్యమైంది మంగళవారం నాటకాలు ఇంకొంచెం శ్రద్ధ తీసుకోవాలి టి వి

హిమబిందు

ఆఖరి భాగంట అమ్మయ్య ఈ బుధవారంతో అయిపోతున్నది

గాలిబ్

ఢిల్లీ నుండి వస్తున్న "గాలిబ్" నాటకం చరిత్రకన్నా సినిమాకి దగ్గరగా ఉంది. అది కూడా ఆడని సినిమాకి.

గాలిబ్‌కి తన భార్య ఉమ్రావ్‌బేగమ్ అంటే పెద్దగా ఆరాధనా ప్రేమా లేదని చరిత్ర. ఈ నాటకంలో వాళ్ళిద్దరూ మహా అన్యోన్య దంపతులు. గాలిబ్‌కి ఎనమండుగురు పిల్లలు పోయినారని చరిత్ర ఇప్పటికి ఇద్దర్ని చంపారు నాటకంలో- ముస్లిం మతంలో త్రాగటం పాపం. కాని గాలిబ్- త్రాగితే ఇక స్వర్గమెందుకు? అనేవాడు- నాటకంలో పిల్లలు పోవటం వలన త్రాగుడుకి అలవాటయినట్లు చూపిస్తున్నారు బహదూరుషా అతన్ని గౌరవించలేదని కవిత వ్రాసే ఖర్మ నాకేల? అంటాడు అప్పటికే పార్శీ భాషలో నే వ్రాస్తున్నా ఈ మహాకవి- పిరోజి పూరుజర్సా వాతనులుగ సంవత్సరానికి పదిహేను వందలు వచ్చేవి అందులో సగం గాలిబ్‌ది అతని ప్రియురాలు డోమిని పోయినప్పుడు విచారించినట్లు- దేశం కోసం ఆయన విచారించినట్లు తోచదు కందటి వారం అంటే చరిత్రలో పద్దెనిమిది వందల ఏభై ప్రాంతంలో ఆయన తన పెన్షను విషయంలో కలకత్తా వెళ్ళాడు కాని ఆ పెన్షను ఆంగ్లేయులు ఇవ్వటం ఆపారు- అల్పమైన ఆశా ఎందుకీ గర్వం అన్నీ వ్యర్థం- అన్నాడాయన ఏదో సాగుతోంది నాటిక.

కృష్ణ సాహిత్యం

చర్చా ప్రసంగం ఇందులో శ్రీ వారా రామనాథశాస్త్రిగారూ- విశ్వనాథ పావని శాస్త్రి పాల్గొంటారు- కృష్ణుడు యోగీశ్వరుడే అనుమానం లేదు కాని ఆయన బాల్యంలో గుమ్మడేడే పాటలో తల్లితనాన్ని మెచ్చుకొన్న శాస్త్రిగారు ధైర్యంగా ఆయన శృంగార జీవితాన్ని చెప్పటానికి మొగమాటపడి అష్ట ప్రకృతులూ సహస్రార చక్రంలాటి పాత వేదాంతం కృష్ణుడికి అంటగట్టటం బహుశా పొరపాటనుకుంటాను అలాగే కృష్ణశబ్దం ఎలా పుట్టిందంటె బహుశా పూర్వం అలాటి శబ్దాలు ఉన్నాగాని గర్గుడు పెట్టిన పేరే కృష్ణ- అన్నారు అదికాదు- హిమం కురిసిన చలితోనూ ఆహారలేమితోనూ బాధపడుతున్న మానవజాతి సూర్యుడిని ప్రార్థిస్తూ కురు ఉష్ణ- అన్న ప్రార్థనే కాలాంతరంలో కృష్ణ అయింది- ఆ శబ్దంతో అనేక మంది కృష్ణావతారానికి ముందే పిలువబడ్డారు. అయితే వసుదేవ కృష్ణుడు మహావ్యక్తిత్వం కలవాడు ఆయన తరువాత ఆ పేరు దైవ నామానికి పర్యాయపదం అయింది నేడు మోహన (లత) వంశీ తెలుగుదేశంలో ఇంటింటా వెలసినట్లు- మహావీరుడూ శృంగారమూర్తి రాజకీయవేత్త అయిన కృష్ణుడు వేదాంతి కూడా కావచ్చును గాని- శాస్త్రిగారు మొత్తం వేదాంతానికే ఆయన్ని అంటకట్టడం అంతబాగాలేదు మన ఆదర్శ వ్యక్తులు వేదాంతులు అనటంవల్లనే జాతి నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉంది బౌద్ధ యుగంలో లాగా కృష్ణుడు మోహనవంశీగాని .. శుష్కవేదాంతికాదు

భారత్ ఏక్‌ఖోజ్

ఈ వారం అశోకుడు తన తమ్ముడిని చిన్న కారణం వలన విహారానికి పంపుతాడు కళింగ యుద్ధంలో జరిగిన జన నష్టాన్ని చూసి విరక్తుడై రాజ్యం త్యజించి బౌద్ధదర్మం అని చెప్పలేం గాని మొత్తానికి మన పూర్వ ఋషులవలె రాజ్య త్యాగాన్ని చేస్తాడు

అశోకుడి సోదరుడు తిస్స అన్నగారికి శ్రమకుడిగా కనిపించలేదు పైగా నేను బ్రాహ్మణత్వం కోసం ప్రయత్నిస్తున్నానంటాడు పండిట్జీకి సర్వమత సహనం ఉన్నా గాని కాస్త బ్రాహ్మణీకం అంటే మొగ్గు ●

★ నమ్మాళ్వారు

రచయిత ఆంగ్లమూలం ఆ శ్రీనివాసరామవన్, తెలుగు సేత చల్లా రాధాకృష్ణశర్మ, వెల ఐదురూపాయలు పుటలు 109, ప్రతులకు సాహిత్య అకాడమీ ప్రధాన కార్యాలయం, రవీంద్రభవన్, న్యూఢిల్లీ – 110001

★ జీవనతీరాలు

రచయిత దిలావర్, వెల పదిరూపాయలు, పుటలు 50, ప్రతులకు ఎం డి అక్బర్, సమతాప్రచురణలు నేలకొండపల్లి – 507160, ఖమ్మంజిల్లా

★ గీతం నా సంకేతం

రచయిత కనపర్తి రామచంద్రాచారి, వెల ఐదురూపాయలు, పుటలు నలుబది రెండు, ప్రతులకు రచయిత, పాతమున్సిపల్ వీధి, ఇం నెం 7-3-66, సిద్దిపేట-502103 ●

[illegible]క్షణం యన్న [illegible]
[illegible]యా [illegible]
[illegible] అన్నది [illegible] అందం ఆమెది. ఆమె అందాన్ని [illegible] దివ్యాలంటే ఆమె అవయవ స్థానమే [illegible] ఉపమానయములే కాని ఉపమానములు కావు. ఆమె అందాన్ని మించిన మరో అలంకారం విద్య. అందుకే విద్యా సర్వస్య భూషణమ్ అన్నారు. ఆమె ఎం. కాం. చదువుతుంది. అయితే ఆమెకున్న ఒక లోపం అహంకారం. ఎదుటి వ్యక్తిని ఏడిపించే గుణం. అదే ఆమెను పెడదారి పట్టించింది. ఇంతకూ ఆమె పేరు శుభ.

ఆమెను కాలేజీలో చాలామంది ప్రేమించారు. కానీ ఆమె ప్రేమించినట్టు నటించేది. కొందర్ని ఏడిపించింది. మరి కొందర్ని పరాభవించింది. అయితే ఆమె కున్న మంచి లక్షణం సాంప్రదాయాన్ని గౌరవించడం. పెద్దల నిర్ణయాలను గౌరవించడం అందుకే పెళ్ళి విషయంలో పెద్దల మాటను కాదనే ఉద్దేశ్యం లేదామెకు. ఆ రోజు కూడా వచ్చేసింది ఆమె ఉద్దేశ్యాలకు పరీక్షపెట్టే సమయం, ఆమెకు జరగబోయే పెళ్ళిచూపులు.

* * * * * *

ఆ రోజు శుభకు కాబోయే [illegible] పెళ్ళిచూపులు. ముందు గదిని అందంగా అలంకరించారు. సోఫా, కుర్చీ, టీపాయ్ [illegible] కప్పులు అన్నీ [illegible] జరిగింది. గదిలో [illegible] అలగ్జాండర్ అగరొత్తుల సువాసన [illegible].

"ఏమేవ్! బావగారు – వారు వచ్చేసారు" గుమ్మం లోంచే గట్టిగా అరిచారు శుభ తండ్రి పరాంకుశం

[illegible]
[illegible] అమ్మాయి [illegible]
[illegible] చదువుకుంది [illegible]
చదివాడు. [illegible]
[illegible]

"అమ్మా! అతడు [illegible] తక్కువ చదువు కున్నాడు [illegible]"

దానికి ఆయన [illegible] "అతను బి. ఎస్సీ చదివాడు [illegible] నేను చెప్పేను [illegible] కద్దమ్మా" అన్నాడు [illegible] అయిపోయింది.

ఇక పెళ్ళికొడుకు వినయ్ గురించి [illegible] చెప్పాలి. వినయ్ పేరుకి తగ్గట్టుగానే వినయవంతుడు. చాలా మంచి వ్యక్తి. బంధు వర్గంలోనే కాక అందరి దృష్టిలోనూ మంచివాడిగా గుర్తింపు పొందేడు. సహజంగా ఆదర్శభావాలున్న వ్యక్తి. స్త్రీని గౌరవించే భావం కల మనిషి. కట్నం కూడా పరాంకుశంగారు తనంతట తానుగా ఇస్తానన్నారే తప్ప అతడు అడగనూలేదు, అడిగించనూలేదు.

ఒక శుభ ముహూర్తాన వినయ్‌కి – శుభకి వివాహం జరిగిపోయింది

* * *

వారి మొదటిరాత్రినాడే వినయ్ తన ఆశయాలను – ఉద్దేశ్యాలను శుభకి చెప్పాడు. కొద్దిగా [illegible] అనిపించినా అతడి ఆలోచనలు ఆమెకు నచ్చేయి.

"అయితే శుభలేఖల్లో మీ పేరు దగ్గర బి. ఎస్సీ అని వేయించుకున్నారే నా పేరు దగ్గర ఎం. కాం. అని వేయించలేదేం" అలా కావలనే అడిగింది

"అది మా నాన్నగారిపని. నేనూ దానిగురించే బాధపడ్డాను అయినా మీ శుభలేఖలో కూడా

[illegible] వాళ్ళు. [illegible] ఆమెతోను [illegible] [illegible]

శుభ – వినయ్‌ని బాగా అర్థం చేసుకుంది. అతని ఆశయాలు ఆమెకు నచ్చేయి. తనని మామూలు స్త్రీగా చూడకుండా ఒక గొప్ప స్త్రీగా అతడు [illegible] తీరు ఆమెకి నచ్చింది. తనకు జీవితంలో [illegible] అంటూ ఉంటే అది ఆమెనే అని అతని [illegible] అది ఆమె గ్రహించింది.

[illegible] వెల తర్వాత వారి పరిస్థితి ఎలా [illegible] ఇద్దరూ యిప్పుడు పెళ్ళికాని యువతీ యువకుల్లా ప్రేమించుకుంటున్నారు. పెళ్ళి కానప్పుడు పుండే ప్రేమ ఆకర్షణతో కూడిన ఇష్టత. కాని [illegible] ఆ ప్రేమ కాదు. ఉద్దేశ్యాలు, ప్రవర్తన, [illegible] అభిరుచులు ఒకరివి మరొకరికి నచ్చి [illegible] బాంధవ్యాన్ని మనసులుని ప్రేమించుకుంటున్నారు.

"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే
తత్ర దేవతాః"

ఎచ్చట స్త్రీలు పూజింపబడుదురో అచ్చట దేవతలు ఆనందముతో క్రీడింతురు. దేవతలు అనగా శుభ పరంపరలు అని భావము.

ఇచ్చట కూడా అదే జరిగింది.

[illegible] అతని వివాహం జరిగిన రెండు నెలలకి అతడికి బ్యాంకులో ఉద్యోగం వచ్చింది. ఇక అతడి ఆనందానికి అవధులు లేవు. ఈ అదృష్టానికి కారణం నువ్వేనంటూ ఆమెను పొగిడేవాడు.

"న భార్యాయాః పరం సుఖమ్"

"మానవునికి ఉత్తమ సుఖము నిచ్చునది భార్యయే అన్నది [illegible]

[illegible] ఆమెను ఆరాధిస్తున్నాడతడు. పెళ్ళికి ముందు ప్రియురాలినే కాదు – పెళ్ళయ్యాక భార్యను కూడా ఆరాధించవచ్చునని [illegible]

సత్యం బ్రూయాత్! ప్రియం బ్రూయాత్!!

పల్లేర్లమూడి మధుశ్రీ

గారు. అప్పుడే వరుసలు కలిపేస్తూ –

వచ్చినవారు సోఫాలో కూర్చున్నారు. ఫలహారాల కార్యక్రమం పూర్తయ్యాక ఆమెను తీసుకొచ్చి వారికి ఎదురుగావేసిన చాపమీద కూర్చోబెట్టారు. అతడామెను చూసాడు – చూడడం కాదు వీక్షించాడు

"ప్రసన్నా కారేమ సర్వేపి స్నిహ్యతి"

చక్కని రూపంగలవారిని చూడగానే అందరూ స్నిగ్ధులవుతారు. అలాగే అతడూ ఆ స్నిగ్ధను చూసి ముగ్ధుడయ్యాడు. ఆమెకు కూడా అతడు నచ్చాడు. లాంఛనాల విషయానికి వస్తే కట్నం విషయంలో లేదుగా"

"అవును మా నాన్నగారే అలా చేసారు. చదువులోను, డబ్బులోను, వయసులోను, పొడుగులోను అన్నింటిలోను మగవాడే ఆడదానికన్నా అధికుడై వుండాలా?"


"అక్కరలేదు కావాలంటే ఈ మొదటి రాత్రి ఈ గదిలో ఇంక ఎవరూ లేరు మనమేకదా! నిన్నెవరూ వెక్కిరించరు కావాలంటే నువ్వు నా కన్నా ఎంత అధికురాలివో నిరూపించుకో" అన్నాడతడు ఆమెను చుట్టేస్తూ.

విషయంలో నిజమయ్యింది

ఇంకా ఆమే ఒకటి రెండుసార్లు అబద్ధాలాడి అతడిని ఏడిపించింది అయితే అప్పుడు మాత్రం అతడు చాలా ఫీలయ్యాడు. ఇంకెప్పుడూ అలా ప్రాక్టికల్ జోక్స్ వేయొద్దని చెప్పేడు అయితే అనుభవం జరిగితేకానీ ఎవరికీ తెలిసిరాదు

"వితే క్షీతే వితరణ మతిం కరు
మెచ్చుంతి మూఢాః"

"ఆస్తి హరించిపోయాక మూర్ఖులు అయ్యో! దాన ధర్మాలైనా చేయకపోతిమే" అని చింతిస్తారు.



అటువంటి స్వభావం ఆమెది

ఒకరోజు శుభకి విచిత్రమైన ఆలోచనవచ్చింది రెండు సంవత్సరాలైనా తన భర్తలో ఏ కాస్తంత మార్పు రాకపోవడం ఆమెకి ఆశ్చర్యం కలిగించింది అతడి గొప్పతనాన్ని ఆమె మరో కోణంలో ఆలోచించింది అది కేవలం అతడి గొప్పతనం కాదు, నేనూ అతడికి అనుకూలంగా ఉంటున్నాను నేను ఏం చేసినా అతడు నన్ను ఆరాధిస్తే - నాటెస్ట్‌లో అతడు నెగ్గితే ఆ తర్వాత జీవితాంతం నే నతడిని ఆరాధించాలి అని నిర్ణయించుకుందామె భార్యకు - భర్తకు మధ్య జయాపజయాలేమిటి? ఒకరి విజయం లేక అపజయం మరొకరిది కాదా? అతడు అంతలా ఆరాధిస్తున్నప్పుడు నేనూ ప్రేమించ వచ్చును కదా? మళ్ళీ ఈ పరీక్ష లెందుకు? అన్న విషయంతో చలేదామెకు

అందుకే వినాశకాలే విపరీతబుద్ధిః అన్నారు

* * *

ఒకరోజు సాయంత్రం వినయ్ బ్యాంకు నుంచి ఇంటికొచ్చేసరికి ఇంటికి తాళంవేసివుంది అప్పుడు గుర్తు కొచ్చిం దతడికి తాను మధ్యాహ్నం బ్యాంకుకు వచ్చేముందు సాయంత్రం మా ఫ్రెండ్స్‌తో షాపింగ్ కెడుతున్నాను వచ్చేసరికి ఆలస్యమవుతుంది డూప్లికేట్ కీ తీసుకువెళ్ళండి. అని ఆమె చెప్పినమాట

వినయ్ తాళం తీసుకుని లోపలకు వెళ్ళేడు స్నానంచేసి మళ్ళీ బయటకువెళ్ళి ఓ గంటసేపు తిరిగొచ్చాడు ఆమె అప్పటి కింకా రాలేదు అతడు బయట వరండాలో ఈజీచైర్ వేసుకుని ఒక నవల చదువుతూ కూర్చున్నాడు కథ చాలా బాగుందని పించిందతడికి భారతీయ సాంప్రదాయంపై వ్రాసిన కథ అది హరిశ్చంద్రుడి మనస్తత్వంతో బ్రతికే ఓ సత్యవంతుడి కథ

ఎనిమిదిన్నర అయినా ఆమె రాలేదు అతడికి ఆకలి విపరీతంగా వేస్తోంది అయినా ఆమె వచ్చాక కలిసి భోజనం చెయ్యవచ్చని కూర్చున్నాడు కొన్సేపటికి కుర్చీలో నే మాగన్నుగా నిద్రపట్టింది

సమయం ఎంతసేపు గడిచిందో అతడికి తెలియదు హఠాత్తుగా మెలుకువ వచ్చిందతడికి చేతికున్న వాచీ చూసుకున్నాడు సమయం పదకొండు అయింది అతడికి ఆశ్చర్యం వేసింది ఈ రెండు సంవత్సరాల్లో శుభ ఎక్కడికెళ్ళినా ఎప్పుడు అలా అంత రాత్రి వరకూ రాకుండా ఉండలేదు అసలు రాత్రి వేళలో తను లేకుండా బయిట తిరిగిన సందర్భాలే లేవు అతడిలో ఆమెగురించి ఆందోళన ఎక్కువైంది లోపలికెళ్ళి మంచినీళ్ళు తాగి వచ్చి మళ్ళీ కూర్చున్నాడు

సరిగ్గా అప్పుడు జరిగింది ఆ సంఘటన' ఓ స్కూటర్‌వచ్చి గుమ్మంలో ఆగింది శుభ ఎవరో అపరిచిత వ్యక్తితో స్కూటర్‌మీద వచ్చింది అతడి నడుంచుట్టివున్న ఆమె చెయ్యి, ఆమె స్కూటర్ దిగగానే అతడి భుజంమీదకు వెళ్ళింది అతడితో ఆమె ఒక అరక్షణం ఏదో మాట్లాడింది ఆమె అంతక్రితమే వరండాలో వున్న వినయ్‌ని చూసింది అతడు తనకోసం అలా నిరీక్షిస్తూ వుంటాడని ఆమెకు తెలుసు స్కూటర్ వ్యక్తిని పంపించేసి గేటుతీసుకుని ఆమె లోపలకు వచ్చింది లోపలకు వస్తూనే ఇంత ఆలస్యం అవుతుందని అనుకోలేదు' అంది

అతడు మాట్లాడలేదు అతడిలో అంతర్మధనం మొదలయ్యింది

సత్యం బ్రూయాత్! ప్రియం బ్రూయాత్!!

ఒక వస్తువుపైన గాని, ఒక వ్యక్తిపైనగాని ఎక్కువగా ఆశలు పెంచుకున్న మనిషి దానికి తానొక్కడే అధికారుడవాలని కోరుకుంటాడు. అందులోను ఆమె అతడి భార్య రాత్రి పదకొండు గంటలవేళ, తన భార్య మరో వ్యక్తి నడుంపట్టుకుని స్కూటర్పైన వస్తే – అతడు ఆమె నడుంమీద చెయ్యివేస్తే అతడిలో ఏదో బాధ కలిగింది అది ఆమెమీద అనుమానం కాదు తన వస్తువుని మరొకరు ఎత్తుకుపోతున్నప్పుడు వచ్చే బాధ అయినా అతడు నిగ్రహించుకున్నాడు

ఆమె చీర మార్చుకోగానే "శుభా! చాలా ఆకలిగా వుంది భోజనంపెట్టు అన్నాడు

నేను తినేసివచ్చాను మీరు పెట్టుకుతినండి అందామె

ఆమె తన చెంపమీద ఛెళ్ళున కొట్టినట్లని పించింది అతడికి అప్పటికీ మెల్లిగానే అన్నాడు.

'నేను సాయంత్రమే వచ్చాను. నీ కోసమే ఎదురు చూస్తూ కూర్చున్నాను. నువ్వు షాపింగ్కనే చెప్పావుకాని డిన్నర్కని చెప్పలేదుగా" అన్నాడతడు.

దానికి ఆమె అంది. "అన్నీ చెప్పి చెయ్యాలా? అయినా మీరు అన్నీ చెప్పి చేస్తున్నారా? అని

అప్పుడు హఠాత్తుగా టాపిక్మార్చి అడిగా డతడు

"అత నెవరు?' అని

"ఎవరు?' తిరిగి ప్రశ్నించిందామె.

"తెలియదా? నిన్ను స్కూటర్మీద తీసుకొచ్చిన వ్యక్తి. అతడేనా నీ ఫ్రెండు?"

"కాదు. అతడు నా ఫ్రెండ్ హజ్బెండ్. షాపింగ్ లేటయిరది. నా ఫ్రెండ్ బలవంతంమీద వారి ఇంట్లోనే భోజనం చేసేసాను. ఎలాగూ భోజనం అయిపోయింది కదా అని కబుర్లలోపడ్డాం రాత్రి పదకొండింటికి ఒక్కర్తినీ రావడం మంచిది కాదని తన భర్తని డ్రాప్చేసి రమ్మనమని పంపింది ఇదెంత తప్పని మీరు నిలదీస్తున్నారు?'

"నువ్వు షాపింగ్ కెళ్ళడం తప్పుకాదు మీ ఫ్రెండ్ ఇంట్లో పదకొండు గంటలవరకు ఉండడమూ తప్పుకాదు కానీ మరొకడి నడుం పట్టుకుని వచ్చావే .... అదే తప్పంటాను "

అప్పు డామె చెప్పిన సమాధానానికి అతడికి మతిపోయింది.

'మీకూ స్కూటరుంది మీ బ్యాంకులోనూ అమ్మాయిలున్నారు మీరు వారెవరిని స్కూటర్ ఎక్కించుకోవడంలేదని, వా రెవరూ మీ నడుం పట్టుకోవటం లేదని నమ్మకం ఏమిటి?" అందామె

అప్పుడొచ్చింది అతడిలో ఆవేశం ఎ్రదో గుండెలోతుల్లో – మెదడు పొరల్లో నిక్షిప్తమై పోయివున్న పురుషాహంకారం – ఇంతకాలం పదిలంగా దాచుకున్న ప్రేమాభిమానాలను బద్దలు కొట్టుకుని పైకివచ్చింది. చీమకయినా అపకారం చెయ్యని వ్యక్తిని గోహత్య, నర హత్య చేసావంటే ఎంత కోపం వస్తుందో ఇప్పుడతడికి అంత కోపం వచ్చింది. ఆ కోపంలోనే అతడి చెయ్యి పైకిలేచింది, ఆమె చెంప ఛెళ్ళుమంది. ఆమె అతడిలో కొత్త వ్యక్తిని చూసింది.

– ఆ రాత్రి ఆమె నిశ్చయించుకుంది ఇతడు నన్ను కొట్టిన దెబ్బకు ఇతడిని మరింత ఏడిపించాలి కొన్ని రోజులయినా పశ్చాత్తాపంతో కుమిలిపోవాలి అని నిర్ణయించుకుందామె

* * * * * * * * *

తెల్లవారింది –

రాత్రి తాలూకు చికాకుతో అతడు బద్ధకంగా పడుకున్నాడు. గడియారం ఠంగ్ – ఠంగ్ మని ఏడు గంటలు కొట్టింది. అప్పుడు లేచా డతడు లేచి కిచెన్ రూంలోకి తొంగి చూసాడు ఆమె కనిపించ లేదు. బాత్రూంలోకి నడిచాడు కాలకృత్యాలు తీర్చుకుని బయటికొచ్చాడు అప్పుడూ ఆమె కనిపించలేదు అన్ని గదులు చూసాడు ఆమె లేదు అప్పుడు చూసాడు హాల్లో టీపాయిమీద ఫ్లవర్వాజ్ క్రింద రెపరెపలాడే కాగితాన్ని దాన్ని తీసి ఆత్రంగా చదివాడు

"శ్రీవారూ –

నన్ను అనవసరంగా అనుమానించి అవమా నించారు నాపై చెయ్యిచేసుకుని నాలో మీపైవున్న స్థానాన్ని కోల్పోయారు నాపై మీకే నమ్మకం లేనప్పుడు ఆత్మాభిమానం వున్నదానిగా నేను బ్రతకడం అనవసరం అందుకే నేను మరో లోకానికి వెళ్ళిపోతున్నాను

మీ

శుభ –

అది చదివిన అతడి తల గిర్రున తిరిగింది! చొక్కా వేసుకుని – లుంగీతోనే బయటకు పరుగెత్తాడు. మరో అరనిముషం తర్వాత అతడి స్కూటర్ రోడ్డు మీద పరుగు మొదలెట్టింది.

పిచ్చివాడిలా అన్ని చోట్లకు తిరుగుతున్నా డతడు. బీచ్ దగ్గరకు వెళ్ళేడు – రాత్రి ఎక్కడో ఏక్సిడెంట్ అయిందంటే వెళ్ళేడు – ఊరంతా తిరిగాడు తనని తానే తిట్టుకుంటున్నాడు బతకాలో – చావాలో తెలియని పరిస్థితిలో వున్నాడు

అతడిలో మధన – ఏదో పాపం చేసానన్న ఫీలింగ్ ఒకమంచి మనిషిని చంపేసానన్న భావం!!

చిత్రా గతిః నిర్మణామ్" కర్మల యొక్క గతి అతి విచిత్రమైనది.

శుభ వెళ్ళిపోయిన నాలుగవనాడు అతడి అత్తారింటికి టెలిగ్రాం వచ్చింది. ఆ టెలిగ్రాంను అక్కడున్న శుభ అందుకుంది. అందులో "వినయ్ ఎక్స్పైర్ – స్టార్ట్ ఇమ్మిడియట్లీ" అని వుంది

తనను ప్రేమించే సహదర్మచారిణిని చంపానన్న బావంతో – ఆమె చనిపోయిందన్న ఉద్దేశ్యంతో – మానవతా విలువలకు విలువనిచ్చి – ఆమే జీవితంతోనే తన జీవితం అని బావించి అతడు ఎండ్రిన్ తాగి బలవంతంగా చనిపోయాడు

ఆ టెలిగ్రాం చదివిన ఆమె కళ్ళముందు ప్రపంచం గిర్రున తిరిగినట్లనిపించింది

– ఆగమేఘాలమీద వచ్చిన శుభ అప్పుడు వినయ్' శరీరం మీదపడి ఏడుస్తోంది

అందుకే సుభాషితాల్లో చెప్పబడింది –

"హసద్భిః క్రియతే కర్మరుదద్భి
రనుభూయతే

నవ్వుతూ చేసిన దుష్కర్మ ఫలితాలను జీవి ఏడుస్తూ అనుభవిస్తుందని ●

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ళ నుడి కట్టు – 5

ఆధారాలు

నిలువు


2. కోపము
3. కురుపాండవుల రెండు పక్షాల జన్మించిన దిక్పాలకుడు.
4. రాముడి దగ్గరవాడు- యుగం మారింది.
5. వేదంలో భాగం- ఒక కాయ.
7. మనోరథంలో వాహనం.
9. మరువకండి మంచి వాసన.
10. మాధవుడికి దగ్గరగా వున్న స్త్రీ వ.
13. అగస్త్యుడు జీర్ణించుకున్న మేక.
14. హాయ్యిలో పిల్లి లేవకపోతే ఆ ఇంట్లో అంతా ఇదే.
16. వచనం లేని రామాయణం వ్రాశాడు ముగ్గురు కవుల్లో రెండోవాడు.
17. రఘు వంశంలో దేముడి తల్లి.
18. ఖండనంలానే వుంటుంది యుద్ధం.

అడ్డం

1. ఈవ శోకంలో నుంచి మొదటి శ్లోకం వచ్చింది.
3. సూర్యుని కుమార్తె నల్లగా వుంటుంది.
6. ఇంగ్లీషు పెరుగు అల.
8. అటు నుంచి- ఇతడు నిర్మించిన సభలోనే దుర్యోధనుడి పరాభవం.
10. హిమాలయాల్లో సరోవరం- మనస్సు
11. వాలుకకు సంబంధించినది.
12. బాధ
13. ఘారుకు ఒక అక్షరం కలిపితే గుర్రం.
15. పద్యాలల్లో యతికి మరో పేరు.
17. విష్ణువు కంఠంలోని మణి.
19. కోడి కూస్తే రాయుయింది.
20. ఈ వనంలోనే కల్ప వృక్షం వున్నది.

ఆధారాలున్నాయి. నుడి కట్టు గళ్ళు నింపండి! కూపన్ కత్తిరించిమీ చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్టు సొల్యూషన్ పంపిన వారికి రు.200/-లు బహుమతి లభిస్తుంది–ఒకరి కన్నాఎక్కువమంది కరెక్టు ఆన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే! –సం

గడువు : 10-3-1989



ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన వారిపేరు : ....

పూర్తి చిరునామా : ....

....

.... పిన్‌కోడ్

సాహితీ పజిల్

గళ్ళ నుడి కట్టు – 3

బహుమతులు

	1 సా	త్వ	2 తి		3 భ	వా	ని	
4 మా			మి		వ			5 ఝు
రు			6 రం	7 గ	ము			రు
8 తి	ర	9 ము		వి		10 మ	రు	లు
		11 ద	ధి		12 సా	న		
13 కా	ల	ము		14 గు		15 వి	శ్రాం	16 తి
మ		17 వి	రి	18 వి				ల
ము		ష		ర				లు
	19 హా	ల	ము		20 భా	ర	తం	

అనేక వందల మంది అమితోత్సాహంతో పాల్గొన్నారు! అందరికీ అభివందనములు. ఆల్ కరెక్టు జవాబులు తొమ్మిది మంది మాత్రం పంపారు. బహుమతి మొత్తం రు. 200/–లను ఈ తొమ్మిది మందికి దగ్గరి రూపాయికి సవరించి సమానంగా పంచగా రు. 22/–లు! త్వరలో యీ తొమ్మిది మందికి బహుమతులు నగదు రూపంలో పంపే ఏర్పాట్లు చేస్తున్నాము. –సం

సరియైన జవాబు పంపినవారి పేర్లు

యల్లా రంగస్వామి (గిద్దలూరు), డి పద్మజ (అనంతపురం), ఆర్ కృష్ణచైతన్య (మదనపల్లి), ఎన్ నారాయణమ్మ (అనంతపురం), ఎ శారద (గుంటూరు), వి ఉమాదేవి (హనుమకొండ), డి రమేష్‌బాబు (అనంతపురం), ఎస్ చంద్రమౌళి (ఈర్నపాడు), వై రామకృష్ణశాస్త్రి (వారణాసి)

సరియైన జవాబులు

(నిలువు)		(అడ్డం)	
2.	తిమిరం	1.	సాత్వతి
3.	భవము	3.	భవాని
4.	మారుతి	6	రంగము
5.	ఝురులు	8.	తిరము
7.	గవి	10.	మరులు
9.	ముదము	11.	దధి
10.	మనవి	12.	సాన
13.	కామము	13.	కాలము
14.	గురి	15.	విశ్రాంతి
16.	తిలలు	17.	విరివి
17.	విషము	19.	హాలము
18.	విరథా	20	భారతం

వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

కొత్తవారు

ఇటీవల పత్రికలో వచ్చిన మార్పులు చాలా బాగున్నాయి కానీ మీరు నూతన రచయితలకి కూడా ప్రోత్సాహం ఇస్తే బాగుంటుంది కాగితాలకి, కలాలకి, ఇంకులకి, కవర్లకి, కార్డులకి ఇలా బోలెడు డబ్బూ, మరింత సమయమూ కూడా ఖర్చు చేసి ఏమైనా వ్రాసి పంపించి, పత్రిక కోసం ఎదురు చూసి, చూసి, రాగానే పనులన్నీ మానేసి ఆత్రుతగా పత్రిక తిరగేసి, ఏమీ పడకపోయే సరికి, నిరుత్సాహం నీరు కారిపోయే వారి పరిస్థితి బహుశా మీకు తెలీదేమో అందుచేత మీరీ విషయం గమనించి, అలాటి వారి పట్ల శ్రద్ధ తీసుకుంటే పత్రిక మరింత అభివృద్ధి చెందుతుందని నేను అనుకుంటున్నాను'

– ఎమ్ స్వయంప్రభ, రాజమండ్రి

క్రీడారంగం క్విజ్-5కి జవాబులు

(1) సునీల్‌గవాస్కర్. 236 నాటవుట్ వెస్టిండీస్‌పై మద్రాసులో
(2) జలాలుద్దీన్ (పాకిస్తాన్); బ్రూస్‌రీడ్ (ఆస్ట్రేలియా), చేతన్‌శర్మ (ఇండియా)
(3) 1961 సం.లో
(4) స్టాన్లీ మాథ్యూస్
(5) వీరు ముగ్గురు తమ మొట్ట మొదటి టెస్ట్‌లో సెంచరీ సాధించారు.
(6) ఏడు. ఆస్ట్రేలియాకు చెందిన గ్రెగ్ ఛాపెల్ ఇంగ్లాండ్‌పై 1974 లో మరియు ఇంగ్లాండ్‌పై భారత్‌కు చెందిన యుజుర్వేంద్ర సింగ్
(7) స్టీవ్‌వా, మార్క్‌వా
(8) మాట్స్ విలాండర్, స్టెఫీగ్రాఫ్
(9) మొహిందర్ అమర్‌నాథ్ (ఆస్ట్రేలియాపై)
(10) కృష్ణమాచారి శ్రీకాంత్



"పరవశింప చేసే పత్రిక"

ఆంధ్ర సచిత్ర వారపత్రికను నెల రోజులు నేను ఖాళీలేక చదవలేక పోయాను దాంతో వారపత్రికకు వుత్తరాలు కూడా రాయలేక పోయాను 1-1-1989వ తారీఖున నేను ఖాళీగా వున్నాను అప్పుడు ఆంధ్ర సచిత్ర వారపత్రికను మార్కెట్లో కొని ఇంటికి వేగంగా వచ్చి ఆతృతగా పేజీలు తిరగెయ్యసాగాను ఆకర్షణీయంగా రంగు రంగుల బొమ్మలతో, చక్కని కార్టూనులతో, నంబర్ వన్ సీరియల్స్‌తో నాకు మెచ్చే విధంగా వుంది కొత్త రకమయిన మార్పులతో ఆసక్తిదాయకంగా వుంది ఇప్పుడు వెంటనే మీ పత్రికకు వుత్తరం రాయసాగాను. నేను రాసే వుత్తరం నాకు మీకు కొత్త కాదు ఆర్నెల్లు నుండి వుత్తరాలు రాస్తూ మీ పత్రికకే ఉత్తరాల రచయిత"గా ఉండి పోయాను. 'ఉత్తరముల పోటీ' ఇది కూడా బాగానే వుంది కొంపదీసి నేను ఈ ఉత్తరం బహుమతి కోసం రాస్తున్నానని అనుకోకండి సుమా'

– బీశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి

ఉత్తరాల అవసరం

కాలక్షేపం కొరకు ఉత్తరాలు వ్రాసేవారు, తమ పోకడలను మార్చుకుని తమ ఉత్తరానికి బహుమతి రావాలని ఐనా పత్రికను క్షుణ్ణంగా చదివి తమ అభిప్రాయాలను తగు రీతిలో వెల్లడి చేయగలుగుతారు పాఠకుల ఆదరణ అభిప్రాయాలే పత్రిక మనుగడకు ప్రాణం కాబట్టి వారి సూచనలను దృష్టిలో ఉంచుకుని పత్రికను మరిన్ని మార్పులతో పాఠకుల అభి తగినట్టుగా అందివ్వ గలుగుతారు ఉత్తరాలు రాసేవారిలో పరిశీలనాజ్ఞానం పెరిగి రాయడానికి ప్రేరణ కలిగి, రాసే విధానం కూడా పెంపొందించుకుంటారు తద్వారా వారిలో ఎవరైనా రచయితలు అయ్యే అవకాశం కూడా ఉంది ఈ విధంగా వారానికి మంచి ఉత్తరాలే పాఠకులలొంచి వస్తాయి అనుకోలేని అభిప్రాయంతో నేనీ లెటరు వ్రాసాను.

విజయమోహన్ (వరంగల్)

అన్ని రంగాలు

కథన రంగానగానీ, విజ్ఞాన రంగానగానీ క్రీడారంగాన గానీ మరే రంగాన అయినాకానీ సరికొత్త తరహాలో తెలుగువారిని ఉఱ్ఱూతలూగిస్తున్న మన పత్రిక విలువలు ఏనాటికీ పడిపోకుండా చూడగలరని నేను ఆశిస్తున్నాను

–కె కరణ్‌కుమార్ (పెనుమూరు)

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

–సంపాదకుడు.

Printed and Published for Nageswararao Estates Ltd, by S Nageswararao at the Andhra Patrika Press, Gandhinagar, vijayawada-3, Chief Editor : S. Radhakrishna, Advisory Editor . Veeraji, Editor M Madhavarao, Phones Bussiness 61247, 61248, 75569 and Editorial 75667